ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 5, పేజీలు :12 వెల : 8.00


## సన్నీలియోన్ ఫ్యాషన్ షో వద్ద బాంబుపేలుడు

5లో

## చీరెల పంపిణీలో తొక్కిసలాట, నలుగురు మృతి

# ఇక మెరుగైన జీవన ప్రమాణాలు



## సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు కీలక ఆదేశాలు

## ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఐటిఐలు

## విశాఖ, తిరుపతిలో అత్యున్నత శిక్షణ వర్సిటీలు: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల జీవన ప్రమాణాలను పెంచడానికి ఉద్దేశించిన సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత అత్యంత కీలక అవసరమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ప్రజల కోసం ప్రభుత్వ పలు మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్దిదారులందరికి కచ్చితంగా అందాలన్నారు. ఆదాయ శాఖ,విద్య,వైద్యం, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, వాటర్ గ్రిడ్,రాష్ట్రీయ రహదారులు,అంతర్గత దారులు, సాగునీటి ప్రాజెక్టులు పట్టణాభివృద్ధి గృహనిర్మాణం, పోర్టులు,ఫిషింగ్ హార్బర్లు,వైఎస్సార్ స్టీల్ ప్లాంట్ తదితర కార్యక్రమాలు,పలు మౌలిక సదుపాయాల కల్పనాంశాలపై సీఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.పారిశ్రామిక వ్యవస్థతో పాటుగా ఇతర ప్రయోజిత రంగాల్లో నైపుణ్యతను అభివృద్ధి చేస్తామన్నారు.రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఐటిఐలను ఏర్పాటు చేస్తామన్నారు.వీటిలో గతానికి భిన్నంగా ఇప్పటి సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా శిక్షణను ఇస్తామన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలను కచ్చితంగా అమలు చేయడానికి అనువుగా ఆర్థికవనరులను సమకూర్చుకోవాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రభుత్వానికి ఏయే రంగం నుంచి ఆదాయ సమకూరుతోందో,ఆ రంగాలపై దృష్టిపెట్టాలన్నారు.ఆదాయపరంగా ప్రభుత్వానికి ప్రయోజనం చేకూర్చేదిశలో చర్యలుండాలన్నారు.సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇతరవనరులపై దృష్టి పెట్టాలనారు. విశాఖపట్టణంలో హైఎండ్ స్కిల్ యూనివర్శిటీ,తిరుపతిలో స్కిల్ యూనివర్శిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వీటి ఏర్పాటు పనులు వేగవంతంగా జరగాలన్నారువీటితో పాటుగా నూతనంగా నిర్మిస్తోన్న మెడికల్ కాలేజీల నిర్మాణంలోను వినూత్న పద్దతులు పాటించాలన్నారు. విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యూబేషన్ సెంటర్,ల్యాబ్స్,సీవోఈఎస్,ఐటీ,ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు,స్టేట్ డేటా సెంటర్,ఐటీ టవర్సు ఇవన్నీ కుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్కులోనే ఉంటాయన్నారు.విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్,ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్.క్లౌడ్ కంప్యూటింగ్,బ్లాక్ చైన్ టెక్నాలజీస్, డేటా అనలిటిక్స్ సైన్సెస్.విద్య,ఆరోగ్యం,వ్యవసాయం, నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు.దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని సీఎం జగన్మోహనరెడ్డి అన్నారు.నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబంధించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు. పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు, రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు.అన్ని అంశాలపై ఆలోచనలు చేసి మంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు.రాష్ట్రం పారిశ్రామీకంగా అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.అందుకే రాష్ట్రంలో నూతనంగా పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చేవారికి అన్ని విధాలుగా సహకారమందిస్తున్నామన్నారు,పల్నాడు, వెలిగొండ ప్రాజెక్ట ఆయకట్టు, రాయలసీమ, నెల్లూరు జిల్లాల అవసరాలు తీర్చే విధంగా ప్రణాళికను సిద్దం చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.ఈ క్రమంలోనే మనం ఈ ఏడాది కీలకంగా పూర్తి చేయాలనుకుంటున్న ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.సీఎం జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆరు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారులు ఆయనకు వివరించారు.అవుకు టన్నెలు-2ను అనుకున్న సమయానికి పూర్తి చేస్తామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.వెలుగొండ టన్నెల్-1లో పురోగతిలో ఉందన్నారు.నిర్దిష్ట సమయం నాటికి టన్నెల్-1 ద్వారా నీటిని విడుదల చేస్తామని చెప్పారు. అమరావతి ప్రాంతానికి వెళ్ళే కరకట్ట రోడ్డువిస్తరణపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.పనులు ≫2



### ప్రముఖ గాయని వాణీజయరాం

# కన్నుమూత

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

### ఇటీవలే కేంద్రం పద్మభూషణ్ ప్రకటన

### 14 భాషల్లో 20 వేలు పైగా పాటలు

**చెన్నయ్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త న్యూస్‌నెట్‌వర్క్:** ప్రముఖ సినీ నేపథ్య గాయని, పద్మభూషణ్ అవార్డు గ్రహిత వాణీ జయరాం (78) శనివారం చెన్నయ్‌లోని ఆమె స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఆమెకు పద్మభూషణ్ అవార్డును ప్రకటించింది. అయితే అవార్డును అందుకోకుండానే ఆమె మృతిచెందారు. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీ, భోజపురి, ఒరియా వంటి 14భాషల్లో వెయ్యి సినిమాల్లో సుమారు పదివేలకు పైగా పాటలను ≫2

# ఎఫ్‌పిఓల అభివృద్ధికి చర్యలు



మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

### రైతు భరోసా కేంద్రాలతో ఎఫ్‌పిఓలను అనుసంధానం చేస్తాం


### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో :** రైతు ఉత్పత్తి దారుల సంస్థలను (ఎఫ్‌పిఓలు) రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేసి రైతాంగానికి మరింత చేరువయ్యేలా చేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆర్డిటి ప్రత్యేక విద్యార్థుల పాఠశాలలో నిర్వహించిన రాయలసీమ రైతు ఉత్పత్తిదారుల సంస్థల సమ్మేళనానికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, కో ఆపరేటివ్స్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ చిరంజీవి చౌదరి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటి సీఈఓ శ్రీధర్‌రెడ్డి, ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఃత, నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, ఆర్టిసి రీజనల్ చైర్‌పర్సన్ మంజుళ, ఉమ్మడి జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, రమ ణారెడ్డిలు, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్,జిల్లా ఉద్యాన అధికారి రఘునాథరెడ్డి, ఎఫ్‌పిఓల నిర్వాహకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులునిర్వహించుకునే ఎఫ్‌పిఓలు బలయపడినప్పుడే రైతులకు న్యాయం జరుగు ≫2



# 'సుప్రీం'కు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు నియమితులయ్యారు. కొల్లిజియం సిఫారసు చేసిన ఐదుగురి నియామకాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేసినట్లు కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు ట్వీట్ చేసారు. జస్టిస్ పంకజ్‌మిట్టల్ పస్తుతం రాజస్థాన్ హైకోర్టుప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. జస్టిస్ సంజయ్ కరోల్ పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, జస్టిస్ పివిసంజయ్‌కుమార్ మణిపూర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగాను, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా పాట్నా హైకోర్టులోను పనిచేస్తున్నారు. వీరితోపాటు అలహాబాద్ ≫2



# అఖిలప్రియ హౌస్ అరెస్టు


ఆధారాలు చూపుతున్న అఖిలప్రియ

### శిల్పా అవినీతిని ఎండగట్టిన మాజీ మంత్రి

### ఎంపి పోచా, మాజీ మంత్రి శిల్పా కలిసి 7 ఎకరాల ఎస్సీ భూములు అక్రమ రిజిస్ట్రేషన్

### నంద్యాల, ఆళ్లగడ్డలో ఉద్రిక్తత

**నంద్యాల, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** నంద్యాల రాజకీయం రసవత్తరంగా మారింది. ఆరోపణలు, ప్రత్యారోపణలతో నంద్యాల నాయకులు ఒకరిపై ఒకరు సవాళ్లు, ప్రతిసవాళ్ల విసురుకోవడంతో రాష్ట్రవ్యాప్తంగా నంద్యాల నియోజకవర్గం హాట్‌టాపిక్‌గా మారింది. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డిపై మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తన తండ్రిపై చేసిన అరోపణలకు సవాల్ విసిరారు. సవాల్‌ను స్వీకరించాలని శనివారం నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్ సెంటర్‌లో 4గంటలకు అధారాలతో రావాలని నేను కూడ మీపై చేసిన ఆరోపణలకు అధారాలు తీసుకువస్తానని మీడియా ముందు చర్చిద్దామంటూ సవాల్ విసిరారు. దీంతో నంద్యాల, ఆళ్లగడ్డ పట్టణాల్లో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. దీంతో ఆళ్లగడ్డ పోలీసులు శనివారం తెల్లవారు జామున 4గంటలకే మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఇంటిబయట కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేసి బయటకురాకుండా 30యాక్ట్ చట్టం అమలులో ఉన్నందున హౌస్‌అరెస్టు చేస్తున్నట్లు పోలీసులు ≫2

## లోకేష్‌పై నాన్ బెయిలబుల్ కేసు

### ప్రచారానికి వినియోగించిన మూడు వాహనాలు సీజ్

**చిత్తూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌లో జాతీయ తెలుగుదేశం ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌పై పోలీసులు నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేశారు. బంగారుపాళ్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్‌తో పాటు మాజీ మంత్రి అమరనాథరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డిలతోపాటు మరికొంతమంది దేశం నాయకులు తమ విధులకు విఘాతం కలిగించారని బంగారుపాళ్యం ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఆయన కేసునమోదు చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం సాయంత్రం బంగారుపాళ్యం వచ్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్ నాలుగు రోడ్ల కూడలి వద్ద ప్రచార రథంపై నుండి ప్రజలను ఉద్దేశించి మాట్లాడటానికి సిద్ధమయ్యారు. అయితే అప్పటికే అక్కడికి సిబ్బందితో చేరుకొన్న బంగారుపాళ్యం ఎస్ఐ మల్లికార్జున్ ప్రచారరథంకు అనుమతి లేదని ఇక్కడి నుండి ప్రచార రథం ఎక్కి ప్రజలను ఉద్దేశించి మాట్లాడకూడదని పేర్కొన్నారు.ఈ సమయంలో పోలీసులు, తెలుగుదేశం నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకొంది. అనంతరం నారా లోకేష్ సమీపంలోని ఓ ఇంటిమిద్దెపై ఎక్కి అక్కడినుండి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ క్రమంలో శుక్రవారం రాత్రి బంగారుపాళ్యం పోలీసులు తమ విధులకు ఆటంకం కల్గించడానికి ప్రయత్నించిన నారా లోకేష్‌తో పాటు మరికొంతమంది దేశం నాయకులపై కేసులు నమోదు చేశారు. అలాగే నారా లోకేష్ ప్రచార రథంతో పాటు మరో రెండు వాహనాలను పోలీసులు సీజ్ చేసి గంగవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు నారా లోకేష్, ఇతర దేశం నాయకులపై ఐపిసి సెక్షన్ 353, 290, 188, 301, 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# బావా కాకాణి! ముందు నీ సిబిఐ కేసు చూడు!

### ఆనంకు వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతున్నారు? 2లో

### ఎమ్మెల్యే కోటంరెడ్డి ఫైర్


మీడియాతో మాట్లాడుతున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



శనివారం రాంచీలోని బిర్లా వర్సిటీలో బడ్జెట్‌పై ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి డా.జితేంద్రసింగ్

# 'సుప్రీం'కు ఐదుగురు కొత్త న్యాయమూర్తులు

>> హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ మనోజ్‌మిశ్రాను కూడా సుప్రీంకోర్టున్యాయమూర్తులుగా నియమించాలని కొలీజియం సిఫారసులుచేసింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలోని అత్యున్నతస్థాయి నిర్ణాయక వ్యవస్థ కొలీజియం ఈ పేర్లను సిఫారసుచేసింది. గత ఏడాది డిసెంబరు13 వ తేదీనే ఈ పేర్లనుపంపించింది. ఈ ఐదుగురుజడ్జీలను స్వీకరిస్తే సుప్రీంకోర్టులోప్రస్తుత న్యాయమూర్తుల సంఖ్య32కి పెరుగుతుంది. వాస్తవానికి మొత్తం 34 మంది న్యాయమూర్తులుండాలి. ప్రస్తుతం 27 మంది మాత్రమే ఉన్నారు. న్యాయమూర్తుల నియామకాల్లో జరుగుతున్న జాప్యంపై దాఖలయిన పిటిషన్‌ను శని వారం సుప్రీం విచారణ చేసింది. ప్రభుత్వం ఇందుకు సంబంధించి ఐదుగురు న్యాయమూర్తులకు పదోన్నతి కల్పిస్తున్నట్లు న్యాయస్థానానికి తెలిపింది. వీరిని కొల్లిజియం సిఫారసు చేసిందని అటార్ని జనరల్ ఆర్ వెం కటరమణి వెల్లడించారు. జస్టిస్ ఎస్‌కె కౌల్, ఎఎస్ ఓకాల ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పిటిషన్‌ను విచారణ చేస్తోంది. న్యాయమూర్తుల నియామకాలు బదలీలు, పదోన్నతులకు సంబంధించి ప్రభుత్వపరంగా జరుగు తున్న జాప్యంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది.

# అఖిలప్రియ హౌస్ అరెస్టు

>> తెలిపారు. దీంతో ఆమెకు నోటీసు అందజేశారు. అనంతరం విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డిపై ఆయన కుమారు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ప్రస్తుత ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిపై అధారాలతో సహ వారి అవినీతిని బయటపెట్టారు. జాతీయ రహదారి వస్తుందని తెలిసి పేదలను మభ్యపెట్టి ఆర్ఎఆర్ఎస్ సమీపాన శిల్పా మోహన్‌రెడ్డి పేరుపై ఖాతానం.1232 పేరుమీద 32.5 ఎకరాలు, వారి బంధువుల పేరుతో 17.5 ఎకరాలు కలిపి మొత్తం 50 ఎకరాలు వారు కేవలం ఎకరా రూ.5 లక్షలతో కొనుగోలు చేశారు. అనంతరం జాతీయ రహదారి వస్తుందని తెలిసి వారి స్థలం పక్కనే జాతీయరహదారి పోయే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నారు. అప్పుడు ఎకరా రూ.5 కోట్లకు పెంచారు. అనంతరం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతినియోజకవర్గానికి ఒక మెడికల్ కళాశాల మంజూరు చేస్తామని అందుఒ నంద్యాల కూడ ఉందని తెలిసి ఆర్ఎఆర్ఎస్ ప్రాంతంలోని భూములలో సారవంతమైన నేలవంతమైన కావడం, అధిక దిగుబడి సాధించే విత్తన వండగాలను విత్తనోత్పత్తి చేస్తు, సాధిస్తు రాష్ట్రంలోనే ఒక అగ్రగామిగా ఈసంస్థ ఉంది. అటువంటి ఆర్ఎఆర్ఎస్ భూముల్లో 50 ఎకరాలు మెడికల్ కళాశాలకు బలవంతంగా అధికార దాహంతో ప్రభుత్వ సహాయంతో ఆ ప్రాంతంలో వచ్చేవిధంగా వారు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం ఆప్రాంతంలో ఎకరా రూ.10 కోట్లకు తెచ్చారు. వారి 50 ఎకరాల్లో భూముల్లో మాత్రమే జనరల్ క్లాసిఫికేషన్ అనే పేరుతో బ్లూప్రింట్‌ను తీసి మీడియాకు చూపించారు. అందులో కేవలం బ్లూకలర్ జోన్‌గా ఏర్పాటు చేసి దానిని జనరల్ క్లాసిఫికేషన్ అనే పేరును పెట్టి కమర్షియల్ జోన్‌గా ఏర్పాటు చేశారు. ఇందులో మాత్రమే ఇళ్లు, షాపులు, అఫీసులు పెట్టుకునే విధంగా అనుమతులు తెచ్చుకున్నారు. రైతులకు సంబంధించిన భూముల్లో ఎల్లో కలర్‌లో ఉన్నవాటిని రెసిడెన్షియల్ జోన్‌గా గుర్తించే విధంగా, దాని తరువాత రిక్రియేషన్‌జోన్ అనే పేరుతో కేవలం పార్కులకు మాత్రమే అనుమతులు ఇచ్చేవిధంగా ఎమ్మెల్యే శిల్పా డిసైడ్ చేసి రైతుల పొట్టకొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటే ఏమిటో చూపించారని అరోపిచారు. వారి ధనదాహం ఇంతటితో తీరలేదని ఆమె చెబుతూ నంద్యాల పట్టణానికి కూతవేటు దూరంలో వున్న చాబోలు గ్రామంలో ఎస్సీలకు చెందిన 7 ఎకరాల భూమిని మీకు కుంట తవ్వి నీరు అందిస్తామని అనాటి మంత్రి శిల్పామోహన్‌రెడ్డి మోసకరమైన మాటలు చెప్పి వారి వద్ద నుంచి 7 ఎకరాల భూమిని ప్రభుత్వానికి రిజిస్ట్రర్ చేయల్సింది పోయి పోచా బ్రహ్మానందరెడ్డి పేరిట రిజిస్ట్రర్ చేయించిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. మాస్థలం మాకు ఇవ్వమని ఎస్సీలు అడిగితే వారిని కొట్టించి మానసిక వేదనకు గురిచేసిన విషయం అధారాలతో నిరూపిస్తామన్నారు. శిల్పా సేవా సహకార్ సమితి పేరుతో 20 షాపులకు కేవలం రూ.2 వేల ప్రకారం నెలకు రూ.40 వేలు మాత్రమే చెల్లిస్తున్నారు. అదే కాంప్లెక్స్‌లో ఓ ముస్లిం వ్యాపారికి నెలకు రూ.22 వేలు అద్దెకు ఇచ్చారు. మీకు ఒక న్యాయం ప్రజలకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. ఇది మొదటి విడతగా అధారాలు ఇంకా రెండో విడత, మూడోవిడత అధారాలు ఉన్నాయని తెలిపారు.



కేంద్రహోంమంత్రి అమిత్‌షా శనివారం జార్ఖండ్‌లోని బాబా బైద్యనాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

# ప్రముఖ గాయని వాణీజయరాం కన్నుమూత

>> పాడారు. కెవిమహాదేవన్, ఎంఎస్ విశ్వనాథన్, ఇళయరాజా, పెండ్యాల, చక్రవర్తి, సాలూరి రాజేశ్వర రావు సంగీతంలో ఎక్కువగా పాటలు పాడారు. కళాతపస్వి విశ్వనాథ్ మరణం నుంచి కోలుకోక ముందే వాణీ జయరాం మృతి చెందడం తీరని విషాదాన్ని నింపింది. తమిళనాడులోని వేలూరులో 1945 నవంబర్ 30 వాణీ జయరాం జన్మించారు. ఆరుగురు అక్కాచెల్లెళ్లలో ఆమె ఐదవ సంతానం. ఆమె అసలు పేరు కలైవాణి. రంగరామానుజా అయ్యంగార్, కడలూరు శ్రీనివాస అయ్యంగార్, టిఆర్ బాలసుబ్రమణియన్, త్రివేండ్రం ఆర్ఎస్‌మణి వంటి ప్రముఖుల వద్ద శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకున్న ఆమె 1971లో గాయనిగా సినీరంగ ప్రవేశం చేశారు. కర్ణాటక సంగీతాన్ని ఆమె ఔపోషన్ పట్టారు. ముత్తుస్వామి, దీక్షితార్ కీర్తనలను ఆమె ఎక్కువగా అలపించేవారు. 8వ సంవత్సరంలోనే సంగీత కచేరీని నిర్వహించి సభికుల ప్రశంసలను పొందారు. ముంబయ్‌లో కచేరీ చేస్తున్న సమయంలో సంగీత దర్శకుడు వసంత్‌దేశాయ్ ఆమె స్వరం పట్ల ముగ్ధులయ్యారు. ఆమెను గుల్జార్‌కు పరిచడం చేయడంతో గుడ్డీ చిత్రంలో బోలో రే పపీ హారా... అనే పాటను పాడించారు. అప్పట్లో ఈ పాట సూపర్ హిట్ అయ్యింది. దానికి తాన్‌సేన్‌తో పాటు మరో నాలుగు అవార్డులు వచ్చాయి. ఇలా మొదటి పాటకే ఏకంగా 5 అవార్డులు గెలుచుకున్న ఘనత ఆమెకు దక్కింది. తొలిసారిగా తెలుగులో అభిమానవంతుడు అనే చిత్రంలో ఎప్పటివలే కాదురా స్వామీ అనేపాటను ఎస్.పి. కోదండపాణి పరిచయం చేయించారు. కె.బాలచందర్ తీసిన అపూర్వ రాగంగల్ చిత్ర పాటలు వాణీజయ రాంకు మరింత గుర్తింపు తీసుకువచ్చాయి. స్వాతికిరణం చిత్రంలో ఆమె 8 పాటలు పాడారు. జయరాంను పెళ్లి చేసుకున్న తరువాత ఆమె వాణీజయరాంగా ప్రసిద్ధికెక్కారు. పిల్లలు లేకపోయినా సంగీతమే ఆ లోటును తీర్చిందని ఆమె చెప్పేవారు. సంగీతాన్ని ఆమె అంతగా అభిమానించేవారు. ఆమె భర్త జయరాం 2018లో మృతి చెందారు. భక్తి సంగీత ప్రధానమైన పాట అనగానే వాణీ జయరాం గుర్తుకు వచ్చేవారు.

**అనుమానాస్పద మృతి:** వాణీ జయరాం మృతిపై అనుమానాలు వ్యక్తం కావడం, ఆమె నుదురు, ముఖంపై గాయాలు ఉండటంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. తొలుత ఆమె జారిపడి మృతి చెందారనిభావించారు. అయితే శరీరంపై గాయాలు ఉండటంతో అనుమానాలు చెలరేగాయి. కింద పడటంవల్ల గాయాలు అయ్యాయా లేక ఎవరైనా గాయపరిచారా అన్నఅంశం పోలీసుల దర్యాప్తులో తేల నుంది. చెన్నయ్ నుంగంబాకంలోని ఆమె నివాసానికి ఎప్పటిలా పనిమనిషి వచ్చే సరికి తలుపులు వేసి ఉన్నాయి. ఎంతకొట్టినా వాణిజయరాం తలుపులు తీయకపోవడంతో ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానంవచ్చి పోలీసులకు సమాచారమివ్వగా అక్కడికి చేరుకున్న పోలీసులు తలుపులు బద్దలు కొట్టిలోనికి ప్రవేశించారు. అప్పటికే ఆమె స్పృహ కోల్పోయి పడిఉండటాన్ని గమనించారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. పనిమనిషి చెప్పిన వివరాల మేరకు అనుమానాస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇక మెరుగైన జీవన ప్రమాణాలు

>> వేగంగా ముందుకు సాగేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీని వల్ల అమరావతి వెళ్లడానికి పడుతున్న రహదారి సౌకర్యం ఏర్పాటు అవుతుందన్నారు. రాష్ట్రంలో జగనన్న కాలనీల్లో శాశ్వత మౌలిక సదుపాయాల ఏర్పాటుపైనా సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు. దాదాపు రూ.30వేల కోట్లకు పైగా మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రామయపట్నం, మచిలీపట్నం, భావనపాడు గ్రీన్‌ఫీల్డ్ పోర్టుల నిర్మాణంపై సీఎం జగన్మోహన్‌రెడ్డి సమీక్షను నిర్వహించారు గ్రామ స్వరాజ్యానికి అర్థం చెప్పే విధంగా తమ ప్రభుత్వ పాలనను అందిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రగతిలో విప్లవాత్మక మార్పు తీసుకుని రావాలన్నది తమ ఉద్దేశం అన్నారు. అవినీతిలేని, పార దర్శకత ఉన్న ఒక గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు. అర్హులైన అందరికీ సంతృప్తస్థాయిలో ప్రభుత్వ పథకాలు, సేవలు అందిస్తున్నామన్నారు విద్యారంగంపై సమగ్రంగా దృష్టి పెట్టామన్నారు. విద్యారంగంలో నాడు, నేడు అన్నది అత్యంత ప్రాధాన్యతతో కూడిన కార్యక్రమని స్పష్టం చేసారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమం కోసం రూ.1625 కోట్లు ఖర్చు అవుతుందని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గాల్లో ఏర్పాటుచేస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీలకు, వర్సిటీ ప్రాంఫోస్‌కు మధ్య సినర్జీ ఏర్పడు తుందన్నారు. దీని వలన మెరుగైన ఉపాధి అవకాశాలు, మంచివేతనాలు లభిస్తాయన్నారు. వైద్యఆరోగ్యరంగ కళాశాలల్లో తరగతిగదుల నిర్మాణం వినూత్నంగా ఉం డాల న్నారు. మానవ వనరులను అన్నిరంగాల్లో వినియో గించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మ కంగా అనేక సంస్కరణలను అందుబాటులోకి తీసుకుని వస్తోందని పునరుద్ఘాటించారు. కొత్తగా అమలులోకి వచ్చిన విద్యావిధానాన్ని అనుసరించి, వర్గీకరించిన ఆరు రకాల స్కూళ్లు, సిబ్బంది తదితర అంశాలపై వివరాలు అందజేశారు. 3 కి.మీ లోపే హైస్కూల్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఈ మార్గదర్శకాలను అనుసరించే మ్యాపింగ్ చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా అధికారులకు అవగాహన కల్పించేందుకు సదస్సు నిర్వహించామని, జిల్లాల స్థాయిలో కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఎఫ్‌పిఒల అభివృద్ధికి చర్యలు

>> తుందన్నారు. ఎఫ్‌పిఓలు అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నిరుపయోగంగా ఉన్న మార్కెట్ కమిటీల స్థలాలు, స్థిర వసతులను ఎఫ్‌పిఒలు వినియోగించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. వేర్‌హౌస్‌ల ఏర్పాటు కోసం ఎఫ్‌పిఒలకు సబ్సిడీ పెంపుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వమే తయారు చేసిన మార్క్‌ఫెడ్ బ్రాండ్ ద్వారా ఎఫ్‌పిఒల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామన్నారు. త్వరలోనే రాష్ట్రంలో రూ.1250 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాట్లకు నిర్మాణాలు ప్రారంభించనున్నామన్నారు. చిరుధాన్యాల సాగు పెంచడంలో సైతం ఎఫ్‌పిఓలదే కీలక పాత్ర అన్నారు. విమానాలలో సైతం మన ఎఫ్‌పిఓలు చిరు ధాన్యాలతో తయారు చేసిన రెడీ టు ఈట్ ఆహార పదార్థాలు అందించే రోజులు రావాలన్నారు. సూక్ష్మ సేద్యం విషయంలో అనంత జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. **పాలకుడు మంచివాడైతే ప్రకృతి కూడా సహకరిస్తుంది :** ఎఫ్‌పిఒల కాన్ఫరెన్స్‌లో మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రశంసపల జల్లు కురిపించారు. పాలకుడు మంచి వాడైతేప్రకృతి కూడా సహకరిస్తుంది. అన్న నానుడి నిజం చేస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఉందన్నారు.

# బావా కాకాణి! ముందు నీ సిబిఐ కేసు చూడు!

**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** అధికార వైకాపా నుంచి దూరంగా జరగాల్సిన పరిస్థి తుల్లో నేను మౌనంగా ప్రతిపక్ష పార్టీలోకి వెళ్లాలనుకున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అయితే, పార్టీకి చెందిన 13 మంది మంత్రులు, సలహాదారులు, ప్రాంతీయ కోఆర్డినేటర్లు తన వ్యక్తిత్వాన్ని అను మానించే రీతిలో మాట్లాడుతుంటే తాను తప్పని పరిస్థితుల్లో స్పందిస్తున్నట్లు ఆయన చెప్పారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో శనివారం ఉదయం పాత్రికేయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తన బావ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధ న్‌రెడ్డికి, బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తికి కౌంటర్ ఇచ్చారు. రా రా రా అని పిలిచినందుకే నాపై కేసు నమోదు అయ్యిందని ఎద్దేవా చేశారు.

**ఆనంకు వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతున్నారు?...** ప్రతిపక్ష నేత చంద్రబాబు ట్రాప్‌లో పడి అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని తనపై మంత్రి కాకాణి చేసిన విమర్శలకు ఆయన ఘాటుగా సమాధాన మిచ్చారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ విధేయుడిగా ఉంటారే తప్ప పక్కదారులు చూసే మనిషి కాదని, అధికార పక్షం నుంచి ప్రతిపక్షానికి వద్దామనుకుంటే నమ్మక ద్రోహమా?.. మరి మిమ్మల్ని జెడ్పీ చైర్మన్ చేసి రాజకీయ మెట్టు ఎక్కించిన ఆనంకు వ్యతిరేకంగా ఎలా మాట్లాడు తున్నారని ప్రశ్నించారు. జగన్ ఓదార్పు యాత్ర సమయంలో పొదలకూరులో వైఎస్ విగ్రహం పెట్ట కుండా మీరు అడ్డుకోలేదా? వైఎస్ కుటుంబానికి మీరు వీర విధేయుడైతే వైఎస్ విగ్రహాన్ని ఎందుకు మీ సొంత మండలంలో పెట్టేందుకు అడ్డుకున్నారు. బావా కాకాణి, విధేయత గురించి మీరు మాట్లాడుతుంటే నాకు చాలా జాలేస్తోందది. నన్ను తిడితే వైకాపా ప్రభుత్వంలో పదవులు వస్తాయ నుకుని వరుస విమర్శలు చేస్తున్నారు. వైకాపాలో ఉండి చంద్రబాబు కాళ్లకు దండం పెట్టింది నీవు కాదా బావా కాకాణి?... నెల్లూరు కోర్టులో జరిగిన దస్త్రాల చోరీ కేసులో నకిలీ పత్రాలు ఎత్తుకెళ్లిన కేసులో బావా కాకాణి ముందు అది చూసుకోవాలని వ్యంగ్యంగా కోటంరెడ్డి వ్యాఖ్యానించారు.

**సజ్జలను విమర్శిస్తే ఆయనకు కోపం వచ్చినట్టుంది...** మంత్రి పదవి ఇప్పించిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని విమర్శిస్తే ఆయనకు కోపం వచ్చినట్టుంది. నాకు బెదిరింపు కాల్స్ వచ్చినా భయపడకుండా అంతా వింటున్నా, రికార్డు చేస్తు న్నారని తెలిసి మాట్లాడా.. నేను భయపడలేదు.. నన్ను, నా తమ్ముడిని కొట్టుకుంటూ తీసుకెళ్లారని ఎవరో కడప నుంచి బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తితో ఫోన్ చేయించారు. సజ్జల కోటరీ నుంచే ఆ వ్యక్తి మాట్లాడినట్లు తెలిసింది. ఎవరో వ్యక్తితో మాట్లాడించిన సజ్జలకు నేను చెప్పేది ఒక్కటే. నేను అలాంటి వ్యక్తిని కాదు, అలాంటి ఫోన్ కాల్స్ మళ్లీ మళ్లీ నాకు నాకొస్తే నేను నెల్లూరు రూరల్ నుంచి వీడియో కాల్స్ మీకొస్తాయని సజ్జల గుర్తు పెట్టుకోవాలి. సలహాదారుగా ప్రభుత్వ పనులను మానేసి ఆపరేషన్ నెల్లూరు రూరల్ అనే విధంగా సజ్జల వ్యవహరిస్తున్నారని కోటంరెడ్డి హెచ్చ రించారు.

**బెదిరింపు కాల్స్ వస్తున్నాయి:** ఆరోగ్యవంతమైన రాజకీయాలు చేయాలి, ఇలా ఫోన్లు చేయించి భయపెట్టాలని చూస్తే మాత్రం సహించేది లేదు. నేను భయపడతానని అనుకుంటే అది మీ అమా యకత్వమే అవుతుంది. నాకు గతంలో నెల్లూరు రూరల్ నుంచి ఫోన్ కాల్స్ వచ్చేవి. నేడు రాష్ట్ర వ్యాప్తంగా కాల్స్ వస్తున్నాయి. కొంతమంది బెది రిస్తూ కాల్స్ చేస్తున్నారు. అందులో బోరుగడ్డ అనిల్ అనే వ్యక్తి కూడా ఉన్నారు. ఆయన రికార్డ్ చేసిన ఆ వాయిస్ బయటికొచ్చిందని కోటంరెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా ఆయన సజ్జల రామకృ ష్ణారెడ్డికి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. తనకు వచ్చే బెదిరింపు ఫోన్ కాల్స్ వెనుక సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నారని ఆయన ఆరోపించారు. తనకు ఇలానే బెదిరింపు కాల్స్ వస్తే, రూరల్ నియోజకవర్గం నుంచి కూడా సజ్జలకు వీడియో కాల్స్ వస్తాయని, సజ్జలకు ఇదే తన వార్నింగ్ అని తెలిపారు. సజ్జల తట్టుకోలేరన్నారు. సజ్జలకు ఇలాంటి అలవాటు ఉందని, ఆయన కోటరీ నుంచే ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తున్నాయని ఆయన స్పష్టం చెప్పారు.

**నాపై పెట్టింది దొంగ కేసు...** తనపై కిడ్నాప్ కేసు పెట్టారని, హత్యాయత్నం కేసు కూడా పెట్టామని అన్నారు. దొంగ కేసులు పెట్టాల నుకున్నప్పుడు ఒక కేసుతో ఎందుకు వదిలిపెట్టా లన్నారు. తాను ఏ కార్పొరేటర్ ఇంటికి వెళ్లి బెదిరిం చలేదని, అలా బెదిరిస్తే ఎవరూ బెదిరిపోరని, అను బంధంతో ఎవరైనా తమతో ఉండాలన్నారు. విజ యభాస్కర్‌రెడ్డి అనే కార్పొరేటర్ విషయంలో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకుని గట్టి పోటీ ఇచ్చిన అభ్యర్థి ఎర్రబోలు రాజేష్‌తో పోటీపడి 22వ డివిజన్‌లో గెలిపించామని, నిన్న గాక మొన్న అం దరిముందు నేను మీతోనే, ఎవరు మీతో వచ్చినా రాకపోయినా మీతోనే ఉంటాను అన్న నా తమ్ముడు విజయభాస్కర్‌రెడ్డి చివరకు ఆయన ఇలా మారిపో యారని చెప్పారు. తమ్ముడు భాస్కర్ నాకు నీతో ఉన్న చనువుతోనే నీ ఇంటికి వచ్చా... నన్ను మీ ఇంటికి తీసుకెళ్లి నాకు టీ ఇచ్చి, నాతో కారు వరకు వచ్చి గట్టిగా ఆలింగని చేసుకుని ఏడ్చి నన్ను కారు ఎక్కించి పంపించావు. నేను నీ పట్ల ఎటువంటి దురుసు ప్రవర్తన చేయలేదు. అలా నీకు అనిపించి ఉంటే తమ్ముడు సారీ అని చెప్పారు.

**నాతో కార్పొరేటర్లు ఎందరుంటారో తెలియదు...** తనతో పాటు ఎంతమంది కార్పొరేటర్లు సర్పం చులు, ఎంపీటీసీలు ఉంటారో నాకు తెలియదు. కానీ కార్యకర్తలు మాత్రం తనతోనే ఉంటారని చెప్పుకొచ్చారు. కార్యకర్తలంతా తనతోపాటే ఉన్నా రన్నారు. కొందరు కార్పొరేటర్లు మాత్రం తమకు బిల్లులు రావాలని చెబుతున్నారని, వారిని తాను ఇబ్బంది పెట్టబోనని ఎమ్మెల్యే కోటంరెడ్డి తెలిపారు. అధికారం కోసం తాను అరులు చాసేవాడిని కాదని, ఐదేళ్ల ప్రతిపక్షంలో ఉండగా టీడీపీలోకి వెళ్లలేదు కదా అని ప్రశ్నించారు. నేడు సంవత్సరం పైన అధికారం ఉండగా తాను ఎందుకు వెళ్లిపోతున్నానో ఆలోచించాలన్నారు. ప్రభుత్వంతో విభేదిస్తే ఏమవు తుందో అందరికీ తెలుసున్నారు. రఘురామకృష్ణంరాజుకి ఏం జరిగిందో తెలుసు కదా అన్నారు. ప్రతిపక్ష నాయకులు విజయ్ నుంచి అచ్చెన్నాయుడి వరకు ఎలా ఇబ్బందులకు గురయ్యారో చూశాంగా, ప్రభుత్వంతో విభేదించిన రఘురామకృష్ణంరాజు ఇబ్బంది పడ్డారని చెప్పారు. తన జోలికి రాకపోతే తాను ఎవరి జోలికి రానని, తనను గెలుకుతానంటే మాత్రం తాను గెలకకుండా ఉండనని ప్రతి ఒక్కరికీ సమాధానం చెబుతూనే ఉంటానని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:04/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 546938
2nd Prize Rs.7000/- 12703
3rd Prize Rs.3500/-
06476 06696 08344 32391 38921
66354 72791 73043 77293 91822
4th Prize Rs.200/-
0531 1270 1362 2269 2957 4070 4288
4523 7152 9742
5th Prize Rs.100/-
0093 1448 3590 4095 5144 5676 5968
7078 7938 9880
6th Prize Rs.50/-
0000 1759 3716 4542 6372 7420 9309
0224 1865 3741 4899 6426 7534 9448
0375 1878 3924 4962 6512 7549 9460
0593 1898 3949 4964 6538 7596 9548
0762 2128 3996 4982 6578 7620 9624
0787 2226 3999 5064 6718 7748 9827
0950 2487 4008 5372 6764 8025 9837
0982 2529 4088 5391 6790 8123 9877
1013 2651 4110 5662 6977 8204 9971
1093 3057 4177 5881 7030 8261 9993
1251 3301 4196 5893 7241 8532
1395 3391 4264 5948 7273 8746
1430 3427 4291 5963 7311 8827
1483 3658 4300 6344 7346 8963
1629 3687 4480 6369 7401 9108

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 893942
2nd Prize Rs.7000/- 98229
3rd Prize Rs.3500/-
11230 20561 21038 32777 34752
41746 44141 63134 76118 84440
4th Prize Rs.200/-
2988 3602 4442 5182 5885 5904 6195
7046 8660 9030
5th Prize Rs.100/-
0091 0476 1723 3272 4133 5776 6465
7667 8192 8205
6th Prize Rs.50/-
0140 1772 3492 4337 5829 7393 8748
0190 1809 3520 4368 5972 7626 8832
0207 1947 3663 4456 6007 7993 8958
0377 2198 3807 4495 6172 8015 9347
0856 2233 3809 4664 6325 8041 9372
0890 2243 3841 4709 6556 8069 9618
0922 2391 3845 4745 6625 8078 9737
1041 2486 3855 4809 6833 8090 9810
1060 2496 4003 4871 6874 8163 9857
1144 2519 4049 5046 7009 8168 9885
1254 2683 4105 5166 7116 8245
1342 2792 4124 5222 7185 8377
1511 2828 4179 5423 7194 8545
1730 2896 4194 5449 7245 8582
1731 3403 4302 5629 7331 8634

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:04/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 327859
2nd Prize Rs.7000/- 95262
3rd Prize Rs.3500/-
04172 06233 06748 11308 14127
19831 27784 64525 66348 80185
4th Prize Rs.200/-
0694 1838 4412 6358 6543 7089 7299
7813 8215 9297
5th Prize Rs.100/-
1900 2299 2623 3188 3710 4157 4699
5005 5360 6360
6th Prize Rs.50/-
0023 1352 2352 4164 5870 7304 8952
0233 1416 2606 4178 5968 7340 9134
0277 1452 2616 4294 6281 7419 9188
0396 1478 2774 4333 6285 7567 9330
0600 1499 2930 4485 6320 7935 9396
0810 1580 3069 4648 6413 8036 9514
0812 1603 3215 4696 6580 8038 9739
0844 1643 3336 4775 6629 8101 9836
0845 1647 3390 4841 6632 8199 9930
0885 1654 3540 4849 6789 8305 9987
0886 1675 3707 4881 6839 8481
0951 1879 3780 5408 6860 8578
0984 1966 3908 5604 6864 8689
0991 2122 4030 5609 6877 8703
1065 2160 4089 5620 6980 8874

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 425471
2nd Prize Rs.7000/- 89350
3rd Prize Rs.3500/-
18073 44442 53784 58047 61550
67933 77505 85178 90905 95682
4th Prize Rs.200/-
1559 3799 4380 5152 7593 7863 8072
8303 8448 9358
5th Prize Rs.100/-
1715 3920 4059 4227 4558 4966 5701
7860 9386 9431
6th Prize Rs.50/-
0192 1818 2808 4789 6494 7987 9065
0277 2006 2856 4837 6501 8028 9151
0324 2045 2918 4861 6532 8109 9222
0466 2053 2926 5123 6556 8120 9332
0603 2106 3270 5285 6568 8310 9457
0720 2210 3327 5443 6687 8397 9520
0807 2393 3376 5537 6712 8415 9552
1057 2446 3471 5637 6983 8446 9676
1179 2544 3495 5679 7080 8473 9773
1209 2612 3505 5801 7094 8565 9810
1312 2653 3986 6054 7127 8601
1397 2723 4013 6151 7165 8770
1481 2731 4047 6220 7358 8910
1569 2775 4127 6284 7432 8938
1589 2804 4338 6362 7796 8990

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:04/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 634327
2nd Prize Rs.7000/- 08091
3rd Prize Rs.3500/-
02206 13801 23127 30231 45920
62811 63527 63749 83096 93829
4th Prize Rs.200/-
2432 4561 4992 5729 7077 7527 7619
8211 9264 9736
5th Prize Rs.100/-
0197 0765 1042 1637 1952 2717 5334
6126 6709 8697
6th Prize Rs.50/-
0090 1999 2642 3911 5942 7631 9257
0101 2053 2752 4112 6053 7652 9417
0178 2068 2776 4211 6191 7659 9460
0181 2072 2783 4275 6267 7973 9504
0366 2163 2841 4624 6271 8056 9513
0550 2193 2857 4695 6352 8198 9563
0649 2243 3104 4887 6373 8434 9602
0683 2277 3115 4952 6515 8731 9650
0954 2301 3243 5037 6753 8882 9700
1088 2318 3375 5044 6859 8920 9900
1196 2353 3487 5546 7027 9064
1394 2379 3728 5597 7228 9101
1666 2393 3789 5758 7534 9112
1679 2474 3854 5789 7544 9143
1953 2475 3890 5883 7564 9252

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 526783
2nd Prize Rs.7000/- 18569
3rd Prize Rs.3500/-
03835 40283 40693 48380 49624
53086 69906 84281 84814 99734
4th Prize Rs.200/-
0006 0228 0369 0765 1426 3599 4574
4768 7672 9826
5th Prize Rs.100/-
0853 0973 1730 2672 3410 6477 7166
7612 8358 9612
6th Prize Rs.50/-
0043 1399 3466 5171 6602 8067 9226
0101 1755 3511 5180 6679 8070 9234
0244 1828 3630 5368 6770 8333 9249
0294 1833 3732 5380 7115 8343 9351
0379 1864 3801 5610 7138 8410 9353
0550 1957 3873 5985 7141 8516 9436
0559 1993 4188 6082 7452 8542 9450
0574 2346 4227 6214 7464 8550 9796
0595 2374 4263 6246 7478 8694 9889
1085 2473 4528 6390 7523 8712 9998
1149 2924 4685 6428 7602 8748
1235 2992 4754 6445 7698 8820
1292 3133 4959 6465 7906 9074
1343 3440 5096 6546 8025 9094
1345 3464 5163 6567 8047 9148

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:04/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 225426
2nd Prize Rs.7000/- 35220
3rd Prize Rs.3500/-
24532 38707 49505 49707 53287
61471 69857 77863 88745 90312
4th Prize Rs.200/-
0241 0564 1100 2505 2563 3318 3427
4363 6664 7843
5th Prize Rs.100/-
0511 1033 1821 2251 4092 5668 6528
7171 7438 9994
6th Prize Rs.50/-
0087 1293 3260 5161 6223 8029 9235
0147 1423 3282 5183 6230 8103 9261
0233 1444 3609 5199 6236 8109 9292
0252 1697 3659 5203 6438 8317 9328
0266 1778 3760 5228 6517 8357 9495
0322 1962 3968 5288 6537 8369 9517
0413 2135 4082 5306 6895 8466 9667
0575 2192 4139 5575 7008 8559 9781
0588 2265 4171 5745 7158 8677 9843
0646 2303 4226 5753 7416 8731 9873
0718 2576 4246 6039 7481 8817
0933 2862 4614 6092 7509 8932
1059 2939 4916 6100 7625 9003
1120 3185 4981 6149 7823 9027
1229 3192 4990 6194 7868 9066

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 151771
2nd Prize Rs.7000/- 37013
3rd Prize Rs.3500/-
16388 31505 38964 45341 53639
54701 59515 87869 90098 91888
4th Prize Rs.200/-
1048 3171 3477 3606 4093 8353 8515
8562 9304 9488
5th Prize Rs.100/-
1193 3880 5147 5450 5787 6192 6431
6980 7719 9739
6th Prize Rs.50/-
0036 1975 3524 5095 6282 7965 9404
0189 2066 3526 5226 6370 8073 9430
0264 2110 3562 5239 6381 8193 9466
0283 2210 3571 5262 6439 8273 9499
0403 2234 3635 5336 6478 8297 9510
0908 2397 3817 5499 6642 8371 9548
1093 2568 4141 5514 6682 8563 9569
1114 2619 4182 5521 7109 8592 9651
1215 2715 4195 5677 7155 8599 9883
1374 2968 4451 5708 7172 8650 9988
1429 3049 4460 5985 7201 8984
1539 3067 4658 6129 7264 9293
1542 3111 4926 6144 7265 9298
1582 3198 5034 6213 7818 9337
1857 3501 5039 6271 7949 9390

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:04/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 924136
2nd Prize Rs.7000/- 37205
3rd Prize Rs.3500/-
00263 03419 12506 15562 28653
51939 58826 64695 77211 89465
4th Prize Rs.200/-
0403 0696 0755 1304 2144 3804 5152
5694 8163 8323
5th Prize Rs.100/-
2113 3068 3513 3583 3904 4984 6077
6719 7460 9799
6th Prize Rs.50/-
0109 2515 3684 4997 6329 7861 9314
0492 2569 3713 5000 6548 7893 9540
0570 2570 3728 5038 6801 7916 9610
0757 2780 3967 5210 6826 7968 9635
0976 3057 4069 5227 6902 7975 9686
1030 3059 4153 5404 6972 8006 9731
1106 3109 4288 5471 7030 8119 9772
1176 3390 4341 5603 7035 8195 9791
1560 3459 4358 5856 7184 8217 9891
1657 3504 4507 5944 7187 8294 9929
1726 3534 4513 6136 7219 8304
1768 3598 4609 6229 7500 8341
2078 3618 4782 6272 7503 8762
2359 3657 4803 6277 7542 8973
2496 3669 4931 6287 7775 9133

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 437400
2nd Prize Rs.7000/- 52271
3rd Prize Rs.3500/-
06966 15696 22025 26107 32092
34990 47084 50618 54257 77581
4th Prize Rs.200/-
0020 2163 2492 3490 5402 5458 6777
7787 8182 9430
5th Prize Rs.100/-
0350 0873 2354 3334 5997 6674 6888
7523 8157 9483
6th Prize Rs.50/-
0154 1727 3495 5679 7711 8432 9255
0385 1770 3498 5756 7745 8450 9256
0794 2028 3565 5810 7802 8482 9322
0894 2327 3618 5970 7817 8586 9427
0933 2388 3690 6119 7826 8662 9525
0952 2566 3698 6321 7859 8671 9541
1055 2581 3900 6434 7882 8674 9736
1238 2833 4159 6865 7926 8682 9751
1294 2876 4222 6931 7994 8683 9876
1322 3008 4314 7148 8001 8756 9930
1369 3120 4315 7166 8050 8836
1446 3189 4382 7202 8197 9001
1482 3218 4656 7306 8246 9041
1555 3319 5097 7452 8311 9044
1575 3437 5647 7540 8381 9192

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:04/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 728756
2nd Prize Rs.7000/- 41715
3rd Prize Rs.3500/-
17541 28262 39733 41244 52800
63601 74604 74912 85307 96121
4th Prize Rs.200/-
0563 1044 1148 1387 4137 7376 7621
7916 8344 9610
5th Prize Rs.100/-
0260 2016 2177 2242 3569 4364 5242
5280 7103 8969
6th Prize Rs.50/-
0035 2163 3935 4992 6676 7716 9113
0067 2333 3998 5142 6858 7857 9280
0228 2441 4056 5267 6863 7860 9372
0402 2488 4188 5464 6864 7900 9379
0548 2770 4207 5486 6907 7964 9590
0620 2776 4336 5540 6943 8129 9613
0906 2834 4350 5808 7030 8172 9620
1032 2841 4427 5834 7036 8601 9818
1134 2968 4478 5857 7133 8668 9894
1458 3000 4585 6003 7264 8725 9934
1704 3276 4751 6193 7347 8726
1760 3292 4783 6314 7398 8768
1816 3298 4787 6363 7401 8840
1883 3791 4807 6476 7538 8904
2159 3898 4951 6488 7639 9096

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 816948
2nd Prize Rs.7000/- 95145
3rd Prize Rs.3500/-
16605 27656 38924 49551 51834
62586 62975 73908 84800 95845
4th Prize Rs.200/-
0059 2272 3221 4684 4859 5235 6305
8326 9204 9766
5th Prize Rs.100/-
0467 0810 1187 1646 1756 2323 3513
3769 4056 9224
6th Prize Rs.50/-
0112 2239 3818 5391 6718 7941 8976
0281 2313 3857 5445 6915 7969 9054
0402 2475 3952 5565 6947 7979 9228
0559 2490 4074 5568 7012 7986 9355
0719 2541 4223 5807 7311 8002 9362
1023 2622 4289 5831 7355 8037 9462
1193 2763 4304 5938 7389 8117 9483
1299 3008 4456 6004 7468 8174 9573
1531 3182 4469 6036 7494 8282 9597
1842 3189 4677 6386 7568 8322 9728
1872 3554 5087 6422 7696 8376
1996 3606 5104 6637 7745 8501
2024 3609 5263 6641 7746 8558
2120 3691 5276 6669 7829 8839
2123 3790 5354 6683 7901 8911

# ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఛాలెంజ్

**అనంతపురం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిపై ఆరోపణలు చేస్తున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి శనివారం ఓపెన్ ఛాలెంజ్ చేశారు. అనంతపురం పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు.. ఈ నెల 6వ తేదిన నెల్లూరు వస్తున్నాను.. నా ద్వారా సజ్జల రామకృష్ణారెడ్డి లబ్ది పొందలేదని నేను ప్రమాణం చేస్తా.. దమ్ము ధైర్యం ఉంటే నువ్వు ప్రమాణంచేస్తావా..? అని మంత్రి శ్రీధర్ రెడ్డికి సవాల్ చేశారు. మంత్రి పదవి రాలేదని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. కోటం రెడ్డి శ్రీధర్‌రెడ్డి పచ్చి అబద్దాల కోరు అని మంత్రి ఆరోపించారు. కోటంరెడ్డి టిడిపి ట్రాప్‌లో ఉన్నారు. టికెట్ రాదని భావించే నేతలే వైఎస్ఆర్ కాంగ్రెస్‌ను వీడుతున్నారు అని ఆయన పేర్కొన్నారు. కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విశ్వాస ఘాతకుడు. ఒక పార్టీలో గెలిచి, మరో పార్టీకి వత్తాసు పలుకుతున్నారు. కోటంరెడ్డి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం అని మంత్రి ఆరోపించారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి జగన్ బిఫాం ఇవ్వకపోతే జన్మలో ఎమ్మెల్యే అయ్యేవాడు కాదు అని అభిప్రాయ పడ్డారు.

## వారం - వర్జ్యం

5-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, శుక్ల పక్షం, కార్తి శ్రవణం
పూర్ణిమ రా.11-11; పుష్యమి ఉ.11-46
వర్జ్యం రా.01-56 ల 03-42
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృషభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. కోర్టు వ్యవహారాలు అనుకూలం.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో మీదే విజయం. సాహస నిర్ణయం అమలు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. సొంతింటి స్వప్నం సాకారమవుతుంది.

**కన్య:** వృథా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** నూతన వ్యక్తులతో పరిచయం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. దేశాంతర ప్రయాణ సూచన.

**ధనుస్సు:** శత్రువులు మిత్రులవుతారు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. స్వగృహ యోగం.

**మకరం:** విద్యార్థులకు శుభ యోగం. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. సంయమనం అవసరం.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## బైక్‌ను ఢీకొన్న ఇన్నోవా
# ఇద్దరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు



రాణా ప్రతాప్, గంగోడి వైష్టవి (ఫైల్)

**రాపూరు(నెల్లూరు), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** మరికాసేపట్లో ఇంటికి చేరుతామనగా వేగంగా వస్తున్న ఇన్నోవా రూపంలో మృత్యువు తండ్రి, కుమార్తెను బలితీసుకోంది. రాపూరు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా రాపూరు మండలం గుండవోలు గ్రామానికి చెందిన గంగోడి రాణా ప్రతాఎకు భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమార్తె, కుమారుడికి రెండు రోజులుగా జ్వరంగా వుండటంతో చికిత్స నిమిత్తం శనివారం ఉదయం రాపూరుకు వారిని బైక్‌పై తీసుకోని వచ్చి వైద్యునికి చూపించి మందులు తీసుకోని తిరిగి ఇంటికి వెలుతుండగా మధ్యాహ్నం 1గంట సమయంలో జాతీయ రహదారిపై ఏపూరు గ్రామం వద్ద కర్నాటక నుంచి గూడూరుకు వస్తున్న ఇన్నోవా వాహనం వేగంగా వచ్చి బైక్‌ను ఢీకోంది. దీంతో బైక్‌పై వెలుతున్న గంగోడి రాణా ప్రతాప్(37), ఆయన కుమార్తె గంగోడి వైష్టవి(11), రోడ్డుపై పడి అక్కడికక్కడే మృతి చెందారు. కుమారుడు గంగోడి సిద్ధార్ధకు తీవ్రగాయాలు కావడంతో జాతీయ రహదారి 565 మెయింటెన్స్ అంబులెన్స్‌లో ప్రధమ చికిత్స నిమిత్తం రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు.ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృతి చెందడం, మరొకరు చావుబతుకల మధ్య వుండటంతో వారి స్వగ్రామమైన గుండవోలులో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య చేస్తున్న రోదనలు గ్రామస్తులను కంట తడి పెట్టిస్తున్నాయి.



# 10న షార్ నుంచి ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ ప్రయోగం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను విజయవంతం చేయడానికి మరో రాకెట్‌ను సిద్ధం చేసింది. ఎస్ ఎస్ఎల్వి డి-2 పేరుతో నిర్మితమైన ఈ రాకెట్ శ్రీహరికోట నుంచి ఈ నెల 10న నింగికి ఎగర నుంది. చిన్న తరహా ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ కక్ష్యకు చేర్చి ఎక్కువ ప్రయోజనాలు ఆర్జించడానికి ఇస్రో ఎస్ఎస్ఎల్వి సిరీస్‌ను సిద్ధం చేసింది. అయితే గత ఏడాది ఆగస్టు 7న షార్ నుంచి జరిగిన తొలి ఎస్ఎస్ఎల్వి ప్రయోగం విఫలమైంది. అప్పటి నుంచి శాస్త్రవేత్తలు ఈ తరహా మరో రాకెట్‌ను సిద్ధం చేశారు. ఎస్ఎస్ ఎల్విడి1 వైఫల్యాన్ని అధిగమించి మళ్లీ విజయ తీరాలకు చేరాలన్న లక్ష్యంతో ఎస్ఎస్ఎల్వి డి2ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌ద్వారా భారతీయ భూపరిశీలన ఉపగ్రహం ఇఓఎస్07తోపాటు మరో రెండుమైక్రోశాట్ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చనున్నారు.10ఉదయం 9గంటల18నిమిషాలకు జరగనున్న ఈ ప్రయోగ వీక్షణకు అప్పుడే విజిటర్స్‌గ్యాలరీని సిద్ధం చేస్తున్నారు.పగటి పూట ఈ ప్రయోగాన్ని వీక్షించేందుకు ఇప్పటికే విజిటర్స్ నమోదుకు ఇస్రో తమ వైబ్‌సైట్‌ను సిద్ధం చేసింది.


రాజవొమ్మంగి డిప్యూటీ తహాశీల్దార్ సత్యనారాయణకు అర్జీని ఇస్తున్న సిపిఎం నేతలు

# విషపూరిత కల్లు తాగి చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలి
## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** విషపూరిత కల్లుతాగి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ లోదొడ్డి గ్రామానికి చెందిన ఐదుగురు గిరిజనులు మరణించి ఫిబ్రవరి రెండో తేదీకి ఏడాదైనా నేటికీ ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు అన్నారు.విషపుకల్లు వలన చనిపోయిన చదల సుగ్రీవుడు, వేమా లోవరాజు, బూసరి సన్యాసిరావు, పొత్తూరి గంగరాజు, కుడే ఏసుబాబులకు చెందిన ఐదు కుటుంబాల వారికి ప్రభుత్వ సహాయం అందించి ఆదుకోవాలని శనివారం రాజవొమ్మంగి తహాశీల్ధారుకార్యాలయంలో డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణకు వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాధం, మేలిన రమేష్, జర్తా రాజు పాల్గొన్నారు.

# వివేకా హత్య సమయంలో సిఎంగా ఉన్న చంద్రబాబు, డిజిపిపై సిబిఐ విచారణ జరపాలి: కొడాలి

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** నారా లోకేష్ తప్పని సరై చంద్రబాబు వత్తిడిపై పాదయాత్ర చేస్తున్నాడని ఏపీ మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) ఏద్దేవా చేసారు.పాదయాత్ర చేయడం కంటే ఇంట్లో ప్రశాంతంగా పడుకోవడమే లోకేష్‌కు ఇష్టమన్నారు.శనివారం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్ఏగా గెలవలేని అసమర్ధుడు లోకేష్ సీఎం జగన్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు.అతనికి మాట్లాడటమే రాదు,రాజకీయాలు చేస్తాడంటా అన్నారు. లోకేష్ నడిచేది రోజుకు 10 కిలో మీటర్లు కూడా లేదన్నారు.అయినప్పటికి బిల్డప్‌కు తక్కువ లేదన్నారు.చంద్రబాబు పాదయాత్ర చేయలేక తనకొడుకును పంపాడన్నారు.జనంలేక లోకేష ఖాళీ కూర్చీలకు స్పీచ్‌లు ఇస్తున్నాడన్నారు.నిబంధనలు పాటించడమంటే పోలీసులను తిడుతున్నాడన్నారు. నారావారిపల్లె నుంచి వలసవెళ్ళిపోయింది చంద్రబాబేనన్నారు. దత్త పుత్రుడు కూడా హైదారాబాద్ వలస వెళ్ళిపోయాడు.లోకేష్ పిచ్చి,పిచ్చిగా మాట్లాడుతున్నాడన్నారు.పనికి మాలిన ముసలి సైకో చంద్రబాబు అన్నారు. నీ అయ్య దెబ్బకు నీ బాబాయ్ ఏమాయ్యాడో తెలియడం లేదన్నారు.పండుగకు నారా వారి పల్లెలో నీ బాబాయ్ ఎందుకు కనపడడు అని ప్రశ్నించారు.ముందు నీ బాబాయ్ ఎక్కడున్నాడో చూపించు అంటూ లోకేషన్ నాని నిలదీసారు. సీఎం జగన్‌తో మాట్లాడాలంటే అక్కడి సిబ్బందికే ఫోన్ చేయాలన్నారు. నవీన్‌కు అవినాష్‌రెడ్డి ఫోన్ చేసారంటూ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. వివేకా హత్య జరిగినప్పుడు చంద్రబాబే సిఎంగా ఉన్నాడు.ఆ రోజు కడప జిల్లా నేతలు పోలీసులతో ఏం మాట్లాడారు.చంద్రబాబు ఫోన్ కాల్స్‌పై సీబీఐ విచారణ జరపాలన్నారు. అప్పటి డీజీపీ, టీడీపీ నేతల ఫోన్ కాల్స్‌పై విచారణ జరగాలన్నారు.

# నెల్లూరు బాలాజీనగర్ పోలీసుస్టేషన్ వద్ద ఉద్రిక్తత

**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని బాలాజీనగర్ పోలీసుస్టేషన్ పరిధిలో హైకోర్టు అక్రమ నిర్మాణాలు జరపకూడదని ఆదేశాలు ఇచ్చినప్పటికీ అనిల్ అండతో అక్రమణదారులు యధేచ్ఛగా పక్కా ఇంటి నిర్మాణాలు చేపడితే దానిని అడ్డుకున్న టీడీపీ నేతలను అరెస్టు చేస్తారాంటూ 6వ పట్టణ పోలీసులపై తెలుగుదేశంపార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ధ్వజమెత్తారు, శనివారం 13వ డివిజనులో కాలువ మీద నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిని అడ్డుకునేందుకు వెళ్ళిన టీడీపీ నేతలను బాలాజీనగర్ పోలీసుస్టేషన్ సిఐ నాయక్ అరెస్టు చేసి స్టేషన్‌కి తీసుకెళ్ళాడు. అక్కడ పోలీసులకు టీడీపీ నేతలకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ తరుణంలో సిఐ రాములునాయక్ టీడీపీ నేతలను బూతులు తిడుతున్న సమయంలో కోటం రెడ .శ్రీనివాసులురెడ్డి పిఏ చైతన్య తన సెల్‌ఫోన్‌తో ఆ వీడియోలను చిత్రీకరిస్తుండగా సిఐ ఫోను లాక్కుని పగులకొట్టి అక్కడ ఉన్న అందరిని అరెస్టు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న కోటంరెడ్డి హుటాహుటిన 6వ పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరుకోవడంతో విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు పోలీసుస్టేషన్‌కు భారీ సంఖ్యలో చేరుకున్నారు. పోలీసుస్టేషన్‌లో కొద్దిసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది.

---

सत्यमेव जयते

## భారత ప్రభుత్వం
## రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ
# ప్రకటన

న్యూ ఢిల్లీ 02, ఫిబ్రవరి 2023

S.O. 524(E) దిగువ షెడ్యులులో తెలిపిన సంక్షిప్త వివరణ గల భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురము జిల్లాలో కి.మీ. 0/000 నుండి కి.మీ. 7/750 వరకు (తాడిపత్రి బైపాస్) జాతీయ రహదారి సంఖ్య 67 అనగా జాతీయ రహదారి సంఖ్య 67 యొక్క కి.మీ. 467/000 వద్ద ప్రారంభమై జాతీయ రహదారి సంఖ్య 544డి యొక్క కి.మీ. 64/000 వద్ద ముగుస్తుంది. నిర్మాణం (వెడల్పు చేయుట / నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు కావలసి ఉన్నదని భావించిన తర్వాత రహదార్లు చట్టం 1956 (48 ఆఫ్ 1956) (ఇకపై సదరు చట్టంగా పిలువబడుతుంది) యొక్క సెక్షన్ 3ఎ సబ్‌సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ కేంద్రప్రభుత్వం సదరు పని కోసం సదరు భూమిని సేకరించాలని యోచిస్తున్నట్లు ప్రకటిస్తోంది.

సదరు భూమి విషయంలో ఆసక్తిగల ఏ వ్యక్తి అయినా అధికారికి రాజపత్రంలో ఈ ప్రకటన వెలువడిన తేది నుంచి ఇరువై ఒక్క రోజుల్లోగా సదరు చట్టంలోని సెక్షన్ 3సి లో సబ్‌సెక్షన్ (1) క్రింద సదరు పనికోసం సదరు భూమి వాడకానికి ఆక్షేపణలను లేవనెత్తవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణను వ్రాత పూర్వకంగా సమర్థప్రాధికారికి అంటే సంయుక్త కలెక్టర్, అనంతపురము వారికి తెలియచేయాలి. దాని కారణాలు పేర్కొనాలి. స్వయంగా లేదా లీగలు ప్రాక్టీషనర్ ద్వారా విచారించబడే అవకాశం సమర్థప్రాధికారి ఆక్షేపణదారుకు ఇస్తారు. అట్టి తదుపరి విచారణ, ఏమైనా ఉంటే తర్వాత, సమర్థప్రాధికారి అవసరమని భావించిన విధంగా ఉత్తర్వు ద్వారా ఆక్షేపణలను అనుమతించవచ్చును లేదా అనుమతించకపోవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 3సి సబ్సెక్షన్ (2) కింద సమర్థప్రాధికారి చేసిన ఏ ఉత్వర్వు అయినా తుది ఉత్తర్వుగా ఉంటుంది. ఈ ప్రకటన కిందకు వచ్చే భూమి ప్లాను, భూమి ఇతర వివరాలు లభిస్తాయి. వాటిని సమర్థప్రాధికారి కార్యాలయంలో అట్టి ఆసక్తి గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

### షెడ్యులు-3A

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురము జిల్లాలో కి.మీ.0/000 నుండి కి.మీ.7/750 వరకు (తాడిపత్రి బైపాస్) జాతీయ రహదారి సంఖ్య.67 అనగా జాతీయ రహదారి సంఖ్య.67 యొక్క కి.మీ.467/000 వద్ద ప్రారంభమై జాతీయ రహదారి సంఖ్య.544D యొక్క కి.మీ.64/000 వద్ద ముగుస్తుంది (వెడల్పు చేయుట/నాలుగు వరుసలు వగైరా) నిర్వహణ, మేనేజ్ మెంట్ మరియు ఆపరేషన్ గల ప్రతిపాదితదారిలో కట్టడంతో లేదాకట్టడం లేకుండా ఉన్న భూమి యొక్క సంక్షిప్త వివరణ.**

| రాష్ట్రం: ఆంధ్ర ప్రదేశ్ | | | జిల్లా: అనంతపురము | | |
|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే / ప్లాట్ నెంబర్ | భూమిరకం | భూమియొక్క స్వభావం | సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు) | సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు) |
| తాలూకా: తాడిపత్రి | | | | | |
| గ్రామం: చుక్కలూరు | | | | | |
| 1 | 129-C1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 2 | 130-I3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 3 | 130-J3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 4 | 132-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 2.2899990 (ఎకరాలు) | 0.9267503 |
| 5 | 133-B2B | ప్రభుత్వం | కెనాల్ | 0.1600000 (ఎకరాలు) | 0.0647511 |
| 6 | 133-C2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0600001 (ఎకరాలు) | 0.0242817 |
| 7 | 133-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 8 | 133-E2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9300004 (ఎకరాలు) | 0.3763658 |
| 9 | 133-F1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8200013 (ఎకరాలు) | 0.3318495 |
| 10 | 133-F3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0400001 (ఎకరాలు) | 0.0161878 |
| 11 | 133-G1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6000008 (ఎకరాలు) | 0.2428167 |
| 12 | 133-G2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 13 | 133-G3A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 14 | 135-A1B | ప్రభుత్వం | వంక | 2.3900010 (ఎకరాలు) | 0.9672197 |
| 15 | 135-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1700001 (ఎకరాలు) | 0.0687981 |
| 16 | 142-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 17 | 884-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 18 | 884-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1700001 (ఎకరాలు) | 0.0687981 |
| 19 | 884-A3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 20 | 884-A4B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 21 | 884-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2000000 (ఎకరాలు) | 0.0809389 |
| 22 | 884-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1300001 (ఎకరాలు) | 0.0526103 |
| 23 | 884-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 24 | 884-B4B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 25 | 885-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6999997 (ఎకరాలు) | 0.2832861 |
| 26 | 886-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2200000 (ఎకరాలు) | 0.0890328 |
| 27 | 886-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2299999 (ఎకరాలు) | 0.0930797 |
| 28 | 886-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 29 | 886-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 30 | 887-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 31 | 888-C2 | ప్రభుత్వం | తోపు | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 32 | 889-2 | ప్రభుత్వం | వాగు | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 33 | 894-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| గ్రామం: గంగాదేవి పల్లె | | | | | |
| 1 | 343-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 2 | 343-F2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 3 | 343-H2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 4 | 343-H3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 5 | 345-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 6 | 345-B1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 7 | 345-B2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 8 | 345-B3A | ప్రభుత్వం | జి-పి, వి.ఎస్.పి | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| గ్రామం: కావేరి సముద్రం | | | | | |
| 1 | 216-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0900000 (ఎకరాలు) | 0.4411170 |
| 2 | 216-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 3 | 216-B2B | ప్రభుత్వం | కెనాల్ | 0.5199997 (ఎకరాలు) | 0.2104411 |
| 4 | 216-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1500010 (ఎకరాలు) | 0.4653986 |
| 5 | 216-C1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6599992 (ఎకరాలు) | 0.2670983 |
| 6 | 216-C2A | ప్రభుత్వం | కెనాల్ | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 7 | 254-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 8 | 255-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.5700004 (ఎకరాలు) | 0.2306758 |
| 9 | 256-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3600000 (ఎకరాలు) | 0.1456900 |
| 10 | 257-A2 | ప్రభుత్వం | జి-పి రస్తా | 0.5400000 (ఎకరాలు) | 0.2185350 |
| 11 | 258-2 | ప్రైవేటు | దేవాదాయ భూమి | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 12 | 259-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 2.2400010 (ఎకరాలు) | 0.9065156 |
| 13 | 259-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 14 | 260-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2299999 (ఎకరాలు) | 0.0930797 |
| 15 | 261-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9800011 (ఎకరాలు) | 0.3966010 |
| 16 | 280-2 | ప్రభుత్వం | రాళ్ళ గుట్ట | 0.4000005 (ఎకరాలు) | 0.1618778 |
| 17 | 280-4 | ప్రభుత్వం | రాళ్ళ గుట్ట | 1.0800000 (ఎకరాలు) | 0.4370700 |
| క్రమ సంఖ్య | సర్వే / ప్లాట్ నెంబర్ | భూమిరకం | భూమియొక్క స్వభావం | సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు) | సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు) |
| 18 | 281-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 19 | 282-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 20 | 283-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 21 | 284-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1300001 (ఎకరాలు) | 0.0526103 |
| 22 | 284-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0900000 (ఎకరాలు) | 0.0364225 |
| 23 | 284-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8499993 (ఎకరాలు) | 0.3439903 |
| 24 | 284-D1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 25 | 285-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7099998 (ఎకరాలు) | 0.2873331 |
| 26 | 285-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.5800005 (ఎకరాలు) | 0.2347228 |
| 27 | 285-B2A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 28 | 285-C1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0600001 (ఎకరాలు) | 0.0242817 |
| 29 | 290-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2899990 (ఎకరాలు) | 0.1173614 |
| 30 | 661-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590049 |
| 31 | 661-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 32 | 661-C1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 33 | 662-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3700001 (ఎకరాలు) | 0.1497369 |
| 34 | 662-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.3500010 (ఎకరాలు) | 0.5463375 |
| 35 | 663-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8299990 (ఎకరాలు) | 0.3358964 |
| 36 | 668-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 37 | 697-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590045 |
| 38 | 697-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.2199990 (ఎకరాలు) | 0.4937272 |
| 39 | 730-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.5000010 (ఎకరాలు) | 0.6070417 |
| 40 | 731-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1000001 (ఎకరాలు) | 0.0404695 |
| 41 | 731-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6400014 (ఎకరాలు) | 0.2590045 |
| 42 | 731-A3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7600005 (ఎకరాలు) | 0.3075678 |
| 43 | 731-B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.4999994 (ఎకరాలు) | 0.2023472 |
| 44 | 732-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0800001 (ఎకరాలు) | 0.0323756 |
| 45 | 732-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7700007 (ఎకరాలు) | 0.3116147 |
| 46 | 732-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2600011 (ఎకరాలు) | 0.1052206 |
| 47 | 733-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1500001 (ఎకరాలు) | 0.0607042 |
| 48 | 758-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.7399990 (ఎకరాలు) | 0.7041684 |
| 49 | 759-2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9600008 (ఎకరాలు) | 0.3885067 |
| 50 | 759-3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 51 | 759-4B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.6500000 (ఎకరాలు) | 0.6677459 |
| 52 | 759-5B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.2300000 (ఎకరాలు) | 0.4977742 |
| క్రమ సంఖ్య | సర్వే / ప్లాట్ నెంబర్ | భూమిరకం | భూమియొక్క స్వభావం | సేకరించేవిస్తీర్ణం (ఎకరాలు) | సేకరించే విస్తీర్ణం (హెక్టార్లు) |
| 53 | 762-A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9700009 (ఎకరాలు) | 0.3925536 |
| 54 | 851-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7600005 (ఎకరాలు) | 0.3075678 |
| గ్రామం: పులి ప్రొద్దుటూరు | | | | | |
| 1 | 132-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 2 | 132-A2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 3 | 132-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 4 | 132-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 5 | 133-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9000000 (ఎకరాలు) | 0.3642250 |
| 6 | 133-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.0000010 (ఎకరాలు) | 0.4046945 |
| 7 | 134-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0400001 (ఎకరాలు) | 0.0161878 |
| 8 | 135-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.7000010 (ఎకరాలు) | 0.6879806 |
| 9 | 138-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8799997 (ఎకరాలు) | 0.3561311 |
| 10 | 138-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8799997 (ఎకరాలు) | 0.3561311 |
| 11 | 138-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6799994 (ఎకరాలు) | 0.2751922 |
| 12 | 138-D1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0800001 (ఎకరాలు) | 0.0323756 |
| 13 | 149-2 | ప్రభుత్వం | కుంట | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 14 | 150-2 | ప్రభుత్వం | కుంట | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 15 | 275-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6599992 (ఎకరాలు) | 0.2670983 |
| 16 | 276-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7200000 (ఎకరాలు) | 0.2913800 |
| 17 | 276-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7300001 (ఎకరాలు) | 0.2954270 |
| 18 | 276-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.6799994 (ఎకరాలు) | 0.2751922 |
| 19 | 276-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7300001 (ఎకరాలు) | 0.2954270 |
| 20 | 280-A1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1199999 (ఎకరాలు) | 0.0485633 |
| 21 | 281-C2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7500004 (ఎకరాలు) | 0.3035208 |
| 22 | 281-C3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.8299990 (ఎకరాలు) | 0.3358964 |
| 23 | 281-D2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1500001 (ఎకరాలు) | 0.0607042 |
| 24 | 281-E2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 25 | 281-F2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.4000005 (ఎకరాలు) | 0.1618778 |
| 26 | 281-G2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 27 | 282-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2400001 (ఎకరాలు) | 0.0971267 |
| 28 | 284-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 29 | 284-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2099999 (ఎకరాలు) | 0.0849858 |
| 30 | 284-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3600000 (ఎకరాలు) | 0.1456900 |
| 31 | 291-C2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3499999 (ఎకరాలు) | 0.1416431 |
| 32 | 291-D1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1399999 (ఎకరాలు) | 0.0566572 |
| 33 | 291-D2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1100000 (ఎకరాలు) | 0.0445164 |
| 34 | 292-A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.7200000 (ఎకరాలు) | 0.2913800 |
| 35 | 292-B1B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3900004 (ఎకరాలు) | 0.1578308 |
| 36 | 292-B2B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2999992 (ఎకరాలు) | 0.1214083 |
| 37 | 292-B3B | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2700012 (ఎకరాలు) | 0.1092675 |
| గ్రామం: సజ్జలదిన్నె | | | | | |
| 1 | 1453-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1600000 (ఎకరాలు) | 0.0647511 |
| 2 | 1462-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 3 | 1463-2A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 4 | 1469-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 5 | 1470-2B1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 6 | 1514-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0099999 (ఎకరాలు) | 0.0040469 |
| 7 | 1515-1A1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.1100000 (ఎకరాలు) | 0.0445164 |
| 8 | 1516-1A | ప్రైవేటు | జి-డి పట్టా | 0.2500010 (ఎకరాలు) | 0.1011736 |
| 9 | 1517-1 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3800003 (ఎకరాలు) | 0.1537839 |
| 10 | 1518-A1B | ప్రైవేటు | జి-డి పట్టా | 1.5000010 (ఎకరాలు) | 0.6070417 |
| 11 | 1519-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1000000 (ఎకరాలు) | 0.4451639 |
| 12 | 1520-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 1.1400010 (ఎకరాలు) | 0.4613517 |
| 13 | 1523-2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3299996 (ఎకరాలు) | 0.1335492 |
| 14 | 1524-B2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0700000 (ఎకరాలు) | 0.0283286 |
| 15 | 1524-C1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.9100001 (ఎకరాలు) | 0.3682720 |
| 16 | 1524-D1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.3099993 (ఎకరాలు) | 0.1254553 |
| 17 | 1528-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0499999 (ఎకరాలు) | 0.0202347 |
| 18 | 1529-A1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0299999 (ఎకరాలు) | 0.0121408 |
| 19 | 1530-1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| 20 | 1531-B1A2 | ప్రైవేటు | జి-డి పట్టా | 0.0200000 (ఎకరాలు) | 0.0080939 |
| | | | మొత్తం | 67.2200 | 27.2036 |

[ఫైల్. సంఖ్య. RW/NH-12037/11/2022-23/AP/South-I, Date18.04.2022/3A]

రాజీవ్ గుప్తా, డైరెక్టర్

వార్త, రాజమహేంద్రవరం, ఆదివారం, 5 ఫిబ్రవరి 2023

# అన్నదాతకు కరెంటు ఘోష

తెలంగాణలో అన్నదాతలను కరెంటు కష్టాలు వెంటాడుతున్నాయి. ప్రస్తుతం యాసంగి సాగులో బిజీగా ఉన్నరైతులకు ఒకవైపుకరెంటు కోతలు మరోవైపు అదనపు ఆర్థికభారాలవడ్డన, ఇంకోవైపు కాలిపోతున్న పంప్‌సెట్లు, పాడవుతున్న ట్రాన్స్‌ఫర్మరు, వంగిపోయిన స్తంభాలు, ఊగిసలాడే కరెంటు తీగలు రైతులను సమస్యల వలయంలోకి నెట్టివేస్తున్నాయి. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఇస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్నా, క్షేత్రస్థాయిలో అధికారులు దాన్నిఅమలు చేయడంలేదు. రోజులో గంటల తరబడి వ్యవసాయానికి త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా చేయకుండా కోత పెడుతుండడంతో మోటార్ బోర్ల కింద నీరందక పంటలు ఎండిపోతున్నాయి. విద్యుత్ కోతలతో రాష్ట్రంలో యాసంగి పంటల సాగుకు ముప్పువాటిల్లే పరిస్థితులు ఉత్పన్నంకావడంతో వ్యవసాయానికి కోతలు లేకుండా విద్యుత్ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతోంది. క్షేత్రస్థాయిలో సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో కరెంటు కోతలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో రైతులు పెద్దఎత్తున ధర్నాలు, రాస్తారోకో, విద్యుత్ కార్యాలయాల ముట్టడి, విద్యుత్‌శాఖ అధికారులను నిర్భంధించడం, ఆందోళనలు చేస్తున్నారు. కాగా వర్షాకాలంవస్తే విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్ షాక్‌కు గురై ఏటా వందల సంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్రవిషాదాన్ని మిగుల్చుతున్నాయి. ఇక విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గుత్తేదారులదే ఇష్టారాజ్యం కావడంతో వారికి కాసులవర్షం కురిపిస్తోంది. సబ్‌స్టేషన్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపో వడం వంటి వాటితో విద్యుత్ సంస్థల కంటే రైతులకే ఆర్థిక భారంగా ఎక్కువగా తయారైంది. బోరుబావులకు కరెంటు కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం మాత్రం కనిపించడం లేదు.

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. సమర్థవంతంగా విద్యుత్‌ను సరఫరా చేయకపోవడం రైతుల పాలిట అశనిపాతమైంది. ప్రధానంగా ప్రస్తుతం యాసంగి సీజను ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో వేసవి ప్రారంభం కాకుండానే కరెంటు కోతలు రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరెంటు కోతలతో పాటు, కాల్వల ద్వారా అందక, బావులు, బోరుబావుల్లో అడుగంటిన నీటి ఊటలు వెరసి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పంటలు ఎండిపోతున్నాయి. పొలాలకు సరిపడా నీరు సరఫరాకాక పంటలు ఎండిపోతున్నాయి. ఈ పంటలు కాపాడుకునేందుకు అన్నదాతలు భగీరథ ప్రయత్నాలు చేస్తున్నారు. పంటలకు 24 గంటల పాటు కరెంటు సరఫరా చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో ఇష్టారాజ్యంగా కోత విధిస్తున్నారు. రాష్ట్రంలో పీక్ డిమాండ్ 17వేల మెగావాట్లు ఉన్నా కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామని ప్రకటించిన అధికారులు, ఇప్పుడు 12నుండి 13 వేల మెగావాట్ల డిమాండ్‌కే కోతలు పెడుతున్నారు. వివిధ జిల్లాల్లో ఎక్కడా 24 గంటల పాటు కరెంట్ సరఫరా కావడం లేదు. పలుప్రాంతాల్లో 6 నుండి 13 గంటలు, మరికొన్ని జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పగటి పూట 5గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తున్నారు. రాత్రిపూట కూడా కలిపితే రోజుకు 8నుండి 10 గంటలు దాటడం లేదు. మరోపక్క విద్యుత్ అధికారులు జిల్లా, మండల వారీగా వాట్సాప్ గ్రూప్‌లు క్రియేట్ చేసి రోజూ ఏ సమయానికి, ఏ ఫీడర్‌కు కరెంటు ఇవ్వాలి, ఎప్పుడు బంద్ చేయాలి అనే సమాచారాన్ని అధికారులు మెసేజ్ చేస్తున్నారు. ఫోన్‌కు మెసేజ్ వస్తేనే కరెంట్ సరఫరా చేస్తున్నామని, సప్లయ్ బంద్ చేయాలని మెసేజ్ వస్తే బంద్ చేస్తున్నట్లు ఏఈలు, లైన్‌మెన్లు చెబుతున్నారు. దీంతో బోర్లు, పంపులు నడవక వరి, మిర్చి, మొక్కజొన్న, కూరగాయలు తదితర తోటలు ఎండిపోతున్నాయి. కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్న క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లోని రైతులు సబ్ స్టేషన్లముట్టడి, అధికారుల నిర్బంధం, రాస్తారోకో, ధర్నాలు చేస్తున్నారు. పంటలను కాపాడుకునేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో విద్యుత్ అధికారులను నిర్బంధిస్తున్నారు. పంట చేలకు కరెంటు ఇవ్వాలని జగిత్యాల జిల్లాలో రైతులు ధర్నా, ఆందోళనలు చేశారు. పంటలకు కనీసం 8 గంటలు కూడా కరెంట్ సరఫరా చేయకపోవడంతో, కళ్లముందే పంటలు ఎండిపోతున్నా పట్టించుకోరా అంటూ ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో రైతులు అంతరాష్ట్ర రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. గద్వాల జిల్లా గట్టుమండల సబ్ స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. హన్మకొండ జిల్లా ఐనవోలు సబ్ స్టేషన్ ఎదుట రైతులు ధర్నాచేశారు. కొత్తగూడెంజిల్లా ఇల్లందు మండ



లంలోని కొమరారం సబ్‌స్టేషన్, రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలో రైతులు విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడించారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పంటలకు సరిపోయినంతగా కరెంటు ఇవ్వకుండా బిల్లులకు ఎలా వస్తారంటూ విద్యుత్ అధికారులను నిర్భంధించారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వ్యవసాయానికి ఇష్టారాజ్యంగా కోతలు పెడుతున్నారని, పొలాలు ఎండిపోతూ, మరోపక్క మోటార్లు కూడా కాలిపోతున్నాయని రైతులు విద్యుత్ కార్యాలయం ముందు బైఠాయించారు. ఇక వివిధ చార్జీల పేరుతో విద్యుత్ శాఖ రైతులపై భారాలు మోపుతోంది. కస్టమర్ సర్వీస్ చార్జీల పేరుతో వ్యవసాయ పంప్ సెట్లకు విద్యుత్ పంపిణీ సంస్థలకు (డిస్కంలు) చెందిన అధికారులు కరెంట్ సరఫరాను కట్ చేస్తున్నారు. అంతేకాకుండా వ్యవసాయ పంప్ సెట్‌ల వివరాలను సంబంధిత రైతుల ఇంటి కనెక్షన్‌ల వివరాలతో అనుసంధానం చేస్తున్నారు. పాత బకాయిలతో సహా చెల్లించకపోతే ఇంటికి వచ్చే కరెంట్ బిల్లుకు లింక్ చేసి బలవంతంగా వసూలు చేస్తున్నారు. బావుల దగ్గరికి వెళ్లి మోటర్ల ఫ్యూజులు పీక్కుపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు కరెంట్ రాకుండా సబ్ స్టేషన్ల వద్దే ఫీడర్లను బంద్ చేస్తున్నారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ పరిధిలో మొత్తం 27.13 లక్షల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటికి గాను ఏడాదికి ఒక వ్యవసాయ మోటార్ పంప్ సెట్‌పై కస్టమర్ సర్వీసు చార్జీల కింద 360 రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా, పలుజిల్లాల్లో ఇష్టారాజ్యంగా తీసుకుంటున్నారు. ఒక చోట 500 రూపాయలు, మరో చోట 600 రూపాయలు, ఇంకొన్ని చోట్ల 700 ఇలా లెక్కా పత్రం లేకుండా కొందరు సిబ్బంది సర్వీసు చార్జీలను వసూలు చేస్తున్నారు. వీటిని చెల్లించకుంటే వాటితో పాటు, సంబంధిత ఇంటి కరెంట్‌ను కూడా నిలుపుదల చేస్తున్నారు. కాగా విద్యుత్ తీగలతో ప్రజలు, జీవాల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. విద్యుత్‌షాక్‌కు గురై ఏటావందలసంఖ్యలో ప్రజలు, మూగజీవాలు మృత్యువాత పడుతూ వారి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగుల్చుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 2017 నుండి 2022 మధ్య కాలంలో దాదాపు 5,800 మూగ జీవాలు విద్యుత్ ప్రమాదాల్లో చనిపోయాయి. ఒక్క కొత్తగూడెం జిల్లాలోనే 2020-21 సంవత్సరంలో జరిగిన విద్యుత్ ప్రమాదాల్లో 79పశువులు, 29మంది వ్యక్తులు మృత్యువాత పడ్డారు. ఇదే సంవత్సరంలో ఎన్పీడీసీఎల్ పరిధిలోని 5 ఉమ్మడి జిల్లాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలు విరిగిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం తదితర కారణాలతో 175 మంది రైతులు, ఇతరులు మరణించగా, మరో 471 మూగ జీవాలు బలియ్యాయి. కరెంట్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్‌లు సక్రమంగా లేకపోవడం వంటి లోపాలు ప్రతీరోజూ ఎక్కడో చోట ఏర్పడుతున్నాయి. పొలం పనులకు వెళితే విద్యుత్ స్తంభం ఎప్పుడుపడిపోతుందో, ఏ తీగలు తగిలి మృత్యువాత పడతారో తెలియని పరిస్థితి ఉంది. తక్కువ ఎత్తులో హైటెక్షన్, లోటెక్షన్ విద్యుత్ తీగలు వేలాడడం, తెగిపోవడం, స్తంభాలు వంగిపోవడం, విరిగిపోవడం, ఎర్తింగ్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, స్తంభాలకు సపోర్టుగా ఉండే స్టే వైర్లకు కరెంటు సరఫరా కావడం, రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు వంటి వాటితో 70శాతానికి పైగా ప్రమాదాలు సంభవిస్తున్నాయి. స్తంభాలు నేలకొరగడానికి సిద్ధంగా ఉన్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సరఫరా చేసే ఎల్‌టీ తీగలు చేతికి అందే ఎత్తులో ఉండడంతో పరిసర ప్రాంత రైతులు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనన్న ఆందోళనతో బిక్కుబిక్కుమంటూ వ్యవసాయం చేస్తున్నారు. ఇక ముందస్తు చర్యలు లేకపోవడంతో హైదరాబాద్‌లో గాలివానలకు ప్రతీసారీ విద్యుత్ వ్యవస్థ వణికిపోతోంది. చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపడిపోతున్నాయి. ఇక వ్యవసాయం నిమిత్తం బోరు బావులకు కరెంటు కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే కన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు ఉన్నావిద్యుత్ పంపిణీ సంస్థలు వాటిని పట్టించుకోవడం లేదు. దరఖాస్తు చేసుకుని కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోంది. కాగా విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. సబ్ స్టేషన్ల నిర్వహణ, మరమ్మతు పనులు, స్తంభాల ఏర్పాటులో ప్రమాణాలు పాటించకపోవడం వంటివాటితో అటు విద్యుత్ సంస్థకు, ఇటు రైతులకు ఆర్థిక భారంగా తయారైంది. రైతు నుండి సొమ్ము కట్టించుకుంటూ విద్యుత్ స్తంభాల ఏర్పాటు, నిర్వహణలో శాస్త్రీయ ప్రమాణాలను గాలికి వదలివేస్తున్నారు. స్తంభాలు వేసే సమయంలో 4.5 అడుగుల నుండి 5 అడుగుల లోతువరకూ గుంతలు తవ్వాలనే నిబంధనలు పాటించడం లేదు. నేల స్వభావాన్ని బట్టి అవసరమైతే సిమెంట్, కంకరతో గుంతలను పటిష్టంగా చేసి వాటిని పూడ్చాల్సి ఉన్నా వాటిని పట్టించుకోవడం లేదు. విద్యుత్ లైన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నప్పుడు అదనపు స్తంభాలు సరఫరా చేయకపోవడంతో ఉన్న వాటితోనే సరిపెట్టుతుండడంతో వాటి మధ్య దూరం పెరిగి తీగలు నేలకు వేలాడుతుండడం మామూలు అయిపోయింది. ఇష్టం వచ్చిన తీరులో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా తీగలను కూడా కిందికి వేలాడేలా వదలివేస్తున్నారు. ఫలితంగా స్వల్ప కాలంలోనే ప్రధానంగా స్తంభాలు వంగిపోవడం, తీగలు కిందికి వేలాడుతూ రైతులకు ఆర్థిక భారం పెరగడమే కాకుండా, విద్యుత్ ప్రమాదాలు జరిగి రైతుల ప్రాణాల మీదకు వస్తోంది. ప్రాణాలు కోల్పోతున్నారు. ●


---

# లాభం ఎంత?

కాశ్మీర్

**ఎ.వి.వి ప్రసాద్**

నడక మారింది.. నడత కూడా మారింది. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేసిన సుదీర్ఘయాత్రతో రాహుల్‌గాంధీ ఆలోచనా విధానం కూడా చాలా మారినట్లే కనిపించింది. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి బహిరంగ సభలో ప్రసంగించడంతో గత సోమవారం (30,జనవరి)తో ఆయన తలపెట్టిన యాత్ర పూర్తయింది. గత ఐదు నెలలుగా పన్నెండు రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిపి దాదాపు 4,100 కి.మీ సుదీర్ఘంగా నడక సాగించారు. కాశ్మీర్ దాకా ఆయన వచ్చేసరికి చాలామార్పు కనిపించిందనే చెప్పాలి. అయితే ఈ యాత్రవల్ల రాహుల్ ఇమేజ్ పెరిగిందా, కాంగ్రెస్ ఇమేజ్ పెరిగిందా? అన్నది ఆలోచించవలసి ఉంది. ఆయన సమస్యల గురించి పెద్దగా పట్టించుకోరనీ, కాంగ్రెస్ ఎన్నో కష్టాలలో ఉన్నప్పటికి దానిని కాపాడే చర్యలు ఆయన తీసుకోవడంలేదనీ గట్టిగా విమర్శించే వారున్నారు. అనారోగ్యంతో ఉన్నా, శ్రీమతి సోనియా గాంధీ తీసుకొనే చొరవకూడా రాహుల్‌లో కనిపించదనే విమర్శలు కూడా ఉన్నాయి. అయితే రాహుల్ జరిపిన ఈసుదీర్ఘ పాదయాత్రతో ఆ రెండు విమర్శలకు తొలుత ఆయన సమాధానం చెప్పినట్లయింది. భారత్‌జోడో యాత్రపేరుతో తాను జరిపిన ఈ పాదయాత్ర తనకెన్నో పాఠాలునేర్పిందనీ, అనేక రాష్ట్రాలలో స్థానికప్రజలు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలను తాను అర్థంచేసుకోగలిగాననీ ఆయనే చెప్పడాన్ని బట్టి భవిష్యత్తులో ఆయనతీసుకొనే చర్యలకు, చేపట్టే కార్యక్రమాలకు ఇదిపునాది వేస్తుందని భావించవచ్చు. నేషనల్ కాన్ఫరెన్స్ చీఫ్, జమ్ముకాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రిఅయిన షరూక్‌అబ్దుల్లా మరో అడుగు ముందుకువేసి రాహుల్‌ను ఆదిశంకరాచార్యతో పోల్చడంవిడ్డూరమే అయినా, దానిలో ఒకఅంశాన్ని మాత్రం ఒప్పుకోవలసి వస్తుంది..రాహుల్ నడకపై కొన్ని సంస్థలు జరిపిన సర్వేల ప్రకారం పార్టీ ఇమేజ్ కంటె రాహుల్ ఇమేజ్ ఓ30 శాతందాకా పెరిగినట్లే కనిపి స్తుంది. పార్టీఇమేజ్ తగినంతగా పెరగలేదనే ఈ సర్వే లు చెబుతున్నాయి. రాహుల్ పాదయాత్ర మధ్యప్రదేశ్ దాటి ముందుకు వచ్చేసరికి పార్టీలోని కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఎపివరకు అంతా సజావుగానే సాగినా, మహారాష్ట్రలో కూడా అక్కడ క్కడ అపస్వరాలు విని పించాయి. రాజస్థాన్ చేరేసరికి అవి మరింత ఎక్కువయ్యాయి. రాజేష్ పైలట్, అశోక్ గెహ్లాట్ వర్గాలపోరు ప్రభావం రాహుల్ యాత్రపై కూడా కనిపించింది. అయితే పార్టీ ఇమేజ్‌కు మరింత దెబ్బ తగలకుండా ఆయన ఆ రాష్ట్రాన్ని దాటి ముందుకు వెళ్లారు. పార్టీలో పెరిగి



రాహుల్‌గాంధీ

పోయిన అంతర్గత కలహాల ప్రభావం ఇలా మరికొన్ని రాష్ట్రాలలో కూడా కనిపించింది. తొలుత పరిష్కరించవలసిన ప్రధాన సమస్య ఇది. రాహుల్ యాత్ర జరుగుతుండగా హిమాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. ఆ విజయంలో రాహుల్ పాత్ర ఎంతన్నది త్వరలో జరిగే మూడు రాష్ట్రాలు, తర్వాత మరోఆరురాష్ట్రాలలో జరిగే ఎన్నికల ఫలితా లనుబట్టి విశ్లేషించవలసి ఉంది. ఏపాదయాత్ర లక్ష్య మైనా, అంతిమంగా ఎన్నికల్లో గెలుపేగనుక, త్వరలో జరిగే ఎన్నికల ఫలితాలను బట్టి అంచనా వేయవలసి ఉంటుంది. రాహుల్ పార్టీని ఎంత సమైక్య పరచగలిగా రన్నదే ఈ యాత్ర నుంచి కలుగుతున్న సందేహం. ఆయన పర్యటనలో పార్టీయేతర వ్యక్తులు కనిపించి నట్లుగా, పార్టీనేతలు కనిపించలేదనే విమర్శ కూడా వినిపిస్తోంది. దానికి కారణం కూడా పార్టీలో పెరిగిన అంతర్గతకలహాలే అనిచెప్పాలి. రాహుల్‌తో పాటు ఆయా రాష్ట్రాలలో నడిచిన వారిలో కొన్నిచోట్ల సీని యర్‌నేతలు కనిపించినా, మరికొన్నిచోట్లజూనియర్ నేతలు మాత్రమే కనిపించారు. కొన్నిచోట్ల పార్టీయేతర ప్రముఖులు చేసిన హడావిడే ఎక్కువగా కనిపించింది. అయితే కాశ్మీర్‌లో మాత్రం అనూహ్యమైన ప్రజాస్పందన కనిపించింది. దానిని చూసి రాహుల్, ప్రియాంకలే ఆశ్చర్యపోయినట్లు మీడియా కథనాలు వినిపించాయి. కానీ 14రాష్ట్రాలలోను రాహుల్ వెంట నడిచిన జనాన్ని బట్టిచూస్తే, ఆయన ఇలా ప్రజల మధ్యకు రావడం, వారితో కలిసి ఆటా, పాటలో పాల్గొనడం, సాధారణ ప్రజలతో కలిసి భోజనం చేయడం చాలా మందిలో ఆసక్తినిపెంచాయి. ఒక ఆరితేరిన రాజకీయ నాయకుని తరహాలో ఆయన జనంమధ్య మెలిగారనే అభిప్రాయం చాలామంది నుంచి వ్యక్తమైంది. ఇలా రాహుల్ ఇమేజ్ గతంలో కంటె ఓ 30 శాతం దాకా పెరిగిందనీ, దానివల్ల కాంగ్రెస్‌కు మరికొన్ని సీట్లు లభించినా, అధికారంలోకి రావడానికి ఈ ప్రయత్నం చాలదనీ విశ్లేషకుల నుంచి వినిపిస్తోంది. గత రెండు సాధారణ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అతి తక్కువ సీట్లు మాత్రమే పొందగలిగింది. 2014లో కేవలం 44సీట్లు మాత్రమేరాగా, 2019లో 52వరకేపెరిగాయి. ఈ పాదయాత్రవల్ల పార్టీ ఇమేజ్ బాగా పెరిగి ఉంటే సీట్ల సంఖ్య 100 వరకు వెళ్లేదనీ, కానీ ఆ పరిస్థితి కనిపించడం లేదనీ విశ్లేషకులు అంటున్నారు. పార్టీలోని అంతర్గత కుమ్ములాటలను నివారించడానికి రాహుల్ దృష్టిని కేంద్రీకరిస్తే తప్ప సీట్లుపెరిగే అవకాశం తక్కువ. పార్టీ నుంచి సీనియర్ నేతలు పెద్ద సంఖ్యలోనే జారిపోయారు. బిజెపి ఆకర్షణ వారిపై చాలా ఎక్కువే పనిచేస్తోంది. అందుకే కాంగ్రెస్‌కు సీట్లు పెరగాలంటే జనం మధ్య తిరగడంతోపాటు, పార్టీలో కుమ్ములాటలను తగ్గించడానికి రాహుల్ ఎక్కువ కృషి చేయవలసి ఉంటుంది. ప్రతిపక్ష ఐక్యతకు రాహుల్ చేసిన యత్నాలు కూడా పెద్దగా ఫలించినట్లు లేదు. మొత్తం మీద రాహుల్ మొదటిసారి జరిపిన ఈ సుదీర్ఘ పాదయాత్ర ఆయన ఇమేజ్‌ను పెంచిందిగాని, పార్టీ ఇమేజ్‌ను తగినంత పెంచలేకపోయిందనే అభిప్రాయమే వినిపిస్తోంది. పార్టీ ఇమేజ్ పెంచాలంటే రాహుల్ మరింత వ్యూహాత్మకంగా ముందుకు కదలవలసి ఉంది. ●

---

# 'సెంచరీ' దేశ్ ప్రధానికి ముందున్న సవాళ్లు!

బ్రిటన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాలను ఒకప్పుడు ఏలిన సామ్రాజ్యం ఇపుడు సంస్కరణల బాటపట్టి అంతర్గతంగా రాజకీయ అస్థిరతతో కొట్టుమిట్టాడుతోంది. ఆర్థికరంగ నిపుణుడు, మేధో సంపత్తి పుష్కలంగా ఉన్న వ్యక్తిని ఎన్నుకున్న బ్రిటన్‌లో ఇపుడు వేతనాలు చెల్లింపులు, తమకు బకాయిలు చెల్లించాలంటూ రోడ్డెక్కేపరిస్థితి తలెత్తింది. ఒకప్పుడు వలస రాజుల పేరిట బ్రిటన్ రాజరిక పాలకులు దేశాలకు దేశాలే ఏలిన వ్యవస్థలను కలిగి ఉన్నారు. ప్రపంచంలోని మూడొంతుల భాగాన్ని తమ గుప్పెట్లో సంధించుకుని పాలన సాగించిన ఘనత బ్రిటన్ రాజరిక వ్యవస్థకు ఉంది. ఎప్పుడయితే యూరోపియన్ కూటమి నుంచి వేరుపడి స్వతంత్ర దేశంగా భాసిల్లాలని బ్రిటన్ భావించిందో అప్పటినుంచి ఆ దేశంలో అంతర్గత సంక్షోభం మొదలయింది. డేవిడ్ కామెరూన్ ఆపై థెరిస్సామే, ఆ తర్వాత బోరిస్‌జాన్సన్ వెనువెంటనే లిజ్‌ట్రస్ ఇపుడు భారతీయ మూలాలున్న రిషిసునక్‌లు ఇలా వరుసవెంబడి పాలన పగ్గాలు చేపట్టారు. బ్రిటన్ ఆర్థిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంతోపాటు దేశంలో కొన్ని సంస్కరణల ద్వారా పన్నులు తగ్గిస్తామని, పన్నుల్లో కోతలు విధిస్తామని చెప్పిన గత ప్రధాని లిజ్‌ట్రస్‌పట్ల పాలకపక్ష పార్టీ కన్సర్వేటివ్‌ల్లోనే అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడ్డాయి. ఫలితంగా ఆమె తనంతతానుగానే రాజీనామా సమర్పించి ప్రధాని పదవిని వదులుకుంది. అసలు ప్రధాని ఎన్నికకు సుదీర్ఘ విధివిధానాలున్న బ్రిటన్‌లో ఇపుడు రాజకీయ అస్థిరతతోపాటు ఆర్థిక అస్థిరత కూడా చోటుచేసుకుంది. బ్రిటన్ కరెన్సీ పౌండ్ గణనీయంగా తగ్గుతున్నది. ఉక్రెయిన్ మద్దతుగా ప్రకటించిన తర్వాత బ్రిటన్ ఆర్థిక పరిస్థితి కొంతమేర బీటలు వారినట్లే భావించాలి. యూరోపియన్ కూటమి దేశాల్లో యుద్ధవాతావరణం, పౌండ్ విలువలు పడిపోవడం, ఎన్నికల్లో పార్టీ ఓటమి, ఆర్థిక సంక్షోభం వంటి సవాళ్లు ఉన్నా ప్రధాని పదవిని చేపట్టిన రిషిసునక్ దేశానికి సేవచేయడమే నాధర్మం అంటూ చెప్పుకొచ్చారు. అంతేకాకుండా పాలనా పగ్గాలు చేపట్టి వందరోజులు పూర్తిచేసుకున్న ఆయన ఇపుడు బ్రిటన్ ఆర్థికవ్యవస్థలోను, పాలనాపరంగాను సంస్కరణలవైపే మొగ్గుచూపిస్తున్నారు. బ్రెగ్జిట్ అనంతరం ఇపుడు బ్రిటన్‌కు సొంత పారిశ్రామిక విధానంతోపాటు పెట్టుబడుల సమీకరణ కూడా అవసరం. అలాగే ప్రత్యేకించి ఐరోపా కూటమితో ఉన్న సంబంధాలను కూడా పునరుద్ధరించుకోవాలి. గత వైభవాలు ఇప్పటికీ కొనసాగుతాయన్నది రిషిసునక్‌కు సందేహమే. అయినా కూడా ప్రధానిగా తన విద్యుక్త ధర్మం పాటించాల్సిందే. ప్రధాని అంటేనే ఇపుడున్న పరిస్థితుల్లో పీడకల ఉద్యోగం అయినా కూడా తాను ఒక వైవిధ్యంతో పనిచేసి ప్రజల ఆకాంక్షలు నెరవేర్చ గలనన్న నమ్మకం నాకుందని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కన్సర్వేటివ్ పార్టీలోని ఇద్దరు అగ్రనేతల పన్నుల వ్యవహారాలపై వివాదాలు చెలరేగుతున్న సమయంలో



రిషిసునక్

రిషిసునక్ వైఖరికి ప్రాధాన్యత ఏర్పడింది. తన పన్ను వివరాలను వెల్లడించడానికి, తన ఆర్థిక వివరాలను పారదర్శకంగా ఉంచుతానని ఆయన స్పష్టం చేస్తూ ఇతర ఎంపిలను కూడా అదేతరహాలో వెళ్లాలన్న సంకేతాలిచ్చారు. దీనితో ఇపుడు కన్సర్వేటివ్ ఎంపిల్లో కొందరికి ఈ విధానం సుతరామూ ఇష్టంలేదు. గత ఏడాది అక్టోబరు 25న ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రిషిసునక్ వచ్చే ఏడాదికి ప్రధానంగా ఐదు లక్ష్యాలే తనముందున్నాయని ప్రకటించారు. ద్రవ్యోల్బణం కట్టడి, ఆర్థికరంగం వృద్ధి, రుణభారం తగ్గింపు, జాతీయ ఆరోగ్యసేవల నిరీక్షణ జాబితాను తగ్గించడం, అక్రమ వలసల నిరోధం వంటి అంశాలు వీటిలో ఉన్నాయి. అంతేకాకుండా బ్రిటన్‌లో ఉపాధి కల్పన పెంపు, విదేశీయులకు విద్యావకాశాలకు వీసాలను పెంచడం వంటి వాటితో రాబడులను పెంచుకోవడం కూడా ఆయన ముందున్న కర్తవ్యంగా నిలిచింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్‌ఆఫ్ కామన్స్‌కు ఎంపిగా ఎన్నికైన సునక్ భగవద్గీతపై ప్రమాణం చేసారు. తనకు హిందూత్వంపై ఎంతో నమ్మకం ఉందని అన్నారు. ప్రజల్లో పారదర్శకతను పెంచేందుకు ముందు తానే పాటిస్తానని చెప్పారు. ముందు ఆరోగ్యరంగంలో పనిచేసే నర్సులకు జీతాలు పెంచాలని ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా బ్రిటన్ కార్మికరంగం కూడా ఇపుడు రోడ్లపైకి వస్తోంది. తమకు జీతాలు పెంచాలని కొందరు, తమకు వేతనాలు చెల్లించడం లేదని మరికొంద రు రోడ్డెక్కారు. ఇలాంటి పరిస్థితులు సర్వసాధారణమే అయినప్పటికీ బ్రిటన్ ప్రజలకు ఎంతో సున్నితమైన అంశాలు. ప్రతిసారి బడ్జెట్‌లో ప్రజలకు ఏమేమి మౌలికసదుపాయాలు కల్పించారన్నదే అందరూ ఆసక్తితో చూస్తుంటారు. కరోనా సమయంలో ఆనాటి ఆర్థిక మంత్రిగా అమలుచేసిన ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు, సబ్సిడీలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. బ్రిటన్ వ్యవస్థలో అతిస్వల్ప కాలం అంటే కేవలం 45 రోజులు మాత్రమే పని చేసిన లిజ్‌ట్రస్ స్థానంలో అటు పార్టీ ఎంపిలు, ఇటు పౌరులు కూడా రిషిసునక్ అయితేనే సమంజసంగా ఉంటుందని భావించారు. ఎలాంటి పోటీలు ఎదురైనా కూడా కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు సమావేశంలో రిషిసునక్‌కే మొగ్గుచూపించారు. అంతేకాకుండా పార్టీపరంగా కూడా సుమారు మూడులక్షలకుపైగా ఉన్న కేడర్ రిషిసునక్ వైపే మొగ్గుచూపించింది. ఇపుడున్న విపత్కర పరిస్థితుల్లో రిషిసునక్ అమలు చేసే విధానాలే కీలకం కానున్నాయి. బ్రెగ్జిట్ అనంతర వ్యవస్థను పరిరక్షించుకోవడంతోపాటు పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించి మళ్లీ ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భాసిల్లాలంటే ఇపుడు ప్రధాని పదవిలో కొనసాగుతున్న భారతీయ మూలాలున్న ఆర్థిక మేధావి ముందడుగులే కీలకం అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ●


---

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలు.. తరుగుతున్న జీవన ప్రమాణాలు

ప్రపంచంలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇది ఏ ఒక్క దేశానికో పరిమితం కాలేదు. అగ్రరాజ్యాల్లో కూడా ఇదేధోరణి కొనసాగుతున్నది. కొవిడ్ తర్వాత అనేక దేశాలు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం ఆర్థిక సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేసింది. పేద, మధ్య తరగతి ప్రజలు చాలా దారుణమైన ఆర్థిక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తితగ్గిపోయింది. ద్రవ్యోల్బణం తీవ్రస్థాయికి చేరుకుంటున్నది. అనేక దేశాలు ఆహారసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. అప్పులుపుట్టక కొన్నిదేశాలు అగచాట్లు పడుతున్నాయి. ఐ.ఎమ్.ఎఫ్ లాంటి సంస్థల చెంత దాసోహమంటున్నాయి. ఇంతటి తీవ్రమైన ఆర్థికసంక్షోభ సమయంలో ప్రజలంతా దిక్కుతోచని స్థితిలో గుప్పెడు మెతుకుల కోసం నానాఅగచాట్లు పడుతుంటే ప్రపంచంలో కుబేరుల సంఖ్యమాత్రం పెరిగిపోతున్నది. ఇది ఎలాసాధ్యమో అర్థంకావడం లేదు. తమ తెలివి తేటలే తమ వ్యాపారానికి పెట్టుబడిగా అభివర్ణించుకునే అతికొద్ది మంది స్వయం ప్రకటిత మేధావులు 800కోట్ల జనాభాను, విద్యాధికుల మేధా సంపత్తిని, యువశక్తిని ప్రశ్నార్థకం చేస్తున్నారు. ప్రపంచంలోని సంపదంతా కేవలం అతి కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం కావడం రాబోవు విపత్కర పరిస్థితులను తేటతెల్లంచేస్తున్నది. 2020వ సంవత్సరం నుండి ఇప్పటివరకు పెరిగిన అదనపు సంపద 42 ట్రిలియన్ల డాలర్లకుపైగా ఉంది. ఈ సంపదంతా కేవలం ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకరించబడింది. ప్రపంచంలోని కుబేరులు చెల్లించే స్వల్పశాతం పన్నులతో దాదాపు200కోట్ల మంది ప్రజల పేదరికాన్ని పారద్రోలవచ్చని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడిస్తున్నది. 99 శాతం ప్రజల వద్ద ఉండవలసిన సంపదకేవలం ఒక శాతం కుబేరుల గుప్పెట్లో ఉండడం అత్యంత అమానుషత్వం. భారతదేశంలో కూడా ఇలాంటి పరిస్థితులే కానవస్తున్నాయి. వీటిని సరిదిద్ది ప్రజలను ఆర్థిక అసమానతల నుండి కాపాడాలి. భారతదేశం స్వాతంత్ర్యం సంపాదించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఇంకా వర్ధమాన దేశంగానే పరిగణించబడుతున్నది. దేశంలో కుబేరుల సంఖ్య పెరుగుతున్నది. త్వరలో వీరి సంఖ్య 200లకు చేరుకునే అవకాశంఉంది. 140కోట్ల జనాభాకు సరిపడా సంపదలో అత్యధిక భాగం కేవలం ఒక్కశాతం మంది కుబేరుల భోషాణాల్లో మూలుగుతున్నది. భారతదేశంలో ట్రిలియన్ల కొద్దీసంపద పోగేసుకున్న కుబేరులు దేశానికి ఒరగబెడుతున్నదేమిటి? దేశ అభివృద్ధిలో వీరి భాగస్వామ్యమెంత? వీరుప్రభుత్వానికి కడుతున్న పన్నులు మూడుశాతానికి మించిలేవు. మూడొంతుల జనాభా పేదరికంలోకి జారిపోవడం ఆందోళన కలిగిస్తున్నది. కేంద్రప్రభుత్వానికి లభిస్తున్న పన్నుల్లో సగానికిపైగా పేదలు, మధ్య, దిగువ మధ్యతరగతి ప్రజలే భరిస్తున్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడల్లా పేదలే వివిధ రూపాల్లో అత్యధికంగా పన్నులు కడుతున్నారు. ప్రభుత్వాలు తమ తప్పిదాలతో ఆర్థికంగా దివాలా తీస్తే దానికి మూల్యం సామాన్య ప్రజలు చెల్లించవలసి వస్తున్నది. ప్రపంచంలో అత్యంత ధనికుల జాబితాలో మూడవస్థానం సంపాదించిన అదానిపై నిజాయితీగా పన్నులు వసూలు చేస్తే లక్షన్నర నుండి రెండు లక్షల కోట్ల సంపద సేకరించవచ్చునని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఎల్.ఐ.సి వంటి ప్రభుత్వరంగ సంస్థలు కూడా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టిన సంగతి విదితమే. ప్రజలు పన్నుల రూపంలో కట్టే ధనమంతా వివిధ రూపాల్లో కుబేరుల హస్తగతం కావడం దురదృష్టకరం. ఒకవైపు అధికశాతం మంది ప్రజలు పేదరికంలో మగ్గిపోతున్నారు. సన్న, చిన్నకారు రైతులు అప్పుల బాధపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు రుణాల మాఫీచేస్తే నానా యాగీ చేస్తున్న ఆర్థిక మేధావులు కుబేరులకు అప్పనంగా లక్షల కోట్ల బాకీలను మాఫీ చేస్తుంటే నోరు మెదపరెందుకు? కార్పొరేట్ సంస్థలు దివాలా తీస్తున్నప్పుడల్లా వారికి రుణమాఫీలు, ప్రోత్సాహకాలు, వివిధ రూపాల్లో రాయితీలు కల్పించడం ఎంతవరకు సబబు?

**సుంకవల్లి సత్తిరాజు**

అడ్డదారుల్లో అడ్డగోలుగా సంపాదించడం, తమ కంపెనీ షేర్ల ధరలు పెరిగినట్లు కృత్రిమ వాతావరణం సృష్టించి వాటిని కొనేట్టట్టు ఆర్థికవ్యూహాలు పన్ని తర్వాత షేర్లు పతనం కావడంతో షేరుహోల్డర్లు మునిగిపోవడం, మోసంచేసిన ప్రబుద్ధులు విదేశాలకు చెక్కేయడం సహజంగా జరిగే తంతు. భారతదేశానికి త్వరలో ముగియనున్న ఆర్థికసంవత్సరంలో ఇప్పటివరకు లభించిన జిఎస్టీ ఆదాయం సుమారు 15 లక్షల కోట్ల రూపాయల్లో




50 శాతం సామాన్యులు చెల్లించిన పన్నుల నుండే లభించింది. ఇందులో టాప్ 10కుబేరుల నుంచి లభించింది కేవలం మూడు శాతం మాత్రమే. ఇదేనా ఈ కుబేరులు దేశానికి చేస్తున్న సేవ? వీరు నిర్వహిస్తున్న వ్యాపార సౌధాల్లో పనిచేసే ఉద్యోగులకు చెల్లిస్తున్న వేతనమెంత? శ్రమదోపిడీ ఎంత? ప్రభుత్వానికి చెల్లించే పన్నులను కూడా ఎగవేసే వీరు కేవలం పేరుకు మాత్రమే కుబేరులు. మానసికంగా కుచేలురు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు. కృత్రిమ సంపద సృష్టించి ప్రజలను మాయచేసి, షేర్లను అధికధరలకు విక్రయించి, అంతిమంగా అమాయక ప్రజలను బలిచేసే క్రీడావిన్యాసం విశృంఖలంగా కొనసాగుతున్నది. పేకమేడ లాంటి వ్యాపార సామ్రాజ్యాలను చూసి భ్రమించి, బ్యాంకులు ఇబ్బడిముబ్బడిగా అప్పులివ్వడం ప్రభుత్వాలు అప్పనంగా వారి రుణాలను మాఫీచేయడం ప్రజల పన్నులతో సమకూరిన వేలాది కోట్ల రూపాయల సంపదను కుబేరుల హస్తగతం చేయడం, ప్రజల ఆర్థిక స్థితిగతులను గమనించకుండా ఎడాపెడా పన్నుల భారంమోపడం వలన దేశం ఏరకంగా ప్రగతి సాధిస్తుంది? ప్రజల కష్టాలు ఎలా తీరుతాయి? ఇది బిలియన్ డాలర్ల ప్రశ్న. కాదు, కాదు ట్రిలియన్ డాలర్ల ప్రశ్న. ట్రిలియన్ల కొద్దీ డాలర్లను సంపాదించిన కుబేరులు దేశంలో కూటికోసం నానా అగచాట్లు పడే సగటు జీవుల ఆక్రందనలు వినే వారెవరు? వారి ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే వారెవరు? కుబేరుల సంఖ్య పెరిగితే దేశంగాని, ప్రపంచ గాని అభివృద్ధి సాధించినట్లా? ప్రజలు జీవించడానికి కనీస సౌకర్యాలు లేనిపరిస్థితుల్లో విద్యకు, ఉపాధికి దూరమైన నేపథ్యంలో అభివృద్ధి ఎలాసాధ్యం? ఒకసారి మేధావులు ఆలోచించాలి. ప్రభుత్వ పెద్దలకు తగిన సూచనలు అందించాలి. నిజమైన సంపద సృష్టించడానికి ప్రయత్నించాలి. ప్రశ్నించే గొంతులను నులిమేస్తే చైతన్యాన్ని చంపేస్తే మరో 75ఏళ్లు గడిచినా దేశం జనాభాపరంగా ముందంజలో ఉండవచ్చునేమో కానీ అభివృద్ధిపరంగా అగ్రరాజ్యాల సరసన చేయడం అసాధ్యం. కృత్రిమ సంపద సృష్టించి, ప్రపంచ కుబేరుల్లో మూడవస్థానం సంపాదించి, తీరా లోగుట్టు తెలిసిన తర్వాత 11వ స్థానానికి దిగజారిపోయిన అదానీవంటి వారిని నమ్మి మోసపోవడం ప్రజల అమాయకత్వం కావచ్చు. కాని నిజానిజాలు గ్రహించకుండా అదానీ గ్రూపులో పెట్టుబడులు పెట్టడం ప్రభుత్వరంగ సంస్థ ఘోరమైన తప్పిదం. ఇకనైనా ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని ఉపేక్షించరాదు. హవాలామార్గంలో విదేశాలకు తరలిస్తున్న నల్లధనం వెలికితీయాలి. మనీ ల్యాండరింగ్‌కు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి. కుబేరుల వద్ద మూలుగుతున్న సంపదకు సక్రమంగా పన్నులు వసూలు చేస్తే దేశంలో పేదరికం కొద్ది సంవత్సరాల్లోనే మాయమవుతుంది. ట్రిలియన్ల డాలర్లసంపదతో తులతూగుతున్న అక్రమార్జనపరుల సంపదతో దేశంలో అందరికీ విద్య, ఆరోగ్య సదుపాయాలు కల్పించవచ్చు. కేంద్రం 2023-24 సంవత్సరానికి నూతనంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు పెద్దగా ఆశాజనకంగా లేదు. రుణసహాయాన్ని పెంచడం మినహా ఒరిగింది శూన్యం. తెచ్చిన అప్పులు తీర్చే పరిస్థితులే లేని నేటి కర్షక జీవితంలో నూతన బడ్జెట్‌రైతులకు అనుకూలంగా ఉంటుందనిఆశించి, భంగపడిన మాటవాస్తవం. వ్యవసాయంలో యాంత్రీకరణ జరగాలని అనుకోవడంలో తప్పులేదు. యాంత్రీకరణ వలన పెరిగే ఖర్చులను తట్టుకునే శక్తి రైతులకులేదు. కార్పొరేట్ రంగాలకు ఎలా రాయితీలు కల్పిస్తున్నారో అదేవిధంగా కర్షకులకు భారీ ప్రోత్సహకాలు అందించాలి. వ్యవసాయరంగంలో వినూత్న పద్ధతులను ప్రవేశపెట్టే ముందు రైతులను బ్యాంకు రుణాల నుండి పూర్తిగా విముక్తి కలిగించాలి. ప్రస్తుతం రైతులకు ఇచ్చే కొద్దిపాటి సహాయం వలన ఎలాంటి ప్రయోజనం లేదు. ఆరు వేల నుంచి పదివేలు అంటూ ఊరిస్తూ చేసే ఇలాంటి సహాయాలు రైతులను అవమానించడమే. ఇకనైనా రైతాంగానికి చేసే సహాయాల్లో భారీతనం కనిపించాలి. ఒకవైపు వేలకోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ రంగాలకు ధారబోస్తూ ఎందుకూ కొరగాని స్వల్ప విదిలింపులతో అన్నదాతకు ఏదో ఒరగబెడుతున్నామనే భావన ప్రజల్లోకల్పించవద్దు. ప్రపంచమంతా ఆర్థికమాంద్యంతో సతమతమవుతున్నా ఒక్కపూట పొట్టకోసం వివిధ దేశాల్లో అరాచక పరిస్థితులు ఏర్పడినా, ఆహార సంక్షోభంతో పలు దేశాలు అల్లాడుతున్నా, భారతదేశం మాత్రం ఇలాంటి పరిస్థితులను అధిగమిస్తూ చాలావరకు భద్రంగాఉందంటే దానికికారణం వ్యవసాయరంగం. ప్రజలకు ఆహార ధాన్యాలకు లోటు లేకుండా చేస్తూ, తాను ఆర్థికంగా చితికిపోయినా దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతను విస్మరించడం తగదు. ప్రభుత్వ విధానాలుమారాలి. కుబేరులకు కొమ్ముకాసే ధోరణి విడనాడాలి. ధరలను నియంత్రించాలి. పేదలపై పన్నుభారం తగ్గించాలి. విదేశాల్లో మూలుగుతున్న అవినీతి సంపదను వెలికి తీయాలి. ఆర్థిక అసమానతలు లేని భవిష్య భారతానికి రూపకల్పన చేయాలి. ●

# పలువురిని పరామర్శించిన జడ్పిటిసి



**గండేపల్లి ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన గండేపల్లిలో జెడ్.పి.టి.సి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు శనివారం పలువురిని పరామర్శించారు.గండేపల్లి గ్రామానికి చెందిన ఎంపీటీసీ మమతాదేవి భర్త ఉప్పలపాటి సాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో భార్య మమతాదేవి,కుటుంబ సభ్యులను, వైసిపి నాయకులు బోధ రామిరెడ్డి తండ్రి మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు మరుకుర్తి పద్దరాజు తల్లి శనివారం మృతి చెందడంతో మృతదేహానికి పూలమాలేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో పాటు ఎన్ టి రాజాపురం గ్రామ సర్పంచ్ బిక్కిన దేవిదుర్గ గంగాధర్, సుంకవల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజానగరం ఆర్టీటీ 'ఛీ'



**ఉ**మ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రధాన నియోజకవర్గమైన రాజానగరంలో ఏళ్ల తరబడి బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోనే అతిపెద్ద నియోజకవర్గమైన రాజానగరంలో మూడు మండలాలు 65 పైగా గ్రామాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గ పరిధిలో మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, నన్నయ యూనివర్సిటీ వంటి విద్యాసంస్థల తో పాటు అనేక పరిశ్రమలు ఉన్నాయి.

- బస్టాండ్‌లో సౌకర్యాలు కరువు
- శిధిలావస్థకు చేరిన బస్ స్టాండ్ విరిగిన కుర్చీలు
- త్రాగునీటి సౌకర్యం లేక అల్లాడుతున్న ప్రయాణికులు
- మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

**రాజానగరం జనవరి 2 ప్రభాత వార్త )** నేషనల్ హైవే కు ఆనుకొని ఉన్న రాజానగరంలో గత 25 సంవత్సరాలు క్రితం రేకుల షెడ్డు తోనిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం దానినే ప్రయాణికులు వినియోగిస్తున్నారు. ఈ రాజానగరం నుండే రాష్ట్రంలోనూ దేశంలోనూ ప్రధాన నగరాలకు కలుపుకొని వెళ్లే హైవే రోడ్డు ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్టాండ్ సరైన సౌకర్యాలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు ఈ బస్టాండ్ నుండి కాలేజీ విద్యార్థులు వందలాది మంది వెళ్తుంటారు అంతేకాకుండా విశాఖపట్నం, తుని,కాకినాడ, విజయవాడ,లతో పాటు ఇతర రాష్ట్రాలలో ప్రధాన నగరాలైన చెన్నై, కలకత్తా,ముంబాయి తదితర ప్రాంతాలకు ఈ నగరం మీదుగా వందలాది వాహనాలు వెళుతుంటాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న రాజానగరంలో సరైన ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడం ఉన్న బస్టాండ్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి వాహనాల కోసం వేచి చూసే ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం లేక అల్లాడుతున్నారు. అలాగే బస్టాండ్ లో మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రయాణికులు కూర్చునేందుకు సరైన బల్లలు లేకపోవడం వలన రోడ్లపైనే ఎండలో నిలబడి బస్సుల కోసం ఎదురు చూడవలసిన



పరిస్థితిని నెలకొన్నాయి. ఆర్టీసీ బస్టాండ్ లో సరైన సౌకర్యాలు లేవని ఆర్టీసీ అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు వినతులు ఇచ్చినప్పటికీ ప్రయోజనం శూన్యమని రాజనగరం ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రాజానగరం ఆర్టీసీ బస్టాండ్ లో మెరుగైన సౌకర్యాలు కల్పించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



# మాఊర్లో రైలెక్కాలనుంది జగన్ మావయ్య

**సిఎంకు విధ్యార్థుల పోస్ట్ కార్డు అభ్యర్ధన**
**కోనసీమ రైలు కోసం వినూత్న ఉద్యమం**
**కోనసీమ యువ రైల్వే సాధన సమితి శ్రీకారం**

**అమలాపురం,పిబ్రవరి 4, ప్రభాతవార్త** కోనసీమ రైల్వే లైన్ నిర్మాణం కోసం వినూత్నంగా ఉద్యమం ప్రారంభమైంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మంజూరైన ఈరైల్వే ప్రాజెక్టు పనుల నిర్వహణలో ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రజల్లో ఆవేదన వ్యక్తం అవుతోంది.ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు కేటాయించిన నిధులకు సంబంధించి మ్యాచింగ్ గ్రాంట్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహిస్తోంది. దీనిపై అన్ని వర్గాల ప్రజలలో ఎంతో ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో గత ఎన్నికల్లో అధికార వైకాపా నుండి అందల మెక్కిన ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదంటూ ప్రజలలో విమర్శలు విలువెత్తుతున్నాయి. రాష్ట్రం ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకుండా ఈ పనులు ముందుకెళ్లేది లేదని కేంద్ర



ప్రభుత్వం ప్రకటించడంతో ప్రాజెక్టు పట్ల మబ్బులు కొమ్ముకున్నాయి. దీంతో కోనసీమ యువ రైల్వే సాధన సమితి రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ విడుదల చేయాలంటూ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది. వినూత్నంగా చేపట్టిన ఈ ఉద్యమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి లేకాస్త్రాలు రూపంలో తమ డిమాండ్ ను వివరించాలని నిర్ణయించారు రైల్వే సాధన సమితి అధ్యక్షుడు ఆజాద్ నాగసుధ కొండ.ఇందుకు శ్రీకారం చుట్టి మామయ్య అంటూ ముఖ్యమంత్రి ని సంభోదిస్తూ మాకు రైలు ఎక్కాలని ఉంది రాష్ట్ర ప్రభుత్వ వాటాగా నిధులు మంజూరు చేయి మామయ్య అంటూ విద్యార్థులు లేఖలు రాస్తున్నారు. సర్ సివి రామన్ పాఠశాల నుండి ఈ లేఖలను విద్యార్థులచే రాయటం ప్రారంభించారు.

## పర్పుల్ లేన్ శిక్షణలో ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థి ప్రతిభ



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** పర్పుల్ లేన్ శిక్షణలో, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నా మెకానికల్ విద్యార్థి హర్ష వర్ధన్ యెల్లో బ్లాక్స్ సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ కంపెనీకి ఎంపిక కావడం పట్ల వార వినోద్ హార్షం వ్యక్తం చేశారు. స్థానిక రమణయ్యపేట లోని పర్పుల్ లేన్ కార్యాలయంలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పర్పుల్ లేన్ ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థి హర్ష వర్ధన్ ను ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.ఏ.రమేష్ ఘనంగా సత్కారించి ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారా వినోద్ మాట్లాడుతూ ఎం.ఓ.యూ.లోభాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్ష వర్ధన్ ఎంపికవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మెకానికల్ విభాగాధిపతి డా.సుబ్బా రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉత్తమ స్థాయికి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ లేన్ యాజమాన్య సిబ్బంది సంతోష్, మనోజ్, భవాని ప్రసాద్, వినోద్ వార, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అన్నింటా ఆదుకుంటోన్న కేంద్రం... బిజెపి

**అమలాపురం,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త** కేంద్రంలో ని తమ బిజెపి ప్రభుత్వం .రాష్ట్రాన్ని అన్ని.విదాలుగా ఆదుకుంటుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రీ చిట్టిబాబు పేర్కొన్నారు.స్థానికంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ కి రూ 100 కోట్ల కేటాయించడం పై హర్షం వ్యక్తం చేశారు.త్వరలోనే ఈ రైల్వే లైన్ ప్రజలకు అందుబాటు లోకి వస్తుందని తెలియజేశారు. కొన్ని పార్టీలు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తూ కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ఆగిపోయిందని పుకార్లు పుట్టిస్తూ వాటిని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని అటువంటివి నమ్మొద్దని చిట్టిబాబు కోరారు. ఈ బడ్జెట్లో కేంద్రం మన రాష్ట్రానికి రూ 41,338.02 కోట్లు కేటాయించిందని తెలియజేశారు. ఇందులో 800 కోట్ల రూపాయలు కేవలం రైల్వే కి కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులను దృష్టిలో పెట్టుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకొచ్చిందని, మత్స్యకారుల కోసం 6వేల కోట్ల రూపాయలు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు.81 లక్షల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు, ఎస్సీ వర్గాలకు రూ 15 వేల కోట్లు కేటాయింపు, విద్యుత్ రంగానికిరూ 35 వేల కోట్లు కేటాయింపు, రాష్ట్రాలకు 50 ఏళ్ల పాటు వడ్డీ లేని రుణాలు, రోడ్లు రహదారుల నిర్మాణానికి 75 వేల కోట్లు కేటాయించడం ఇవన్నీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్ లో ఉన్నాయని చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, ఎస్సీ మోర్చా జోనల్ ఇన్చార్జి దూరి రాజేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు అరిగెల వెంకట రామారావు, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి ఈశ్వర్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి అరిగెల తేజ వెంకటేష్, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు నందూరి శ్రీరామ్ పాల్గొన్నారు.



# కార్మికులతో మాసంబంధం విడదీయలేనిది

## - ఎమ్మెల్యే జక్కంపూడి

**సీతానగరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త.** కార్మికులు వారి కుటుంబాలతో మాకు ఉన్న అనుబంధం ఎప్పటికీ విడదీయ లేనిదని రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా అన్నారు రఘుదేవపురం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్మికులతో తమ కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉన్నదని తన తండ్రి జక్కంపూడి రామ్మోహనరావు రాజకీయ ప్రస్థానం ప్రారంభం ఎదుగుదలలో కార్మికుల భాగం చాలా ప్రధానమైనదని అన్నారు. కార్మికులకు ఏ అవసరం గాని కష్టంగానీ వచ్చిన తాము తమ కుటుంబం ముందుంటామని భవన నిర్మాణ కార్మికులకు 2019 ఎన్నికలకు ముందు తల్లి జక్కంపూడి విజయలక్ష్మి ఇచ్చిన వాగ్దానం మేరకు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని అలాగే ఈ భవనానికి మంజూరు చేసిన నిధులతో పాటు మరిన్ని నిధులు అవసరమైతే వెచ్చిస్తామని అన్నారు. కార్మికులు భవన నిర్మాణంలో పాల్గొని పనులు వేగంగా పూర్తయ్యేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. చీపురుపల్లి అచ్చియ్యపాలెం పంచాయతీలో గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతూన్న పథకాలు వివరిస్తూ ఈ గ్రామాల్లో గడపగడపకూ కార్యక్రమం ప్రభుత్వం దాదాపుగా పూర్తయిందని ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. రెండు గ్రామాలకు కలిపి సుమారు 30 లక్షల రూపాయలు ఏమిటో గ్రామంలో సమస్యలు



పరిష్కరిస్తున్నామని చీపురుపల్లి గ్రామంలో త్రాగునీరు సౌకర్యాన్ని మెరుగుపరచడం కోసం 45 లక్షల రూపాయలు వ్యయ్యం తో నేలకోట గ్రామం నుంచి పైప్ లైన్ వేసే కార్యక్రమాన్ని చేపట్టామని గడపగడపకి మన ప్రభుత్వం ద్వారా ప్రతి సమస్యని పరిష్కరిస్తామని అన్నారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన కోటేశ్వరరావు గ్రామానికి ఊరికి ఉపయోగపడాలి అనుకోవడం చాలా అభినందనీయమని అలాగే ఆయన చేపట్టిన స్మశానవాటిక , చెరువు అభివృద్ధి వంటి కార్యక్రమాలు గ్రామానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోస్న, జెడ్పీ టీసీ సుజిరాజు, చంద్రలీల, గెద్దాడ శ్రీమూర్తులు, మండల కన్వీనర్ గంటా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ప్రైవేటు ట్రావెల్స్ బస్సుకు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి బస్సు దగ్ధమైంది ఉప్పలగుప్తం చెందిన ఎస్సార్ ట్రావెల్స్ బస్సు పిఠాపురంలో ప్రయాణికులను దింపి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తిరిగి వస్తుండగా అనాతవరం వచ్చేసరికి షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సు ఇంజన్ భాగంలో మంటలు చెలరేగాయి ప్రమాదాన్ని గమనించిన బస్సు డ్రైవర్ అనసూరి లోవ కుమార్ బస్సులో నుండి కిందకు దూకేశాడు ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమైంది అగ్నిమాపక అధికారి కేవీఎం కొండబాబు ఆధ్వర్యంలో మంటలు అదుపు చేశారు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు



## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు

**ముమ్మిడివరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**

ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి నిష్పక్షపాతంగా నిజాయితీగా అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ పేర్కొన్నారు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ రాయుడు వారి పాలెం సచివాలయ పరిధిలో 14 15 వార్డులో క్రాప చింతలపూడి రాయుడు వారి పాలెం లో ఇంటింటికి వెళ్లి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు సంక్షేమ పథకాలు పెండింగ్ లో ఉంటే వెంటనే లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సక్రమంగా అందించవలసిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు ఆయన వెంట చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ వైస్ చైర్మన్ వేటుకూరు బోసురాజు పెయ్యల చిట్టిబాబు పెనుమత్స చిట్టిరాజు కాశి బాలమునికుమారి బొంతు బుజ్జిబాబు సరిపెల్ల రామకృష్ణంరాజు సలాది రామచంద్రరావు రామా యణం రాంబాబు లతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## చంద్రబాబు తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**అల్లవరం, పిబ్రవరి 04, ప్రభాతవార్త:**

అధోగతి పాలవుతున్న రాష్ట్రం మరలా బాగుపడాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అమలాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం కోడూరుపాడు గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు అధ్యక్షతన అల్లవరం మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో అయితాబత్తుల ఆనందరావు, అమలాపురం టీడీపీ పార్లమెంట్ ఇంచార్జ్ గంటి హరీష్ బాలయోగి పాల్గొని ఇంటింటికీ తిరిగి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీని రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, రాష్ట్రం బాగుపడాలంటే మళ్ళీ చంద్రబాబు ను ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి చంద్రమౌళి, చిల్లా జగదీశ్వరి, వేగిరాజు వెంకటరాజు, కడలి వెంకటేశ్వరరావు, చింతా శ్రీనివాస్ , గోసంగి స్టాలిన్ బాబు కోపనాతి తాతాజీ, రాయుడు రాంబాబు, పోతుల నాగరాజు, తోట నరసింహారావు, పొలమూరి ధర్మపాల్, గొలకోటి చిన్న, పోతుల సుభాష్ చంద్రబోస్, యాళ్ల కాసుబాబు, ముత్యాల బాబీ, పరసా కిరణ్ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

**కాట్రేనికోన ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** నాన్ డ్యూటీ పెయిడ్ మద్యాన్ని కాట్రేనికోన పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పల్లం గ్రామానికి చెందిన కాటం స్వామి అనే వ్యక్తి నుండి 162 సీసాలను స్వాధీనం చేసుకునే కేసు నమోదు చేశారు.



## 11వ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి

**రౌతులపూడి, ఫిబ్రవరి 4( ప్రభాతవార్త )**

ఈనెల 15 నుండి 20 వరకు బీహార్ రాష్ట్రం పాట్నాలో జరిగే సిపిఐ ఎంఎల్ లిబరేషన్ 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కమిటీ సభ్యులు సామిరెడ్డి నారాయణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం పై శనివారం బైకులతో ప్రసార ర్యాలీ నిర్వహించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించండి, భారతదేశాన్ని కాపాడండి అనే నినాదంతో 15న పాట్నాలో భారీ బహిరంగ సభ జరుగుతుందన్నారు. కేంద్ర బడ్జెట్ వ్యవసాయ కూలీల నడ్డి విరిసింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ జనార్ధన్, పేరూరి లక్ష్మి, ఆవాల నారాయణమూర్తి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించడంలో విఫలం

### గంటి హరీష్ బాలయోగి విమర్శ



**అల్లవరం, పిబ్రవరి 04, ప్రభాతవార్త:**

గురుకుల పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం హామీలే తప్ప ఆచరణలో పెట్టడం లేదని అమలాపురం పార్లమెంటు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి విమర్శించారు. డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం గోడి గురుకుల పాఠశాల వసతిగృహాలను అమలాపురం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ అయితాబత్తుల ఆనందరావుతో కలిసి ఆయన సందర్శించారు. స్కూల్ ఆవరణలో పేరుకుపోయిన చెత్త, మురుగునీరు కంపు కొడుతున్న మరుగుదొడ్లు కనిపించడంతో బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదువుకునే ఈ స్కూలులో ప్రభుత్వం కనీస సదుపాయాలు కల్పించలేక పోతుంది అంటూ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలను దశ మార్చేస్తా అన్నట్టుగా ఢాంబికాలు పలికి ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారని, సాక్షాత్తు మంత్రి హామీకి సైతం దిక్కులేని పరిస్థితి కనిపిస్తోందని విద్యార్థుల వెతలు మాత్రం తీరడం లేదని హరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాది క్రితం గురుకులాలలో విద్యార్థులు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిసి గురుకులాలను సందర్శించి విద్యార్థుల తరుపున పోరాటం చేశామని గుర్తుచేశారు. సరైన పౌష్టికాహారం,త్రాగునీరు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్తున్నారన్నారు. స్థానిక మంత్రి గురుకులాలను పరిశీలించి కోటి రూపాయలతో అభివృద్ధి చేస్తామని అన్నారని కాని నేటికి కూడా విద్యార్థులు అవే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారిందని హరీష్ తెలిపారు. ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపినందుకు గురుకులాలకు వున్న కోనసీమ అభివృద్ధి ప్రధాత,అజాతశత్రువు బాలయోగి పేరు మార్చేశారని, అంబేద్కర్ పేరు పెట్టి సమస్యల పరిష్కారాన్ని విస్మరిస్తున్నారని అంబేద్కర్ కి మీరు ఇచ్చే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. అవసరమైతే గోడి గురుకులాల వద్ద నిరసన దీక్ష చేసేందుకు కూడా సిద్దమేనని హరీష్ తెలిపారు. గోడి ఉపసర్పంచ్, మండల టిడిపి అధ్యక్షుడు దెందుకూరి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ నాడు నేడు పేరుతో పదిమంది పిల్లలు ఉన్న స్కూల్ కు లక్షల రూపాయలు వెచ్చిస్తున్నారని పేద వర్గాల పిల్లలు చదువుకునే గురుకుల పాఠశాల పై నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మాగ్రామం లో ఉన్న స్కూల్ గనుక ఆర్థికంగా కొంత డబ్బులు ఖర్చు పెట్టి కొన్ని సమస్యలు పరిష్కరించామని, అయితే మమ్మల్ని రానివ్వకుండా చేశారన్నారు. గతంలో మీరు చేస్తారా మేమే చేయమా అని అడగడం జరిగిందని, ఇప్పుడు కూడా ఇదే అడుగుతున్నామని మీరు చేస్తారా.. లేదా మమ్మల్ని చేయమంటారా అని సత్యనారాయణ రాజు అన్నారు. స్కూల్ విద్యాకమిటీ చైర్మన్ కోటా హనుమంతరావు మాట్లాడుతూ సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి అనేక సార్లు గురుకుల పాఠశాలల సమస్యల పై ఫోన్ ద్వారా తెలిపామని అయినా కనీసం స్పందించడం లేదని అన్నారు. వెంటనే గురుకుల పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదేశ్వరి, వేగిరాజు వెంకటరాజు, కొపనాతి తాతాజీ, పోతుల సుభాష్ చంద్రబోస్, యాళ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.



## అదాని గ్రూపు నష్టాలపై సుప్రీం జడ్జి విచారణ జరపాలి... డిసిసి

**అమలాపురం, పిబ్రవరి 4, ప్రభాతవార్త**

అదాని గూ)ప్ నష్టాల బాటలో పట్టిన వ్యవహారం పై ఈనెల ఆరో తేదీన కాంగ్రెస్ పార్టీ జిల్లా కేంద్రం అమలాపురం లో డా బిఆర్ అంబెద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆందోళన తలపెట్టినట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కామన ప్రభాకర్ ర్రావు తెలిపారు. అదాని నష్టాలపై పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో చర్చ నీయాంశ మైందని అదాని గూ)ప్ పై దర్యాప్తు చేయాలని కాంగె)స్ పార్టీ మరియు విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపిచాలని కాంగె)స్ పార్టీ కోరుతుందని ఈ నేపథ్యంలో అమలాపురం పట్టణం కొంకాపల్లిలో ఉన్న ఎల్ఐసి ఆఫీసు వద్ద 6వతేద సోమవారం ధర్నా, నిరసన జరుగుతుందని పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఇన్ చార్జ్ అయితాబత్తుల సుభాషిణి తెలియజేసారు. కోనసీమ జిల్లా కాంగె)స్ నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని తెలియజేసారు. ఈ సమావేసంలో పిసిసి డిలిగేట్ మాచవరపు శీ)మన్ నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు సుగ్గు ప)సాద్, అయితాబత్తుల కుమార్ సింగ్, మగ్గం రాజు, రాంబాబు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కరువైపోయింది...

**మలికిపురం జనవరి 3 ప్రభాత వార్త :**

వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కరువై పోయిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. పడమటిపాలెం గ్రామంలో గ్రామశేఖ అధ్యక్షులు అడ్డాల కాశీ ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ కార్యమానికి ముఖ్య అతిథిగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, పరిశీలకులుగా చిటికెల రామ్మోహనరావు లు పాల్గొని అయిదు వందల గృహాలను సందర్శించి ప్రజాభిప్రాయాన్ని సేకరించినారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు స్వాతంత్రం లేదని, కనీసం ప్రజల మనోభావాలను వ్యక్తపరచే స్వేచ్చ లేదని అన్నారు. ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇటువంటి దుర్మార్గపు ప్రభుత్వం స్వతంత్ర భారతదేశం ఎన్నడూ చూడలేదని . రాష్ట్ర ప్రజలంతా ఈ దుర్మార్గుడికి ఓటు వేసి ఖర్మ అనుభవిస్తున్నాం అంటున్నారని మాజీమంత్రి గొల్లపల్లి అన్నారు.



ఈ కార్యక్రమంలో అంబటి లక్ష్మీనారాయణ, మంద బాబురావు, మంద సత్యనారాయణ, తాడి అబ్బులు, తాడి మురళీధర్, ఆకుల బుజ్జి, పెద్దిరెడ్డి నర్సింహారావు, అడ్డాల మూలాస్వామి నాయుడు, ముత్యాల నాగబాబు, అడబాల వెంకటేశ్వరరావు, అడబాల తమ్ముడు శ్రీను, అప్పన సత్తిబాబు, యడ్ల బాబులు, అడ్డాల ప్రసాద్, అడ్డాల నానాజీ, అంబటి వేణుగోపాల్, అంబటి భద్రం, అంబటి నాని, అంబటి మహాలక్ష్మి ప్రసాద్, రుద్రరాజు బంగార్రాజు, గాడి సీతారాముడు, కొల్లు వెంకటేశ్వరావు, మన్నే కొండలరావు, దొంగ రమేష్, చెల్లుబోయిన నర్సింహమూర్తి, కొల్లు ఎడుకొండలు, తాడి పండు తదితరులు

## లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడం పిరికిబంధ చర్య

**మలికిపురం.ఫిబ్రవరి 04, ప్రభాత వార్త :** లోకేష్ యువ గళం పాదయాత్ర ను అడ్డుకోవడం పిరికిబంధ చర్య అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. పడమటిపాలెం గ్రామంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర కు రోజు రోజు కి పెరుగుతున్న ఆదరణ ను చూసి భరించలేక వైస్సార్సీపీ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందన్నారు. నిన్నటి రోజు తో వంద కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి కావడంతో తట్టుకోలేని వైస్సార్సీపీ ప్రభుత్వం విద్యుత్ ను నిలిపివేసి సమావేశ ప్రసంగానికి అంతరాయం కల్పించడం, మూడు ప్రచార వాహనాలకు పర్మిషన్లు ఉన్నప్పటికీ దౌర్జన్యంగా సీజ్ చేయటం, తద్వారా పాదయాత్రలో అలజడి తీసుకొచ్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పై అనేక సెక్షన్లు వేసి తప్పుడు కేసులు పెట్టడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర కు తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా సహకరించిందని, పూర్తి స్వేచ్ఛాయుతంగా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర ను పూర్తి చేసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అడబాల యుగంధర్, రాపాక నవరత్నం, గొణిపాటి రాజు, చాగంటి స్వామి,బందెల పద్మ, మోకా పార్వతి, పిండి సత్యనారాయణ, పితాని సూరిబాబు, బొక్కా గోవింద్, రాపాక ఆనంద కుమార్, అడ్డాల కాశీ, అంబటి లక్ష్మీనారాయణ, ఆచంట మాణిక్యం, మంద బాబురావు, మంద సత్యనారాయణ, తాడి అబ్బులు, తాడి మురళీధర్, ఆకుల బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా భారీ ర్యాలీ...




**రాజానగరం ఫిబ్రవరి 4 (ప్రభాత వార్త)** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని గైట్ స్కూల్ అఫ్ ఫార్మసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు లెనోరా దంత కళాశాల ఫార్మసీ చైర్ పర్సన్ కె.నాగమణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీని గైట్ స్కూల్ అఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ యం.డి. ధనరజు జండా ఊపి ప్రారంభించారు ఈ ర్యాలీ రాజనగరం ఆటో స్టాండ్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు మానవహారంగా ఏర్పడి క్యాన్సర్ మరియు నివారణ సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రవికుమార్ మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రజలందరూ క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి అని ప్రస్తుతం ఆధునిక వైద్యం అందుబాటులో ఉన్నది అని ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్ ను జయించవచ్చని ఆయన తెలియజేశారు క్యాన్సర్ ప్రేరేపించే కారకాలను గుర్తించి వాటిని టార్గెట్ చేస్తే డిజైనర్ డ్రగ్స్ తయారు చేస్తున్నారు అని ఆయన తెలియజేశారు క్యాన్సర్ కు ప్రస్తుతం మందులు ఉన్నాయని ఆయన తెలియజేశారు ఎవరు భయపడినవసరం లేదని ముందుగా క్యాన్సర్ సంబంధించిన టెస్టు చేయించుకోవాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా.నాగార్జున రెడ్డి, ప్రిన్సిపాల్ డా. విశ్వ ప్రకాష్, శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ షేక్ మీరా, ఏఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు



## భక్తి భావంతో నర్సన్న గ్రామోత్సవం

**సఖినేటిపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తిరు కళ్యాణోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం నుండి స్వామివారికి సుప్రభాత సేవ, ఆర్జిత అభిషేకములు, సుదర్శన హెూమం జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం నాలుగు గంటలకు రాజాధిరాజవాహనంపై స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం రాత్రి 7 గంటలకు స్వామి వారికి దూప సేవ కార్యక్రమం జరిగింది.

రాత్రి 7.30 గంటలకు అశ్వవాహనంపై స్వామి వారు ఉభయ దేవేరులతో పుర వీధుల్లో ఊరేగుతూ జగత్పాలకుడిగా భక్తులకు కనువిందు చేశారు.అనంతరం 16 కాళ్ల మండపం వద్ద చోరసంవాధం జరిగింది.రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఏసీ వి సత్యనారాయణ, ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కలిదిండి గోపాల రాజా బహదూర్,ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి శ్రీనివాస్ కిరణ్, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

### అంతర్వేదిలో నేడు ఉదయం సుప్రభాత సేవ

**ఆర్జిత అభిషేకములు**

**తిరువారాధన**

**బాల భోగం**

**సుదర్శన హెూమం**

**ఉదయం 8 గంటలకు గరుడ పుష్పక వాహనంపై గ్రామోత్సవం**

**చక్రవారీ సముద్ర స్నానం, అవభృధోత్సవం**

**రాత్రి ధ్వజ అవరోహణ**

**రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు**

## దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

కాట్రేనికోన ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :చెయ్యేరు అగ్రహారం నికి చెందిన చిక్కం ద్రాక్షారామ భీమేశ్వరరావు కు చెందిన చెరువుల వద్ద కాపలాదారుగా ఉన్న దార్ల హరి వెంకటరమణ తాను లేని సమయంలో చెరువులకు వాడే 12 వేల రూపాయలు విలువచేసే మందులు మినరల్స్ దొంగిలించి సొమ్ములు చేసుకున్నాడని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాట్రేనికోన పోలీసులు కేసు నమోదు చేసి ముమ్మిడివరం కోర్టులో హాజరు పరిచారు మెజిస్ట్రేట్ 14 రోజులు రిమాండ్ విధించారు నిందితుడు వెంకటరమణ పై హత్యాయత్నం దొంగతనం కేసులు గతంలో కూడా ఉన్నాయని ఎస్సై టి శ్రీనివాస్ తెలిపారు

## ఎలక్ట్రికల్ మోటార్ వాహనాల ప్రధాన కార్యాలయం ప్రారంభం

**రావులపాలెం, ఫిబ్రవరి 04 ( ప్రభాతవార్త)**



జయశ్రీ గ్రూప్ ఎలక్ట్రికల్ మోటార్ వెహికల్స్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యాలయాన్ని శనివారం రావులపాలెంలో ప్రారంభించారు. స్థానిక ఊబలంక రోడ్డులో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని విశాఖ శ్రీ శారదా పీఠం జగద్గురు స్వరూపానందేంద్ర స్వామీజీ శిష్యులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామీజీ ప్రారంభించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గోగ్రీన్ విధానానికి సహకారం అందించేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేసామని, తమ సంస్థ నుంచి ఎలక్ట్రికల్ మోటార్ వాహనాల అమ్మకాలు విస్తరించేందుకు 639 షోరూంలను, 3569 ఛార్జింగ్ స్టేషన్లను త్వరలోనే ప్రారంభిస్తామని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో పర్యావరణ హితమైన ఎలక్ట్రికల్ మోటార్ వాహనాల హవా నడుస్తుందని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పి. గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, రుడా ఛైర్మన్ మేడపాటి షర్మిలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**అంబాజీపేట, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త**

అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. నియోజకవర్గంలో గడపగడపకు-మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి 150 రోజులు పూర్తికావడంతో మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయం-1 లో శనివారం ఈ కార్యక్ర మాన్ని అట్టహాసంగా నిర్వహించారు. తుడుత స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు అందించారు. అనంతరం మెయిన్ రోడ్ మీదుగా బండారు వారి వీధి, వీరభద్ర టాకీస్ వీధులతో పాటు స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో ఇంటింటికి, షాపుల వద్దకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అం దించిన వివరాలతో కూడిన కర పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన తీన్మార్ డప్పుల వాయిద్యం ఆకట్టుకుంది. అనంతరం నాలుగు రోడ్ల సెంటర్లో బాణాసంచాను కలిసి వేడుకను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, ఏఎంసీ చైర్మన్ వేటుకూరి వెంకటరాజు వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీల అధ్యక్షులు కొర్లపాటి కోటబాబు, మట్టపర్తి కొండబాబు, ఎంపిటిసిలు కుసుమ వెంకటేష్, బుడితి సత్యనారాయణమ్మ, టీటీడీ వేద ప్రచార పరిషత్ సభ్యులు పీకే రావు, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పేరి శ్రీను, జె సి ఎస్ కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, వైసీపీ మండల శాఖ అధ్యక్షులు వాసంశెట్టి చిన బాబు, నాయకులు సూదాబత్తుల రాము, తోలేటి బంగారు నాయుడు, మైలా ఆనంద రావు, కుసుమ వరలక్ష్మి,మట్టా వెంకటేశ్వ రరావు, ఉందుర్తి నాగబాబు, వాకపల్లి శ్రీను, బొర్రా రమేష్, గంటి శ్రీరామ్మూర్తి, కుసుమ శ్రీను మట్టపర్తి యజ్ఞశ్రీ, రాయుడు కృష్ణ మహేష్





## దొరబాబును పరామర్శించిన మంత్రి విశ్వరూప్

**అల్లవరం, పిబ్రవరి 04, ప్రభాతవార్త:**

రాష్ట్ర బిజెపి నాయకులు, పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ యాళ్ల దొరబాబు ఇటీవల అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆయనను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పరామర్శించారు. అల్లవరం మండలం బెండమూర్లంక గ్రామంలోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న దొరబాబు ని విశ్వరూప్ పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ, అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషారావు, అల్లవరం వైసీపీ మండల అధ్యక్షుడు కొనుకు బాపూజీ, గొల్లిముక్కల వాసు రాజు, బొమ్మి ఇజ్రాయేల్, చింతా రామకృష్ణ, బిజెపి నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## గ్రామాభివృద్ధికి సహకరించాలని వినతి

**అల్లవరం, పిబ్రవరి 04, ప్రభాతవార్త:**

అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల ఓఎన్జీసీ ఆన్ షోర్ టర్మినల్ వద్దకు విచ్చేసినటువంటి రాజమండ్రి ఓఎన్జీసీ ఈడి అమిత్ నారాయణను ఆ గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి బోడసకుర్రు గ్రామాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓఎన్జీసీ కార్యకలాపాలు సాగిస్తున్న తమ గ్రామంలో ఎన్నో సమస్యలు పరిష్కృతంగా ఉన్నాయని సీఎస్సార్ నిధులు కేటాయింపు ద్వారా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఈడీ ను సర్పంచ్ కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను ఈడి అమిత్ నారాయణకు వివరించి ఓఎన్జీసీ సంస్థ నిర్వహించే పలు సేవా కార్యక్రమాలు మా గ్రామంలో కూడా నిర్వహించాలని వారిని కోరారు.

## చెట్లు నరికివేతకు ఏ అధికారి నుండి అనుమతులు పొందారు

**రౌతులపూడి, ఫిబ్రవరి 4( ప్రభాతవార్త )**

పాఠశాల అభివృద్ధి కోసం చెట్లు తొలగించామని చైర్మన్ చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని బలరామపురం గ్రామస్తులు శనివారం ప్రకటనలో తెలిపారు. చెట్లు నరికివేతకు ఏ అధికారి నుండి అనుమతులు పొందారో వెల్లడించాలన్నారు. నాడు నేడు పనులకు అడ్డంకిగా లేని చెట్లు తొలగించడం ఏమిటని వారు ప్రశ్నించారు. రోజుకొక మాట మాట్లాడటం పాఠశాల చైర్మన్కు తగదు అన్నారు. అధికారులు విచారిస్తే వాస్తవాలు వెల్లడవుతాయన్నారు. చెట్లు నరికించేసి సొమ్ములు చేసుకోవడం వాస్తవమా? కాదా? ఆ సొమ్ములు ఎవరు జేబులో వేసుకున్నా రో అందరికీ తెలిసిందేనని వారన్నారు. ఓర్వలేక టిడిపి నాయకుడు ప్రసారం చేయడం వాస్తవం కాదన్నారు. అసలు వాస్తవాలను హెచ్ఎం, చైర్మన్ ముందే చెప్పారన్నారు. చెట్లు నరికివేత పై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నట్లు చైర్మన్ సంతకం చేసిన లేఖ ఉందని గ్రామస్తులు పేర్కొన్నారు.

## చంద్రన్న బీమాతో టిడిపి ప్రభుత్వం ఆదుకునేది

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త)** : గత టిడిపి ప్రభుత్వం ఆపదలో ఉన్న వారిని చంద్రన్న బీమా తో ఆదుకునేదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ అన్నారు. మండలంలోని కొమరగిరిలో ఇటీవల ఒకే కుటుంబంలో మృతి చెందిన బత్తిన పాప, సత్యనారాయణల కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ. 5లక్షలు, సహజ మరణం పొందిన వారికి రూ 2లక్షల అందించే వారమన్నారు. ఈ విధంగా అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరేది..దీంతో మృతి చెందిన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉండేది. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చి మూడున్నర ఏళ్లు దాటిన వైయస్సార్ బీమా అమలు చేయడం లేదని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలకు అందించే 28 పథకాలను రద్దు చేసి తీరని అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి, మాజీ జెడ్పిటిసి బత్తుల చైతన్య రాజేష్, రాయుడు శ్రీరాములు, వెదురుపాక సుబ్రహ్మణ్యం, రాయుడు రామకృష్ణ పాల్గొన్నారు.



# కేన్సర్ బాధితులకు సూర్య గ్లోబల్ 'అభయహస్తం'

### డాక్టర్ వీర్రాజును సత్కరించిన ఎమ్మెల్యే కన్నబాబు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 4(ప్రభాత వార్త):**ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా శనివారం సూర్య గ్లోబల్ హాస్పిటల్ లో కేన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పాల్గొన్నారు. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న మహమ్మారి కేన్సర్ సంబంధిత వ్యాధి బాధితులకు సూర్య గ్లోబల్ ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకం పేరిట పేద ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందిస్తున్న హాస్పిటల్ అధినేత ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ వీర్రాజు ను ఎమ్మెల్యే కన్నబాబు దుస్సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ అభయహస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక శాతం కేన్సర్ బారిన పడినవారు ఉన్నారని వీరందరూ వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ఉండి మృత్యువాత పడుతున్నారని అటువంటి అభాగ్యులకు అత్యాధునిక వైద్య పరికరాలతో కేన్సర్ వ్యాధికి 24/7 ఉచితంగా చికిత్స అందజేస్తున్న సర్జికల్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ ప్రత్యేక వైద్యులకు వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే కన్నబాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ అధినేత డాక్టర్ వీర్రాజు మాట్లాడుతూ క్యాన్సర్ బారి నుండి సమాజాన్ని కాపాడటమే ప్రధాన ఉద్దేశ్యంగా సూర్య గ్లోబల్ హాస్పిటల్ నందు అభయ హస్తం పథకాన్ని ఒక సవాలుగా తీసుకొని వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.



ఆర్థికంగా వెనుకబడిన వారందరూ ఈ పథకానికి అర్హులుగా పరిగణిస్తామని క్యాన్సర్ వ్యాధి సోకి సరైన చికిత్స లేక వైద్యం అందక మృత్యువాత పడుతున్నారని అటువంటి వారికి అభయ హస్తం పథకం లో పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపిశెట్టి పద్మజా బాబ్జి, రాజా, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోరాటాలతోనే హక్కుల సాధన



**మలికిపురం,ఫిబ్రవరి4,ప్రభాత వార్త:**

దివ్యాంగులు తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం చేయాలని జనసేన పార్టీ నాయకులు, చింతలమోరి సర్పంచ్ డాక్టర్ రాపాక రమేష్ బాబు అన్నారు. రాజోలు నియోజకవర్గం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సమావేశం చింతలమోరి గ్రామంలో మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాపాక రమేష్ బాబు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు సాధించుకున్న హక్కులు కోసం పోరాటాలు చేయడం దురదృష్టకరమన్నారు. దివ్యాంగులకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరని, వారి పట్ల ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. దివ్యాంగుల చట్టం2016ను అమలు చేసి వారిని అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాలను కోరారు. ఈ సమావేశంలో గ్రామ ఉపసర్పంచ్ పాల గంగాధర్ రావు, ఎంపీటీసీ సభ్యులు తోట రాజేష్, చింతలమోరి ఏడు గ్రూపుల సంఘాల నాయకుడు చెవ్వకుల కృష్ణారావు, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పితాని ఏసుబాబు, సలాది మూర్తి, చవ్వకుల తాతారావు, నల్లి సుధాకర్, దొడ్డ కృష్ణ, బొమ్మిడి నరసింహస్వామి, సరేళ్ళ జ్యోతి, ఆచంట బేబీ, భయ్యా వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో దివ్యాంగులకురాజకీయ రిజర్వేషన్ కల్పించాలని, బ్యాక్ లాక్ పోస్టులను భర్తీ చేయాలని, గ్రామాల్లో దివ్యాంగుల డ్వాక్రా సంఘాలు ఏర్పాటు మరియు దివ్యాంగుల మండల సమైక్య ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు.

### రంగ రంగ వైభవంగా శ్రీ శ్రీ శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం దూసరపాము గ్రామపంచాయతీ సుబ్బంపాడు గ్రామంలో శనివారం శ్రీశ్రీశ్రీ సీతారాముల విగ్రహప్రతిష్ట కార్యక్రమం రంగ రంగ వైభవంగా జరిగింది. వేద పండితులు పుల్లాభట్ల ఆంజనేయశర్మ (అంజిబాబు) ఆధ్వర్యంలో పండితులు దూసరపాము సర్పంచ్ చీడి శివ, నూకరత్నం దంపతులతో పూజలను చేయించారు. మండప పూజ, గర్తన్యాసం , కళాహోమం, ప్రతిష్ట, కుంభవృష్టి, దేనుదర్శనం, శాంతి కళ్యాణం, నీరాజనం మంత్ర పుష్పములు, పూర్ణాహుతి పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. రామనామస్మరణతో ఆలయం మారుమోగింది. అనంతరం సీతారామ ఆలయకమిటీ పర్యవేక్షణలో అన్నదానం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, నూకరత్నం దంపతులు, ఉప సర్పంచ్ అధికారి సత్యనారాయణ, దూసరపాము యంపిటిసి నల్లా సత్యనారాయణ, పంచాయతీ వైసిపి ఇంచార్జ్ మంతెన ముసలయ్య, వైసీపీ పార్టీ ప్రెసిడెంట్ కనిగిరి రాజబాబు సచివాలయ కన్వీనర్ కలవలపల్లి రాంబాబు, వార్డ్ మెంబర్ తోలాటి నాగేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ కనిగిరి వీరబాబు, వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్లను కాపాడుకుందాం... లోపాలను అరికడదాం : సర్పంచ్ జయసావిత్రి

**అయినవిల్లి, ఫిబ్రవరి 4 ( ప్రభాత వార్త ) :**

సర్వేంద్రియానం నయనం ప్రదానం ' అనేది నానుడి. మానవ శరీరంలో అతిసున్నితమైన అవయవం కండ్లని , వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామ సర్పంచ్ వార జయసావిత్రి లక్ష్మీ నరసింహరామ్ అన్నారు.ఎల్ సి ఎం ఐకేర్ అమలాపురం వారి సౌజన్యంతో శనివారం తొత్తరమూడి గ్రామంలో సర్పంచ్ జయసావిత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ జయసావిత్రి మాట్లాడుతూ కళ్లు బాగుంటేనే ప్రపంచాన్ని చూడగలమని , అందాలను వీక్షించగలమని అన్నారు. లేకపోతే అంతా చీకటిమయమేనని తెలిపారు. పుట్టినప్పటి నుంచి కనుమరుగయ్యే వరకు కండ్లను భద్రంగా చూసుకోవాలిని సూచించారు. కంటి వైద్యులు పి.నగేష్ మాట్లాడుతూ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించిన రోగులకు నెల రోజుల పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మద్దాల సుబ్బారావు , పంచాయతీ కార్యదర్శి గరిమెళ్ళ రవి , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యర్ధన...కొండ

కోనసీమ యువ రైల్వే సాధన సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ మేచింగ్ నిధుల కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ మోహన రెడ్డికి వినూత్నంగా మావయ్య మా కోనసీమ రైలు కి నిధులు ఇవ్వి మావయ్య అని విద్యార్థుల చేత అభ్యర్దన గా లేఖలు రాయిస్తూన్నా మని కోనసీమ యువ రైల్వే సాధన సమితి అధ్యక్షుడు యల్లమిల్లి ఆజాద్ నాగ సుధా కొండ తెలిపారు. డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నలుమూలల నుండి పోస్ట్ కార్డు లు ముఖ్య మంత్రి కి చేరవేస్తామని సమితి సభ్యులు తెలిపారు. సర్ సి వి రామన్ పబ్లిక్ స్కూల్ నుండి ఉద్యమం ప్రారంభం చేసి నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమానికి తొలుత సహకరించిన సర్ సి వి రామన్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ రవణం వేణు గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మద్దింశెట్టి ప్రసాద్,కరాటం ప్రవీణ్, కొత్తపల్లి వంశీ,కాసిన పణింద్ర తదితరులు పాల్గొన్నారు

# గెలుపు ఓటములను సహజమే

**అంబాజీపేట, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త..**

క్రీడల్లో గెలుపోటములు సహజమేనని, ప్రతీ విద్యార్థి చిన్నతనం నుండి క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసికో ల్లాసం కలుగుతుందని అంబాజీపేట ఎస్సై ఎ.చైతన్యకుమార్ అన్నారు. మండలంలోని ఇరుసుమండ సెయింట్ జోసఫ్ స్కూల్ లో యానివల్ స్పోర్ట్స్ మీట్ ను శనివారం నిర్వహించారు. ప్రధానోపాధ్యా యురాలు సిస్టర్ సునీమోల్ ఎస్.జె. ఆధ్వర్యంలో విద్యార్థులకు 200, 800 మీటర్ల రన్నింగ్, షాట్ ఫుట్, లాంగ్ జంప్, డిస్క్ త్రో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికుర్రు గ్రామ సర్పంచి జల్లి బాలరాజు, కరస్పాండెంట్ సిస్టర్ రెనీ, సిస్టర్ జూలిట్, సిస్టర్ అన్ని అబ్రహాం, బెస్సా, ఉపాధ్యాయులు జె.శాంతి రాజు, ఆర్ఎంసి చర్చి రెవరెండ్ ఫాదర్ వినయ్, చిన్నం బాలవిజయారావు, నాగాబత్తుల సత్యానందరావు, ఎ.భీమశంకరం, తదితరులు పాల్గొన్నారు.



## పెన్షనర్లంతా హెర్బ్ యాప్ లో ఈకేవైసీ అప్లోడు చేసుకోవాలి

**అమలాపురం,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**


డివిజనల్ సబ్ ట్రెజరీ పరిధిలో పెన్షనర్ల ఈకేవైసీ లు,జీవిత దృవపత్రాలు ఆమోదించడం జరుగుతుందని ఏ టి వో రంగారావు పేర్కొన్నారు. అమలాపురం పెన్షనర్స్ అసోషియేషన్ ప్రతినిధులు ఏటివోను తమ సమస్యలపై చర్చించారు. అసోషియేట్ అధ్యక్షులు యం సాయి వరప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి కెకెవి నాయుడు, ట్రెజరర్ జయంతి శర్మ ,ఉపాధ్యక్షులు యం అప్పారావు ఇందులో పాల్గొన్నారు.ఏటివో రంగారావు పెన్షనర్స్ కు సంబందించిన పలు అంశాలపై తెలియచేసారు.ఈకేవైసీ అందరు పెన్షనర్లు తప్పని సరిగా హెర్బ్ యాప్ లో అప్లోడ్ చేసుకోవాలని,ఇది ఖచ్చితంగా అవరమని మన ట్రెజరీ పరిధిలో కేవలం 820 మంది మాత్రమే ఇప్పటి వరకు అప్లోడ్ చేసారన్నారు. మిగిలిన అందరు సర్వీసు పెన్షనర్లు ,ఫేమలీ పెన్షనర్లు ఈకేవైసీ అప్లోడ్ చేసేలా పెన్షనర్స్ అసోషియేషన్ వారు అందరికి తెలియచేయాలని సూచించారు. పెన్షనర్స్ అసోషియేషన్ భవన్ ఎ.వి.ఆర్ నగర్ లో పెన్షనర్స్ కు యాన్యువల్ వెరిఫికేషన్ దృవపత్రాలను, ఈకేవైసీ అప్లోడ్ చేయడం మంచి శుభపరిణామమని, పెన్షనర్స్ అసోషియేషన్ కార్యవర్గానికి ఆయన అభినందనలు తెలియచేసారు.



## పౌర్ణమి స్నానాలకు ఏర్పాట్లు పూర్తి

**సఖినేటిపల్లి,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:**

అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక దివ్య కళ్యాణం లో భాగంగా అధిక ప్రాముఖ్యత కలిగిన పౌర్ణమి సముద్ర స్నానాలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు అమలాపురం ఆర్డీవో వసంత రాయుడు తెలిపారు. ఆదివారం సెలవు దినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని దానికి తగ్గ ఏర్పాట్లు చేసినట్లు కొత్తపేట డిఎస్పి కే వెంకటరమణ తెలిపారు. శనివారం అంతర్వేది సముద్ర తీరంలో సముద్ర స్నానాలు జరిగే ప్రాంతంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ తో కలిసి ఆర్డిఓ వసంతరాయుడు, డి.ఎస్.పి వెంకటరమణ ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.డి ఎస్ పి వెంట సఖినేటిపల్లి ఎస్ ఐ అడపా ఫణి మోహన్ అన్నారు.



## జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ

**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి4 :** బలభద్రపురం గ్రామంలో సచివాలయం 2 నందు జగనన్న భూ హక్కు పత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బలభద్రపురం గ్రామ సర్పంచ్ శ్రీ బుంగ రామారావు , మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ శ్రీ నల్లమిల్లి వెంకటరెడ్డి ఎమ్ పి టి సి సభ్యులు.శ్రీమతి సబ్బెళ్ళ సుజాత .శ్రీ మేడపాటి ఆనందరెడ్డి శ్రీ చిన్నం వీర్రాఘవరెడ్డి సచివాలయ కన్వీనర్ శ్రీ రత్నారెడ్డి మరియు గ్రామ రైతులు మరియు బలభద్రపురం గ్రామ రెవిన్యూ అధికారి మాచవరపు శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## గడప గడపకు మన ఎమ్మెల్యే

**బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 4**

ఈ రోజు బిక్కవోలు మండలం పందలపాక లో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి గడప గడపకు కార్యక్రమం చేపట్టారు తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామంలో శాసనసభ్యులు సత్తి సూర్యనారాయణరెడ్డి గడప గడపకు కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు సీఎం జగన్మోహన్ రెడ్డి అంది స్తున్న సంక్షేమ పథకాలు గురించి అందరికి వివరించి ప్రజలందరికీ పద కాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.సమస్యల ను అడి గి పరిస్కార దిశ గా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు సత్తి హరిప్రసాద్ రెడ్డి,జడ్పిటిసి రొంగల పద్మావతి అప్పాజీ, ఎంపిటిసిలు కర్రి గీత సతీష్,మచ్చ పాప సచివాలయ కన్వీనర్ బొడ్డు ముత్యాల రావు, గండి వాసు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి మృతి

**మామిడికుదురు : ఫిబ్రవరి04 ప్రభాతవార్త**

మామిడికుదురు శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డుపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెదపట్నం గ్రామానికి చెందిన కత్తిమండ నితీష్(17) తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు నగరం ఎస్.ఐ. షేక్ జానీబాషా శనివారం తెలిపారు.మాకనపాలెం నుండి మామిడికుదురు వైపు హెండా యాక్టివా పై వస్తున్న నితీష్ ట్రాక్టర్ ను తప్పించి ఎదురుగా మరో యాక్టివా పై వస్తున్న ముగ్గురు యువకుల వాహనాన్ని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందని ఎస్.ఐ. తెలిపారు. తీవ్రంగా గాయపడిన నితీష్ ను నగరం లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అతడి పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి అమలాపురం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్.ఐ.తెలిపారు.మృతుని తండ్రి వెంకటేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నా మన్నారు. మృతుడు నితీష్ రాజోలు ప్రైవేట్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్ చదువుతున్నాడు.ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నితీష్ కుటుంబ సభ్యులు విలపిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది. విదేశాలలో ఉన్న నితీష్ తల్లి కొడుకు మరణ వార్త విని వెంటనే స్వగ్రామానికి బయలు దేరినట్టు సమాచారం.



## ఎంపీ వైద్యులింగం యానం పర్యటన

**యానాం ఫిబ్రవరి 4,ప్రభాత వార్త:**
యానాం నియోజకవర్గం యానాం మాజీ సీఎం ఎంపీ వైద్య లింగం సోమవారం యానంలో పర్యటించనున్నారని యానం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ దినేష్ మాట్లాడుతూ యానం సాయి స్పోర్ట్స్ లో విజేతలకు బహుమతి ప్రధానం చేయనున్నారని అలాగే యానం అభివృద్ధి కొరకు కొన్ని నిధులు కేటాయించడం జరిగిందని అలాగే మరికొన్ని అభివృద్ధి పనులు నిధులు కేటాయిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




## రూ.వెయ్యి పథకానికి మొదటి విడత 616 మంది ఎంపిక ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానాం ఫిబ్రవరి 4,ప్రభాత వార్త:**
యానాం నియోజకవర్గం యానాం లో దారిద్ర్యరేఖకు దిగువనున్న(బిపిఎల్) కుటుంబాల్లోని మహిళాయజమానికి ప్రతి నెలా రూ. వెయ్యి సహాయం అందించే పథకానికి 616 మంది మొదటివిడతగా ఎంపికయ్యారని శనివారం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎంపిక జాబితాను విడుదల చేసినట్లు తెలిపారు. కుటుంబంలో 53-55 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళ యజమానిగా ఉన్న వారికి మహిళా, శిశు అభివృద్ధి శాఖ ద్వారా ఎరుపురంగు రేషన్ కార్డుదారులకు ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన లబ్దిదారులకు సోమవారం నుంచి బ్యాంక్ ఖాతాల్లో సహాయం సొమ్ము జమ అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఎంపికలో ప్రాధాన్యత కల్పించినందుకుగాను ఎల్జీ తమిళసై సౌందరాజన్, సిఎం రంగసామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదానానికి పదివేల రూపాయలు విరాళం
జీయన్న ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమానికి పదివేల రూపాయలు విరాళం అందించారు. భవిష్యత్తు లో అన్నదాన కార్యక్రమానికి మరింత సహకారం అందిస్తానని నిర్వాహకులకు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పెందుర్తి పరామర్శ

**సీతానగరం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త**
మండలంలో ఇటీవల జరిగిన ఘర్షణలో రఘుదేవపురం గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావును మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ పరామర్శించారు. కోట శ్రీనివాసరావు బట్టల దుకాణం వద్ద శ్రీనివాసరావును పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. వివాదం ఎలా జరిగింది, గాయాలు ఎక్కడైనవి తెలుసుకున్నారు. ఈనెల ఒకటవ తేదీన రఘుదేవపురం గ్రామానికి చెందిన కోట శ్రీనివాసరావు, వంగలపూడి గ్రామానికి చెందిన కొత్తపల్లి వీరబాబులు నగదు విషయంలో పడిన గొడవపై పరస్పరం కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లి నాగచంద్రరావు, గద్దె సురేష్, సీహెచ్ పద్దరాజు, కొప్పాక రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## పర్పుల్ లేన్ శిక్షణలో ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థి ప్రతిభ



**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త):** పర్పుల్ లేన్ శిక్షణలో, ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో చదువుతున్నా మెకానికల్ విద్యార్థి హర్ష వర్ధన్ యెల్లో బ్లాక్స్ సాఫ్టేర్ సోల్యూషన్స్ కంపెనీకి ఎంపిక కావడం పట్ల వార వినోద్ హర్షం వ్యక్తం చేశారు. స్థానిక రమణయ్యపేట లోని పర్పుల్ లేన్ కార్యాలయంలో అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పర్పుల్ లేన్ ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ప్రతిభ కనబరిచిన విద్యార్థి హర్ష వర్ధన్ ను ఆదిత్య కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.ఏ.రమేష్ ఘనంగా సత్కారించి ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారా వినోద్ మాట్లాడుతూ ఎం.ఓ.యూ.లోభాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన హర్ష వర్ధన్ ఎంపికవడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. మెకానికల్ విభాగాధిపతి డా.సుబ్బా రావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి ఉత్తమ స్థాయికి తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్పుల్ లేన్ యాజమాన్య సిబ్బంది సంతోష్, మనోజ్, భవాని ప్రసాద్, వినోద్ వార, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తాళ్లూరు జీయన్న పురాతన ఆలయానికి పూర్వవైభవం తేవాలి

**జూన్ నేత తుమ్మలపల్లి రమేష్**

**గండేపల్లి ఫిబ్రవరి4 (ప్రభాతవార్త):**
పురాతన ప్రసిద్ధిగాంచిన తాళ్లూరు వెంకటేశ్వర స్వామి జీయన్న ఆలయానికి పూర్వవైభవం తీసుకురావాలని జననేత తుమ్మలపల్లి రమేష్ అన్నారు.శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో పురాతన శేష వాహనం, రథం, లక్ష్మీదేవి ఆలయలను పరిశీలించారు.శిధిలావస్థకు చేరుకోవడం పై ఆశ్చర్యం వ్యక్తం చేశారు.పురాతన దేవదేవునిగా ప్రసిద్ధిగాంచిన స్వామి వారి ఆలయం పరిస్థితి ఈ విధంగా ఉండడం దారుణమన్నారు. స్వామివారి పేరున వందల ఎకరాలు, బ్యాంకులలో డిపాజిట్లు ఉండి కూడా స్వామివారిని పట్టించుకునేవారు లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.వందల ఎకరాల నుంచి పన్నుల రూపేణా ఆదాయం, ఫిక్స్ డిపాజిట్లకు బ్యాంకులు ఇస్తున్న లక్షల్లో వడ్డీ వస్తున్నప్పటికీ స్వామివారికి కనీస సేవలు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా ఉందన్నారు. స్వామి వారికి తూతూ మంత్రపు సేవలు చేసి సొమ్ములు పక్కదారి పట్టిస్తున్నట్లుగా తెలుస్తుందన్నారు . పునర్నిర్మించిన ప్రధాన ఆలయం పదేళ్లకే బీటలు వారడం చూస్తుంటే పాలకులకు ఉన్న శ్రద్ధ ఏ పాటిదో అర్ధమవుతుందన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన తాళ్లూరు జీయ్యన్నకు ధూప దీప నైవేద్యాలు అందకపోవడం పట్ల భక్తులను ఆందోళనకు గురి చేస్తుంది. నేటి జగ్గంపేట నియోజకవర్గంన్ని గతంలో తాళ్లూరు జగ్గంపేట అని పిలిచే వారంటే ఆలయ ప్రాముఖ్యత ఇట్టే అర్థం చేసుకోవచ్చున్నారు. జీయన్న తిరునాళ్లకు రాష్ట్ర నలుమూలల నుంచి వేల సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకునే వారన్నారు.నేడు కనీస వసతులు లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. తిరునాళ్ల పురస్కరించుకొని గ్రామమంతా రథంపై ఊరేగే జియ్యన్న నేడు పల్లకిలోనే భక్తులకు దర్శనమిస్తుండడం అధికారుల నిర్లక్ష్యానికి మచ్చుతునకగా చెప్పవచ్చు .చరిత్ర కలిగిన రథం శిధిల స్థితికి చేరిన పునర్మించే బాధ్యత అధికారులు చేపట్టకపోవడం జీయన్న పై వారికున్న భక్తి ఏ పాటీదో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. జీయన్న జీవ సమాధి, గజేంద్ర పుష్కరిణి ప్రాశస్త్యం గల ఆలయాన్ని మరోసారి సందర్శించి అధికారుల నుంచి పూర్తి సమాచారం తెలుసుకుని ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.



**-ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి**

పురాతన చరిత్ర కలిగిన తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అలాగే, దాతలు ఆలయ వృద్ధికి సహకారం అందించేందుకు ముందుకు రావాలని రమేష్ కోరారు.

## నాణ్యతతో పేదల ఇళ్ళనిర్మాణాలు

**-ఏడీసీ నాగనరసింహారావు**

**-నాణ్యత నిర్ధారణ కేంద్రం ప్రారంభం**

**కాకినాడ సిటీ, ఫిబ్రవరి 4,(ప్రభాతవార్త)**
నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ళు పథకంలో జరిగే గృహనిర్మాణాలను పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పేర్కొన్నారు. సిటీ నియోజకవర్గ లబ్ధిదారులకు స్థలాలు కేటాయించిన కొమరగిరి లేఅవుట్‌ను శనివారం ఆయన సందర్శించారు. గృహనిర్మాణ, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, కార్పొరేషన్ అధికారులతో కలిసి లేఅవుట్‌లో జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన గృహనిర్మాణ సామాగ్రి నాణ్యత పరీక్షా కేంద్రాన్ని ఏడీసీ నాగనరసింహారావు ప్రారంభించారు. ఇంటి నిర్మాణం కోసం వినియోగిస్తున్న ఇటుకలు, ఇతర నిర్మాణసామాగ్రి నాణ్యతను ఆయన స్వయంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న ఇంటి నిర్మాణాలను కూడా సందర్శించారు. అలాగే ఎంత లోతులో పునాదులు తవ్వుతున్నారో ఆరా తీశారు. అక్కడ ఉన్న కాంట్రాక్టర్లు, లబ్ధిదారులతో మాట్లాడి పనుల ప్రగతిని అడిగితెలుసుకున్నారు. అనంతరం ఏడీసీ నాగనరసింహారావు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళు పథకంలో చేపట్టే గృహనిర్మాణాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.. జరిగే నిర్మాణాలు పూర్తి నాణ్యతా ప్రమాణాలతో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోను నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, ఆ మేరకు సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని కోరారు. భవిష్యత్‌లో కొమరగిరి లేఅవుట్ మరో టౌన్ షిప్‌గా అభివృద్ధి చెందబోతుందని ఏడీసీ పేర్కొన్నారు. లేఅవుట్‌లో రోడ్లు, డ్రైన్లు, మంచినీరు, విద్యుత్‌వంటి మౌళిక సదుపాయాలతోపాటు ప్రజలకు అవసరమైన సచివాలయాలు, ఆస్పత్రులు, పాఠశాలలు వంటి అన్ని సౌకర్యాలను ప్రభుత్వమే కల్పిస్తోందన్నారు. మరీ ముఖ్యంగా కొమరగిరిలో నివసించే ప్రజలకు ఉపాధిఅవకాశాలు మెరుగుపరిచే దిశగా పెద్ద ఎత్తున పరిశ్రమలుఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందువల్ల గృహనిర్మాణ లబ్ధిదారులు వేగంగా ముందుకు వచ్చి ఇళ్ళు నిర్మించుకోవాలని ఏడీసీ సూచించారు. ఆ మేరకు లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఆయన వెంట గృహనిర్మాణశాఖ డిఈ సత్యనారాయణరెడ్డి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సంధ్య, విద్యుత్‌శాఖ ఏఈ ప్రమోద్, వివిధశాఖల అధికారులు ఉన్నారు.



## బాధ్యత మరింత పెరిగింది...



**అమలాపురం రూరల్ ,ఫిబ్రవరి 4, (ప్రభాత వార్త):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అమలాపురం నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధిగా ఎన్నికైనందున బాధ్యత మరింత పెరిగిందంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ నియోజకవర్గ నూతన సర్పంచుల ప్రతినిధి నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్ ను అభినందించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గ సర్పంచుల ప్రతినిధిగా నియమితులైన కామనగురువు గ్రామ సర్పంచ్, అమలాపురం మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి చంద్రశేఖర్ దంపతులు శుక్రవారం మంత్రి విశ్వరూప్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కాటన్ గెస్ట్ హౌస్ లో మంత్రి విశ్వరూప్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల ప్రతినిధిగా నియమితులైన అరుణకుమారి చంద్రశేఖర్ ను మంత్రి విశ్వరూప్ అభినందించారు.

## మెడికవర్ హాస్పిటల్స్ క్యాన్సర్ అవగాహన ర్యాలీ

**-పద్మశ్రీ డాక్టర్ చంద్రశేఖర్ సత్కరించిన మెడికవర్**




**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త ):** ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో" క్లోజ్ ది కేర్ గ్యాప్" అనే నినాదంతోకాకినాడ భానుగుడి సెంటర్ నుండి సర్పవరం జంక్షన్ వరకు అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకినాడ ఎం.పి వంగా గీత, జబర్దస్త్ గెటప్ శ్రీను హాజరయ్యారు. అనంతరం ఎం.పి వంగా గీత మాట్లాడుతూ క్యాన్సర్ ను మొదటి దశలోనే గుర్తించి తగిన చికిత్స ద్వారా నయం అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. గెటప్ శ్రీను మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా కాకినాడ వచ్చినందుకు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగస్వామి అయినందుకు చాలా సంతోషంగా ఉన్నదని అన్నారు. అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలో మెడికవర్ హెడ్ సిద్ధారెడ్డి ఆధ్వర్యంలో క్యాన్సర్ గుర్తింపు, చికిత్స, నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు, ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ సతీష్, పద్మశ్రీ అవార్డు గ్రహీత సంకురాత్రి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ క్యాన్సర్ వంటి మహమ్మారిపై మెడికవర్ హాస్పిటల్ చేస్తున్న సేవలు ను అభినందించారు. సంకురాత్రి ఫౌండేషన్ పద్మశ్రీ డాక్టర్ చంద్రశేఖర్ ను దుస్సాలువ తో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి సోకిందని వినగానే సగం మనిషిని కుంగ దీస్తే భయాలు అనుమానాలు పూర్తిగా చంపేస్తాయని అయితే ఈ వ్యాధి మీద విజయం సాధించాలంటే రోగి, కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని చెక్కుచెదరకుండా కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కన్నబాబు చేతుల మీదుగా గణతంత్ర వేడుకల్లో ఉత్తమ వైద్యులుగా అవార్డు పొందిన డాక్టర్ మురళీధర్ ను దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు**


**రావులపాలెం, ఫిబ్రవరి 4 (ప్రభాతవార్త) :**
తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి వైసీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో శనివారం పార్టీ బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ నాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ ఓటమి భయంతోనే సిఎం జగన్ పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు కల్పిస్తున్నారన్నారు. పాదయాత్రలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం, యువగళం వాలంటీర్లపై దాడి చేయడం కొంతమంది వైసీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. పాదయాత్రను అడ్డుకుని తెలుగుదేశం కార్యకర్తలపై దాడులు చేసిన వారిపై కాకుండా టీడీపీ కార్యకర్తల పైనే హత్యాయత్నం కేసులు పెట్టడం, నిబంధనల పేరుతో లోకేష్, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, పులవర్తి నాని, ఎమ్మెల్సీ దీపక్ రెడ్డిపై కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. పోలీసు అధికారులు అధికార పార్టీకి కట్టు బానిసల్లా, ఏకపక్షంగా పనిచేయడం దేశంలో ఏ రాష్ట్రంలోనూ అయిన కనిపిస్తుందా అని ప్రశ్నించారు. కేవలం ఏపీలో మాత్రమే ఈ పరిస్థితి ఉందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు సజావుగా జరిగేలా అన్ని అనుమతులు ఇచ్చి చంద్రబాబు నాయుడు సహకరించారని, అయితే నేడు లోకేష్ పాదయాత్ర 100 కిలోమీటర్లు జరగగానే వైసీపీ నాయకులు ఎక్కడా లేని అడ్డంకులు కల్పిస్తున్నారన్నారు. అందుకు వంత పాడుతున్న పోలీసులు వైఖరి మార్చుకోవాలని, పాదయాత్రలో టీడీపీ కార్యకర్తలపై దాడి చేసిన పోలీసులపై డీజీపీ చర్యలు తీసుకోవాలని సత్యానందరావు కోరారు. జగన్మోహన్ రెడ్డి ఎన్ని అడ్డంకులు కల్పించినా లోకేష్ పాదయాత్ర విజయవంతం అవుతుందని సత్యానందరావు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, గ్రామ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు, శనివారం ఆదాయం 12 లక్షల 33 వేల 895 రూపాయలు.



**ఆత్రేయపురం, ఫిబ్రవరి 4( ప్రభాతవార్త )**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. కాగా శనివారం స్వామివారికి 12 లక్షల 33 వేల 895 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆల ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకొని గౌతమీ గోదావరి నదిలో స్నానాలు ఆచరించి క్యూ లైన్ లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆలయ అన్నదాన ట్రస్ట్ కు రాజమహేంద్రవరం కు చెందిన కే రవికాంత్, శ్రీమతి జ్యోతి దంపతులు పదివేల రూపాయలు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో వైఎస్సార్సీపీ నేత మేడపాటి శ్రీనివాసరెడ్డి (ఎం. ఎస్. ఆర్.) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఎం.సత్యనారాయణ రాజు, పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, రెడ్డి చంటి రవిదేవి,మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం భాను, ఏ పుగం టి కనకారావు, శనగల సత్యనారాయణ, వాడపల్లి సత్యసాయి,రొట్టె రాజబాబు, సర్పంచ్ పోచి రాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ ఏ పు గంటి వీర రాఘవులు, ఆలయ సిబ్బంది రామానుజన్, ఆలయ అర్చకులు పాల్గొని భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతలు అదుపు చేశారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# మేకప్‌తో చర్మ క్యాన్సర్ వస్తుందా?

మేకప్ ఉత్పత్తులు, జట్టుకు వేసుకునే రంగులు మొదలైన వాటిలో అమ్మోనియా వాడకాన్ని ప్రపంచవ్యాప్తంగా నిషేధించారు. ఈ క్రమంలో మేకప్ వేసుకోవడం వల్ల క్యాన్సర్ వస్తుందేమోనని భయపడాల్సి పనిలేదు. అయితే మేకప్‌కు ఉపయోగించే ఉత్పత్తుల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. నాణ్యత తక్కువగా ఉండే ఉత్పత్తులలో శరీరానికి హాని కలిగించే రసాయనాలు ఉపయోగించే అవకాశం ఉంటుంది. వాటి ఫలితంగా స్కిన్ ఇరిటేషన్, స్కిన్ అలర్జీ, స్కిన్ డ్యామేజ్, మచ్చలు రావడం.. వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మేకప్ ఉత్పత్తుల ఎంపికలో వీటిని దృష్టిలో ఉంచుకోవడం మంచిది. ఒక్కొక్కరి చర్మతత్వం ఒక్కోలా ఉంటుంది. నాణ్యమైన మేకప్ ఉత్పత్తులు ఎంపిక చేసుకొన్నా కొంతమందికి చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి, వాటిని ఎంపిక చేసుకునే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మంచిది. ఇక జాగ్రత్తల విషయానికి వస్తే.. మేకప్ అవసరం తీరిన తర్వాత వెంటనే శుభ్రం చేసుకోవడం, ఎంత అవసరమో అంతవరకు మాత్రమే మేకప్ వేసుకోవడం చేస్తుండాలి.

# ప్రకృతి వ్యవసాయం చేసి మార్గదర్శిగా..

**పెళ్లైన మూడేళ్లకే భర్త చనిపోతే.. పిల్లల కోసం సెక్యూరిటీ గార్డ్‌గా మారారామె. బతకడానికి ఏ దారి దొరక్క కన్నీళ్లు తాగి బతికిన కొండా ఉషారాణి ఈ రోజు స్వచ్ఛమైన సేంద్రియ ఆహారాన్ని పండించే వందలాది రైతులకు మార్గదర్శిగా ఎలా మారారు? అది తెలుసుకోవలంటే.. కష్టాలకు ఎదురీదిన ఆమె జీవితం గురించి తెలుసుకుందాం...**



భర్త, పిల్లలు, పాలవెల్లిలాంటి సంసారం.. అందరిలా నా జీవితమూ సాగిపోయుంటే అసల వ్యవసాయ విధానం గురించి తెలుసుకునే దాన్నే కాదేమో! మాది గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం నూతక్కి. పదో తరగతి కాగానే పెళ్లైంది. ఇద్దరు పిల్లలు. నాకు ఇరవై ఏళ్ల వయసులో ఆయన ఆక్సిడెంట్ వల్ల దూరమయ్యారు. తీరని విషాదమే అయినా పిల్లల కోసం బతకాలనుకున్నా. దాంతో మూడు నెల్లకే ఓ పొగాకు పరిశ్రమలో సెక్యూరిటీ గార్డుగా చేరా. పరువుపోతోందని చుట్టాలు మాన్పించారు. తర్వాత హైదరాబాద్‌లో టెలికాలర్‌గా, సెక్యూరిటీ గార్డుగా పనిచేశా. తెల్లారకముందే ఉద్యోగానికి వెళ్లడం, పిల్లలు పడుకొన్నాక రావడం. ఇలా కొన్నేళ్లు సాగాక ఒక బట్టల దుకాణం తెరిచా. దొంగతనం జరిగి.. ఉన్నదంతా పోయింది. మళ్లీ రోడ్డు మీదకొచ్చా. క్రిమి సంహారక మందుల మార్కెటింగ్ పనిలో కుదురుకున్నా. ఒక్క పాకెట్ అమ్మితే. నలభై రూపాయలు మిగిలేవి. దాని కోసం రోజంతా పొలాల వెంట తిరుగుతూ రైతులతో మాట్లాడేదాన్ని. అలా మొక్కలకు సోకే అనేక వ్యాధుల గురించి నాకు పట్టిచ్చింది. ఆ క్రమంలోనే విజయవాడలో జీవ ఎరువులు అమ్మే ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నా. రోజంతా పొలాల్లో తిరుగుతూ పంటలకేం వ్యాధులు సోకుతున్నాయో పరిశీలించి.. సాయంత్రం అదే ఊర్లో రైతులతో మాట్లాడి, తగిన మందులు అమ్మేదాన్ని. ఖర్చు ఎక్కువ కాకూడదని పునుగులు తిని.. నీళ్లు తాగి కడుపు నింపుకొనేదాన్ని. కాలి నడకన నాలుగేసి మండలాలు తిరిగేదాన్ని. అలా నా జీవితం క్రమంగా ప్రకృతితో మమేకం అవ్వడం మొదలుపెట్టింది.

**ప్రకృతి వ్యవసాయం చేసి...** రైతు దుక్కి దున్ని పంటను మాత్రమే వేస్తాడు. నిజమైన వ్యవసాయమంతా మిత్ర పురుగులుగా పిలిచే వానపాములు, సాలీళ్లు, బ్యాక్టీరియాలే చేస్తాయి. ఇదే సేంద్రియ వ్యవసాయ మూల సిద్ధాంతం. దీని మీద ఆసక్తితో సుభాష్ పాలేకర్ తరగతులకు హాజరయ్యాను. మాకున్న 70 సెంట్ల భూమికి తోడు మరికొంత కౌలుకి తీసుకుని అరటి, మునగ, అంతర పంగగా పసుపు పండించా. రసాయన ఎరువుల ద్వారా నేలకు, ప్రజలకు ఎంత హాని కలుగుతోందో అర్థం చేసుకున్నా. సింథటిక్ పురుగుల మందులకు బదులుగా ప్రకృతిలో వృథాగా పోయే ఆవు పేడ గోమయం, ఆకులతో కషాయాలు వంటివి సొంతగా చేసుకుని మంచి దిగుబడులు సాధించా. రైతు సాధికారిక సంస్థలో ఇంటర్నల్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (ఐసిఆర్‌డి)గా.. గ్రామంలోని రైతులకు ప్రకృతి వ్యవసాయం అవసరాన్ని చెప్పేదాన్ని. క్రమంగా ఈ విధానం వైపు రైతులు కూడా మొగ్గు చూపారు. 2019లో ఢిల్లీలో.. వరల్డ్ ఆర్గానిక్ ఎక్స్‌పో జరిగింది. ఇందులో మా ఉత్పత్తులకు మొదటి బహుమతి లభించింది. ఈ ఏడాది నవంబరులో ఢిల్లీలో.. నీతి ఆయోగ్, స్త్రీ శిశుసంక్షేమ మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో.. 'భారత సుస్థిరాభివృద్ధిలో.. మహిళల పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. అందులో నా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌కి పురస్కారాన్ని అందుకున్నా. సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశా..... మా గ్రామంలో రైతు సాధికారిక సంస్థ సహకారంతో ఒక నాన్ పెస్టిసైడ్స్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేశా. ప్రకృతి సేద్యానికి కావాల్సిన మందులు తయారు చేసి నేరుగా రైతుల పొలానికే డెలివరీ చేస్తున్నా. వివిధ రకాల సేంద్రియ ఆహార ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి ఆర్డర్లపై డోర్ డెలివరీ చేస్తున్నాను. ఈ ప్లాంట్ చూడ్డానికి విదేశీయులూ వస్తున్నారు. ఆన్‌లైన్ సాయంతో అనేక మంది రైతులకు అవసరమైన ఆర్గానిక్ క్రిమిసంహారక మందులు అందిస్తున్నాం. రెండు సార్లు అమెరికా, ఫ్రాన్స్ అంతర్జాతీయ రేడియోల్లో మట్లాడాను. ఇప్పుడు నా సూచనలతో దాదాపు 400 ఎకరాల్లో సేంద్రియ సాగు చేస్తున్నారు. త్వరలో హైదరాబాద్ కోకాపేటలో మా సేంద్రియ ఆహార ఉత్పత్తుల కేంద్రం ప్రారంభించబోతున్నా. ❑



**చెలీ చిట్కా**

టొమాటో సూప్‌కు మంచి రంగు రావాలంటే అందులో బీట్‌రూట్ ముక్క వేయాలి.



పాట వినగానే పాదాలనూ సంగీతానికి అనుగుణంగా కదిలిస్తాం. డ్యాన్స్

# డ్యాన్సు వల్ల ప్రయోజనం?

ఏవయసులోనైనా ఎవరైనా చేయొచ్చు. దీనికి ఆడా, మగా తేడా లేదు. పైగా ఇలా చేస్తే బోలెడు ఆరోగ్య ప్రయాజనాలున్నాయి మరి. అవేంటంటే..

**బరువును నియంత్రిస్తుంది..** డ్యాన్స్ ఆనందాన్ని ఇవ్వడంతోపాటు కెలోరీలనూ ఖర్చు చేస్తుంది. గంట డ్యాన్స్ చేయడం వల్ల దాదాపు 300 నుండి 800 కెలోరీలు ఖర్చు చేయగలుగుతాడు.

**శరీరం విల్లులా..** డ్యాన్స్ వల లకండరాలు, నాడులన్నీ సహజ సిద్ధంగా సాగే గుణాన్ని కోల్పోకుండా ఉంటాయి. దీంతో కీళ్లు, కండరాల నొప్పులు మిమ్మల్ని బాధించవు. అలాగే శరీరం విల్లులా సాగే గుణాన్ని పొందుతుంది.

**మెదడుకూ వ్యాయామమే..** డ్యాన్స్ మీ జాపకశక్తిని పెంచుతుంది. వయసు పెరిగే కొద్దీ వచ్చే మతిమరపు నుంచి మిమ్మల్ని కాపాడుతుంది. విభిన్నమైన కదలికలను నేర్చుకోవడం, వాటి ఓ క్రమ పద్ధతిలో చేయడం.. ఇవన్నీ మెదడుకూ పని కల్పిస్తాయి

**ఒత్తిడి తగ్గిస్తుంది..** ఒత్తిడి, ఆందోళనలకు గురైనప్పుడు సంగీతానికి అనుగుణంగా నాలుగు అడుగులు వేయండి. ఈ మూడ్ ఇట్టే మారిపోతుంది. ఒత్తిడి హాంఫట్ అవుతుంది. ❑

# మటన్ వంటకాలు..

మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. రోగ నిరోధక శక్తి కూడా పెంచుతుంది. అయితే ఎప్పుడూ మటన్ కర్రీ తిని బోర్ కొడుతుందా. అయితే ఈ సారి విభిన్నంగా వివిధ రకాలుగా తయారు చేసుకోవాలో చూద్దాం. మాంసాహారం శరీరానికి ఎంతో మేలును చేస్తుంది. శరీరానికి తగిన ప్రోటీన్లను అందించడంతో పాటు నిర్మాణ ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.

## చింత చిగురు మటన్

**కావలసినవి :** చింతచిగురు : అరకిలో, మాంసం (చికెన్ లేదా మటన్): అరకిలో, కొబ్బరితురుము : 2 టీస్పూన్లు, కొత్తిమీర: కట్ట, ధనియాలపొడి : టీస్పూను, అల్లంవెల్లుల్లిముద్ద : టీస్పూను, జీలకర్ర : టీస్పూను, పుదీనా : కట్ట, ఆవాలు : టీస్పూను, నూనె : టేబుల్ స్పూను, ఉల్లిపాయ : ఒకటి, కారం : 2 టీస్పూన్లు, ఉప్పు : రుచికి సరిపడా, పసుపు : చిటికెడు, గరంమసాలా : టీస్పూను.

**తయారుచేసే విధానం :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని నూనె వేసి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. తరువాత ఉల్లి ముక్కలు కూడా వేసి అవి వేగాక, పసుపు, అల్లంవెల్లుల్లి, ముద్ద వేసి వేయించాలి. తరువాత కొబ్బరి తురుము వేసి ఓ నిమిషం వేయించాలి. ఇప్పుడు మటన్ లేదా చికెన్ ముక్కలు వేసి ఉప్పు వేసి తగినన్ని నీళ్లు పోసి కలపాలి. తరువాత దనియాలపొడి, కారం కూడా వేసి బాగా కలిపి మూత పెట్టి మాంసం ఉడికేమరకూ ఉంచాలి. ఉడికిన తరవాత చింత చిగురు వేసి మరో ఐదు నిమిషాలు ఉడికించాలి. చివరగా గరంమసాలా వేసి ఓ నిమిషం ఉంచిదించాలి.



## మటన్ వేపుడు :

**కావలసినవి :** మటన్ : అరకిలో, వెల్లుల్లిరెబ్బలు : పది, పసుపు : టీ స్పూను, గరంమసాలా : టేబుల్‌స్పూను, పెరుగు : కప్పు, పలావుఆకులు : రెండు, ఆవనూనె, కప్పు, అల్లంతురుము : టీస్పూను, ఉప్పు : రుచికి సరిపడా.

**తయారు చేసే విధానం :** పెరుగుని బాగా గిలకొట్టాలి. – మటన్ బాగా గిలకొట్టాలి – మటన్ ముక్కలకు టేబుల్‌స్పూను నూనె, పసుపు, ఉప్పు, పెరుగు పట్టించి రెండు గంటలు నాననివ్వాలి. – బాణలిలో నూనె పోయాలి. అందులోనే అల్లం, వెల్లుల్లి, పలావు ఆకులు వేసి ఓ నిమిషం వేయించాలి. తరువాత అన్నీ పట్టించిన మటన్ ముక్కలు వేసి సిమ్‌లో ఉంచి ఉడికించాలి. చివరగా గరం మసాలా వేసి బాగా కలిపి దించాలి.



## దమ్‌కా నల్లి :

**కావల్సినవి :** మటన్ ఎముకలు – పన్నెండు, నూనె – అరకప్పు, ఉల్లిపాయలు – నాలుగు, టొమాటో గుజ్జు – అరకప్పు, కొత్తిమీర – కట్ట, ఉప్పు – తగినంత, పసుపు–అరచెంచా, దాల్చినచెక్క–పెద్ద ముక్క యాలకులు–ఐదు, లవంగాలు – ఏడు బిర్యానీ ఆకులు – నాలుగు, అల్లం – పెద్ద ముక్క, వెల్లుల్లి రెబ్బలు – పది, కారం – మూడు చెంచాలు, గరంమసాలా – చెంచా.

**తయారీ :** పొయ్యిమీద బాణలి పెట్టి నూనె వేయాలి. అది వేడయ్యాక దాల్చినచెక్కా, యాలకులూ, లవంగాలూ బిర్యానీ ఆకులు వేయాలి. అవి కొద్దిగా వేగాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి. అవి గోధుమరంగులోకి వచ్చాక అల్లం, వెల్లుల్లి ముద్దా, కారం, తగినంత ఉప్పు, మటన్ ఎముకలు కాసిని నీళ్లూ పోసి మూత పెట్టేయాలి. ఆ ఎముకలు సగం ఉడికాక టొమాటో గుజ్జు కలపాలి. కాసేపటికి అవి పూర్తిగా ఉడుకుతాయి అప్పుడు గరంమసాలా, కొత్తిమీర తరుగు వేసి దింపేయాలి.



## మటన్ కీమా

**కావలసిన పదార్థాలు :** కీమా : పావుకిలో, టొమాటోలు: రెండు, ఉల్లిపాయలు : రెండు, దనియాలపొడి : 2 టీ స్పూన్లు, నూనె : అరకప్పు, పసుపు చిటికెడు, బంగాళాదుంపలు : ఐదు, గరంమసాలాపొడి : టీస్పూను, కారం : 3 చెంచా లు, ఉప్పు : తగినంత, అల్లంవెల్లుల్లిముద్ద : 5, చెంచాలు, కొత్తి మీరు : కట్ట

**తయారు చేసే విధానం :** బాణలిలో నూనె వేసి కాగాక గరంమసాలా పొడి వేయాలి. తరువాత ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి వేసి వేయిం చాలి. ఇప్పుడు అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. పసుపు, కారం, దనియాలపొడి వేసి కలపాలి. ఇప్పుడు కీమా వేసి సమారు పావుగంట సేపు ఉడికించాలి. తరువాత ముక్కలుగా కోసి బంగాళాదుంప, టొమాటో ముక్కలు ఉప్పు వేసి కలిపి మరో పావుగంట సేపు ఉడికించి, దించేముందు కొత్తిమీర చల్లాలి.



## మటన్ సూప్:

**కావాల్సిన పదార్థాలు:** మటన్ (మేక కాళ్లు మాత్రమే) – 200 గ్రాములు నల్లమిరియాలు – 10 గ్రాములు యావా, బార్లీ – 10 గ్రాములు ఉలవలు – 10 గ్రాములు అల్లంపొడి – 10 గ్రాముల మటన్ సూప్

**తయారీ విధానం :** ముందుగా మటన్‌ను చిన్న చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అనంతరం బార్లీ, ఉలవలు, అల్లంపొడిని 750 మిల్లీ లీటర్ల నీటిలో వేసి 200 మిల్లీ లీటర్ల వచ్చే వరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత ఆ మిశ్రమాన్ని వడపోయాలి. ❑




# పిల్లలు పడకుండా !

బుజ్జాయిలు బుడి బుడి అడుగులు వేస్తుంటే.. ముచ్చటగా ఉంటుంది. అదే సమయంలో ఒకింత జాగ్రత్తగానూ ఉండాలి. లేదంటే అపాయాల బారిన పడాల్సి వస్తుంది.

ఇందుకోసం ఏం చేయాలంటే...


- పసిపిల్లలు తిరిగే చోట.. పదునైన, ప్రమాదకర వస్తువులేవీ లేకుండా చూసుకోండి. అల్మారాలూ, మంచం కొనలు పదును తేలి ఉంటే..సింథటిక్ హోల్డర్స్ వస్తున్నాయి మార్కెట్‌లో వాటిని పెట్టండి. బీరువాలు, గాలి ఆడని ప్రదేశాలూ ఉంటే కచ్చితంగా లాక్ చేయండి. పొరపాటున వారిని గమనించుకోకపోతే.. చిక్కుల్లో పడాలి.
- పిల్లలు పాకుతున్నప్పుడైనా, తప్పటడుగులు వేస్తున్నప్పుడైనా తరచూ దెబ్బలు తగిలించుకుంటూ ఉంటారు. ఈ పరిస్థితి రాకుండా మార్కెట్‌లో దొరికే ఫోమ్ మ్యాట్‌లను నేలపై పరిస్తే సరి. పడినా గాయాలు కావు.



- పై అంతస్థుల్లో ఉండేవారూ, చిన్నారులూ కిందకి రాకుండా బాల్కనీ గ్రిల్స్, మెట్ల మధ్య సందులకు తప్పనిసరిగా మెష్ ఏర్పాటు చేసుకోవాలి. ఓ చిన్నపాటి గేట్‌నీ పెట్టించుకోవాలి. అయితే ఓ చోట నుంచి వారు కదలకుండా ఉండటానికి బేబీ గేట్స్ మార్కెట్‌లో దొరుకుతున్నాయి. వీటిని వాడి చూడండి. వారికోసం పరుగులు పెట్టాల్సిన పని ఉండదు. ❑

# వేకువజామున ప్రార్థన మంచిది

'నా ప్రాణమా, మేలుకొనుము స్వరమండలమా సితారా, మేలుకొనుడి నేను వేకువనే లేచెదను' (కీర్తన 57:8). 'దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదకుదును' (కీర్తన 63:1). 'ఆయన (యేసు) పెందలకడనే లేచి యింకను చాలా చీకటి యుండగానే బయలుదేరి, అరణ్యప్రదేశమునకు వెళ్లి, అక్కడ ప్రార్థన చేయుచుండెను' (మార్కు 1:35). వేకువజామున ప్రార్థన చాలాచాలా ప్రాముఖ్యమైనది. యేసుప్రభువు కూడా తరచుగా రాత్రంతా, వేకువజామున ప్రార్థనలో గడిపేవారు. ఒకవిధంగా చెప్పాలంటే తెల్లవారుజామున ప్రార్థన బలమైనది మాత్రమే కాదు, అదెంతో శక్తివంతమైనది. మనం పరిష్కరించుకోలేనంత క్లిష్టమైన సమస్యలు ఏవైనా సరే వేకువజామున ప్రార్థనతో ఇట్టే పరిష్కరించబడతాయి. 'నీవు లేచి రేయి మొదటి జామున మొఱ్ఱపెట్టుము నీళ్లు కుమరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణముకొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము' (విలాప 2:19).



అంటే రాత్రంతయు మనం ప్రార్థించాలి. శరీరానికి నిద్ర అవసరమే. దేహానికి తగినంత విశ్రాంతి ఇచ్చినప్పుడే ఆరోగ్యం బాగుంటుంది. లేకపోతే పలు ఆరోగ్యసమస్యలు వస్తాయి. అయితే తగినంత విశ్రాంతిని తీసుకుంటూనే మనం ప్రార్థనకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. పెందలకడ ఇంకా ఎవరూ లేవకముందే దేవుడి సన్నిధిలో గడపడం గొప్ప భాగ్యం. పాటల ద్వారా ఆయనను కీర్తించడం, వాక్యం చదవడం, దేవుడిని స్తుతించి, ప్రార్థించడం అనేది ప్రతి విశ్వాసిజీవితంలో తప్పనిసరిగా ఉండాలి. మన దైనందిక పనులకు వెళ్లకముందే ఆ రోజంతా మనం, మన పిల్లలు, సంఘాల క్షేమం కోసం ప్రార్థించాలి. అందుకే యేసుప్రభువు కూడా మీరు శోధనల్లో ప్రవేశించకుండా మెలకువగా ఉండి ప్రార్థించమన్నాడు. ప్రార్థన ద్వారానే మనం దేనినైనా జయించగలం. కాబట్టి సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న వారు ఎవరైనా సరే ఇప్పటికైనా వేకువజామున నిద్రలేని, ప్రభువు సన్నిధిలో ప్రార్థించడం అలవర్చుకుంటే అదెంతో దీవెనకరం. శరీరం అలసిపోయి ఉదయాన్నే లేచేందుకు సహకరించదు. అయినా సాధన చేయడం మంచిది. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక..

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# బట్టల శుభ్రతలో జాగ్రత్తలు

- చాలా మంది బట్టలుఉతకడానికి ఎంత ఎక్కువ డిటర్జెంట్ వాడితే అవి అంత శుభ్రంగా మారతాయని భావిస్తారు. శుభ్రమవడం సంగతి పక్కన పెడితే.. వీటిని మరీ ఎక్కువగా వాడటం వల్ల వస్త్రాల పోగులు దెబ్బతింటాయి.
- వాషింగ్ మెషీన్‌లో దుస్తులు వేసేటప్పుడు జేబుల్లో ఏవైనా వస్తువులు ఉన్నాయేమో చెక్ చేసుకోవాలి. అవి విలువైనవి కాకపోయినా సరే, ఉతికే ముందు తీసేయడం మంచిది. చిల్లర నాణేల వంటి వాటిని అలాగే వదిలేస్తే అవి మెషీన్ ఆన్ చేశాక దాని గ్లాస్ డోర్లకు రాసుకుపోయి గీతలు పడతాయి.
- కేవలం నాణేలే కాదు జిప్‌లు కూడా వాషింగ్ మెషీన్ పాడయ్యేలా చేస్తాయి. ఎలాగంటారా.. డ్రస్సుల జిప్పులు పూర్తిగా పెట్టకుండా వాషింగ్ మెషీన్‌లో వేసేస్తే అవి మెషీన్ అంచులకు తగులుతూనో, లేదా గ్లాస్ డోర్‌కి తగులుతూనో ఉంటాయి.



- దుస్తుల మీద మరకలు పడటం చాలా సాధారణమైన విషయం. వాటిని పోగొట్టాలని అదే పనిగా రుద్దితే దుస్తుల మన్నిక దెబ్బతింటుంది. దీనికి పరిష్కారం ఏంటంటే.. మరక పడిన వెంటనే వాటిని తొలగించాలి. అప్పుడు కాస్త తొందరగా పోతాయి. లేకపోతే అవి సులువుగా పోయే మార్గాల్ని అన్వేషించాలి.
- దుస్తులపై మరకలు పోవాలని బ్లీచ్ ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు చాలామంది. అయితే బ్లీచ్ ఉపయోగించడం వల్ల దుస్తులు త్వరగా పాడవుతాయి. అందుకే మరక పోవడానికి సాధ్యమైనంత వరకూ నిమ్మకాయ, సోడా వంటి సహజ పద్ధతులనే ఉపయోగించాలి
- రంగుపోయే వస్త్రాల్ని మిగిలినవాటితో కలిపి ఉతక్కూడదు. అలా చేస్తే రంగు మిగిలిన వస్త్రాలకి అంటుకుంటుంది. రంగు పోతుందో లేదోనన్న అనుమానం ఉంటే ముందుగా వస్త్రాన్ని తీసుకొని ఒక చివర కొద్దిగా తడిపి రంగు పోతుందో లేదో చూసుకోవాలి. ఒకవేళ పోతుంటే ఎక్కువసేపు నీటిలో ఉంచకూడదు. వెంటనే ఉతికి ఆరేయాలి.
- వాషింగ్ మెషీన్ కింద ఎత్తుపల్లాలు లేకుండా చూసుకోవాలి. ఎత్తుపల్లాల వల్ల వైబ్రేషన్లు ఎక్కువగా వచ్చి ఫ్లోర్ దెబ్బతింటుంది. కాబట్టి నేల ఎగుడుదిగుడుగా లేకుండా చూసుకోవాలి.
- కొంతమంది వ్యాయామాలు చేసేటప్పుడు వేసుకునే డ్రస్సుల్ని బ్యాగ్‌లో పెట్టి కేవలం ఉతికేటప్పుడు మాత్రమే బయటకి తీస్తారు. అలాచేస్తే వాటికున్నా బ్యాక్టీరియా వ్యాపించి దుర్వాసన వస్తుంది. కాబట్టి ఇంటికి వచ్చిన వెంటనే బయటకు తీసి ఎంత వీలైతే అంత తొందరగా ఉతుక్కోవాలి. అప్పుడే బట్టల్లోని క్రిములు త్వరగా చనిపోతాయి.
- వాషింగ్ మెషీన్‌తో పాటు డ్రైయర్‌ని కూడా క్రమం తప్పకుండా శుభ్రం చేస్తూ ఉండాలి. మరి ఈ జాగ్రత్తలు పాటిస్తే ఇటు బట్టలు, అటు వాషింగ్ మెషీన్ రెండూ ఎక్కువకాలం మన్నుతాయి. ❑

# కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణంతో దశాబ్దాల కల సాకారం

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



బ్రిడ్జి నిర్మాణానికి జరుగుతున్న పనులు పర్యవేక్షిస్తూ సర్వే పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఉదయభాను.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని రాష్ట్ర నరివాద్న గ్రామం వై న ముక్త్యాలలో కృష్ణానదిపై నిర్మించనున్న బ్రిడ్జితో దశాబ్దాల కలలకు సాకారం అవుతోందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయ భాను అన్నారు. శనివారం ముక్త్యాలలో పర్యటించిన ఉదయభాను గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలను అనుసంధానం చేస్తూ ఆర్‌వి అసోసియేట్స్ ఆధ్వర్యంలో బ్రిడ్జినిర్మాణానికి మొదలుపెట్టిన డ్రిల్లింగ్, సాయిల్ టెస్ట్ పనులను పరిశీలించారు. అనంతరం బల్లకట్టుపై నది ఆవలి తీరం చేరుకుని వంతెన సర్వేపనులు, విధి విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ 7, 8 దశాబ్ధాలుగా రెండు జిల్లాల ప్రజలు వంతెన లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులు, వ్యాపారులకు, మార్కెటింగ్, రవాణాలకు ఎంతగానో ఉపయోగం కలుగుతుందన్నారు. 70 కిలోమీటర్ల దూరాభారం తద్వారా తగ్గుతుందన్నారు.

# ప్రభుత్వ సలహాదారులుగా బిసిలు పనికిరారా?

## - బిసి సంఘాల నాయకుల సమావేశంలో నారా లోకేష్



బిసి సంఘ నాయకులతో మాట్లాడుతున్న నారా లోకేష్

**బంగారుపాళ్యం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** సిఎం వైఎస్ జగన్ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్లలో కనీసం కూర్చొవడానికి కుర్చీలు, బల్లలు లేని దుస్థితిలో వున్నాయని జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర 9వ రోజు శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం వజ్రాలపురం గ్రామం నుండి నారా లోకేష్ పాదయాత్ర చేపట్టారు. అంతకు ముందు వజ్రాలపుర విడిది కేంద్రంలో బీసీ సంఘ నాయకులతో నారా లోకేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 54 బీసీ సంఘాల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఆ కార్పొరేషన్ భవనాల్లో ఛైర్మన్లు, డైరెక్టర్లు కూర్చొవడానికి కుర్చీలు, బల్లలు లేవని ఎద్దేవా చేశారు. పేరుకు మాత్రమే కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు అంటూ వైకాపా నాయకులు అలంకార మూర్తులుగా తిరుగుతున్నారని చెప్పారు. ఈ కార్పొరేషన్లలో నిధులు ఏ మాత్రం లేవని గత ప్రభుత్వంలో ఈ కార్పొరేషన్లు, ఫెడరేషన్ల ద్వారా బీసీ కులస్తులకు సబ్సిడీ రుణాలు అందించే వారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సలహాదారులుగా సిఎం సామాజిక వర్గానికి చెందిన వారికే అధిక ప్రాధాన్యత ఇస్తూ నియమించారన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన బీసీ కులస్తులు ప్రభుత్వ సలహాదారులుగా పనికిరారా అంటూ నారా లోకేష్ సిఎం వైఎస్ జగన్‌ను ప్రశ్నించారు. స్వర్గీయ ఎన్టీఆర్ వల్లనే బీసీ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారని గుర్తు చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపడితే మళ్ళీ ఆదరణ పథకం ప్రారంభిస్తామని నారా లోకేష్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ కులస్తులకు 24 నుండి 34 శాతం రిజర్వేషన్లు మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడు పెంచితే ఆ శాతంను ప్రస్తుత సిఎం వైఎస్ జగన్ 24 శాతంకు తగ్గించారని ఆయన వివరించారు. బాబు అంటే బ్రాండ్ అని జగన్ అంటే జైలు అని వ్యంగంగా నారా లోకేష్ వాఖ్యానించారు. బీసీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల్ ఛాలెంజ్ విసిరారని ఆ ఛాలెంజ్‌ను తాను స్వీకరిస్తున్నానని తెలిపారు. టిడిపి హాయాంలోనే బీసీలు అన్ని విధాలా అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. నేను ప్రజల సంక్షేమం కోసం పోరాటం చేస్తుంటే వైకాపా నాయకులు పోలీసుల చేత కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. సిఎం వైఎస్ జగన్ తరహా ఆర్థిక లావాదేవిల కుంభకోణాల్లో తాను జైలుకు వెళ్ళలేదని, ప్రజల కోసం ఎన్ని కేసులైన భరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఈడిగ సంఘ నాయకుడు నాగరాజుగౌడు, కురబ కులస్తుడు ఎగ్గిడి భాస్కర్, యాదవ సంఘ నాయకులు అశోక్‌యాదవ్, పాల ఏకిరి కులస్తులు పూర్ణచంద్ర, విశ్వబ్రహ్మణ సంఘ నాయకులు చంద్రశేఖర్, ముదిరాజు హరిప్రసాద్, పద్మశాలి భార్గవి తదితర కులస్తులు తమ కులపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం సాధిస్తుందని సిఎంగా నారా చంద్రబాబునాయుడు బీసీలకు అండగా నిలుస్తారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తినాని, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి తలకిందులుగా తపస్సు చేసినా గెలిచే అవకాశమే లేదు: మంత్రి ఆదిమూలపు సురేష్



శనివారం మాచర్లలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల (పల్నాడుజిల్లా), ఫిబ్రవరి 4. ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో తెదేపా ఎన్ని తలకిందులుగా తపస్సు చేసినా గెలిచే అవకాశమే లేదని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయం వద్ద మంత్రి విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేతలు తమ ప్రజాప్రతినిధులను ట్రాప్ చేస్తున్నారని ఆరోపించారు. ఫోన్ రికార్డుకు, ఫోన్ ట్యాప్‌కు తేడా తెలియని వ్యక్తి కోటంరెడ్డి అంటూ మండిపడ్డారు. ఎన్ని కుయుక్తులు పన్నినా రానున్నది వైసీపీ ప్రభుత్వమేనన్నారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌కు జనాధరణ కరువైందన్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కోటంరెడ్డి,' ఆనం'లు పూర్తిగా టీడీపీ ట్రాప్‌లో పడిపోయారన్నారు. అటువంటి వారి వల్ల తమ పార్టీకి ఎటువంటి నష్టం లేదన్నారు. పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి: ఆదిమూలపు సురేష్ రాష్ట్రంలోని పట్టణాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి ఆదిమూలపు సురేష్, శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు అన్నారు. ఇందుకోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇంటింటికి తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వైసీపీతోనే సాధ్యమన్నారు. ముందుగా పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు వీరు శంకుస్థాపన చేశారు. పురపాలక సంఘం పంపుహౌస్ వద్ద రూ. 96 లక్షలతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్‌ను ప్రారంభించారు. అలాగే మాచర్ల నుంచి దాచేపల్లి వరకు రూ. 403.22 కోట్లతో ఏర్పాటు చేయనున్న హైవే పనులకు, ఫైర్ స్టేషన్‌ల్లో రూ. కోటితో నిర్మించనున్న ఓవర్ హెడ్ ట్యాంకు, బుగ్గవాగు రిజర్వాయర్ ద్వారా పట్టణానికి రూ. 80.52 కోట్లతో ఏర్పాటు చేయనున్న పైపులైన్ పథకానికి సంబంధించిన పైలాన్‌ను అంబేద్కర్ పార్కు వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్, ఎమ్మెల్యే పీఆర్కేను వైసీపీ శ్రేణులు పూలమాలలు, దుశ్శాలువలతో సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మాజీ ఛైర్మన్ తురకా కిషోర్, చిన ఏసోబు, సంతోష్, లెనిన్‌బాబు, కలివెల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# శోభాయమానం శ్రీరామలింగేశ్వరస్వామివారి రథోత్సవం

**నందిగామ(విజయవాడ),ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వేంచేసియున్న శ్రీశుకశ్యామలాంబసమేత శ్రీరామలింగేశ్వరస్వామి వారి రథోత్సవం శనివారం రాత్రి శోభాయమానంగా ఆరంభమైంది. మాఘశుద్ధ పౌర్ణమి రాత్రి స్వామివారం కల్యాణం కన్నుల పండువ జరిగింది. నేటి ఉత్సవం రాత్రి 10.30గంట నిమిషాలకు ప్రారంభమైంది. నూతనంగా రూ.40లక్షలకుపైగా వ్యయంతో నిర్మించిన రథంపై స్వామివారు సతీసమేతుడై ప్రారంభమవుతుంటే స్థానిక శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు,

శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్‌కుమార్‌లు, ఆలయ వంశపార్యపర ధర్మకర్తలు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వంశీయులు బహుపరక్ పలికారు. ఇక అక్కడ నుంచి రథం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల నడుమ ముందుకు సాగుతుంది.

# ఈతల పోటీల్లో తలపడుతున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్లు

## -30 పతకాలు కైవశం చేసుకున్న స్విమ్మర్లు

## -16 స్వర్ణపతకాలు, 13 రజిత పతకాలు, 1 కాంశ్య పతకాలు



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స అసోసియేషన్ స్విమ్మర్లు 10 మంది పాల్గొని 30 పతకాలు సాధించి విజయభేరి మోగించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం జరిగిన 1వ మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ ఈతల పోటీల్లో పాల్గొన్న డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మి ఆధ్వర్యంలో స్విమ్మర్లు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి మరోకమారు రికార్డు సృష్టించారు. అసోసియేషన్ అధ్యక్షులు మండడపు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కలాలి నరేష్, టోర్ని మేనేజర్ ఏ కళ్యాణ్ విజేతల వివరాలను పత్రికలకు వెల్లడించారు. పోటీల్లో కోచ్ పి లక్ష్మితోపాటు ఏ సీతరావమ్మ, ఎస్ ఆదిలక్ష్మి, పి రమాదేవి, వై ఉషారాణి, పురుషుల విభాగంలో మోహన్‌బాబు, ఏసుపాదం, వి రామచంద్రనాయక్, జి శ్రీనివాస్, ఆర్ సత్యనారాయణ తలపడ్డారు. వీరంతా 16 స్వర్ణపతకాలు, 13 రజిత పతకాలు, 1 కాంశ్య పతకాలు సొంతంచేసుకున్నారు. పోటీలకు ఏ కళ్యాణ్ టీమ్ లీడర్‌గా వ్యవహరించారు. ఈసందర్భంగా కృష్ణా స్విమ్మర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు, గౌరవాధ్యక్షులు సిఐ మోటపోతుల కిషోర్‌బాబు, స్విమ్మర్స్ కో-కన్వీనర్, సీనియర్ పాత్రికేయులు యలదండి శ్రీనివాసరావు, అధ్యక్ష, కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, కె నరేష్ విజేతలను అభినందించారు.



# పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

**రేణిగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వేస్టేషన్ సౌత్ క్యాబిన్ వద్ద ట్రాక్టర్ల లోడుతో వెళుతున్న గూడ్స్ రైలు శనివారం పట్టాలు తప్పింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వివరాలు ఇలా... రైలు తమిళనాడు రాష్ట్రం వడ్డిపట్టినుంచి బీహార్ రాష్ట్రం బాగలకీకోటకు ట్రాక్టర్ లోడుతో వెళుతున్న గూడ్స్ రైలు తిరుపతి జిల్లా రేణిగుంట రైల్వే స్టేషన్ సౌత్ క్యాబిన్ వద్ద పట్టాలు మారుతుండగా ఇంజన్ వెనుక వైపు ఉన్న మూడు, నాలుగు భోగిలు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. రైళ్ళ రాకపోకలకు అంతరాయం ఏర్పడలేదు. రైల్వే అధికారులు సాంకేతిక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలం చేరుకుని మరమ్మతులు చేపట్టారు.

# వివేకా హత్య కేసులో దూకుడు పెంచిన సిబిఐ

## - విచారణకు హాజరైన ఎర్రగంగిరెడ్డి

కడప క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త: **మాజీ మంత్రి వైఎస్.వివేకా హత్య కేసులో సీబీఐ దూకుడు పెంచింది. శనివారం కడప కేంద్ర కారాగార అతిథి గృహంలో వివేకా అత్యంత సన్నిహితుడు ఈ కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న ఎర్రగంగిరెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. శుక్రవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఓఎస్డీగా పనిచేస్తున్న కృష్ణ**మోహన్‌ను, జగన్ సతీమణి పీఏ నవీన్‌కుమార్‌ను సుమారు ఆరున్నర గంటల పాటు సుధీర్ఘ విచారణ చేసిన సీబీఐ అధికారులు పలు రకాల ప్రశ్నలతో వారిరువురిని విచారించారు. వివేకా హత్య జరిగిన రోజున అవినాష్‌రెడ్డి నవీన్, కృష్ణమోహన్‌రెడ్డికి ఫోన్ చేసి ఏ విషయాలు మాట్లాడారు. ఎవరికి ఫోన్ ఇమ్మని అవినాష్‌రెడ్డి చెప్పారు? ఏఏ విషయాలు అందులో ప్రస్తావించారు. ఎన్ని పర్యాయాలు ఆయన నవీన్‌కుమార్, కృష్ణమోహన్‌రెడ్డిలకు ఫోన్ చేసి మాట్లాడిన కాల్ డేటా ఆధారంగా సుధీర్ఘ విచారణ చేసి వారిరువురు చెప్పిన సమాధానాలను నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేసులోని ప్రధాన ముద్దాయి ఎర్రగంగిరెడ్డిని మరలా విచారణకు పిలిపించడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే సీబీఐ అధికారులు ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు పిటీషన్‌ను రద్దు చేయాలని ఏపీ హైకోర్టులో వేసిన పిటీషన్‌పై విచారణ కొనసాగుతుండగా వైఎస్ వివేకా కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో కేసు విచారణ కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు బదిలీ చేయాలని పిటీషన్ వేశారు. అయితే ధర్మాసనం కేసు విచారణను తెలంగాణకు బదిలీ చేసిన నేపథ్యంలో సీబీఐ ఈ కేసును పూర్తి చేసేందుకు తమ విచారణను తిరిగి 2వ పర్యాయం ప్రారంభించి గత నెల 22వ తేదీన ఎంపీ అవినాష్‌రెడ్డిని విచారించిన సీబీఐ ఆయన చెప్పిన సమాచారం మేరకు నవీన్, కృష్ణమోహన్‌రెడ్డిలను విచారించారు. అయితే తాజాగా శనివారం గంగిరెడ్డిని పిలిపించడం గమనార్హం. అంతేకాకుండా గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలంటూ తెలంగాణలో మరో సారి సీబీఐ బెయిల్ రద్దు పిటీషన్ దాఖలు చేసినట్లు తెలుస్తోంది.

# గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్

**విజయవాడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారి అనిల్‌కుమార్ సింఘాల్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. 1993 బ్యాచ్‌కు చెందిన సింఘాల్ ఇప్పటి వరకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి విధులు నిర్వర్తించారు. బాధ్యతలలు స్వీకరించిన అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్‌ను సింఘాల్ మర్యాదపూర్వకంగా కలిసారు. సింఘాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకమైన శాఖల్లో బాధ్యతలు నిర్వర్తించి గుర్తింపు పొందారు. కేంద్రంలో అత్యంత కీలకమైన డీవోపీటీ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఏపీ భవన్ ప్రత్యేక కమీషనర్‌గా పనిచేసారు.

కీలకమైన కరోనా సమయంలో వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శిగా సేవలు అందించి రాష్ట్ర ప్రజల మన్ననలను అందుకున్నారు. టీటీడీ ఈవోగా పలు సంస్కరణలకు బీజం వేసారు. విశాఖ పట్టణం, తూర్పుగోదావరి, మెదక్ జిల్లాల్లో కలెక్టర్ చేసారు. ప్రజల మన్ననలు పొందారు. సర్వీసు తొలి రోజుల్లో నెల్లూరు, అనంతపురం ఉప కలెక్టర్‌గా పనిచేసారు.

# మండాది వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**ఆమదాలవలస (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలంమండాది గ్రామం వద్ద శనివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రోడ్డు ప్రక్కన నడుచుకుని వెళ్తున్న కూలీలను లారీ ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు సంఘటన స్థలంలోనే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలవ్వడంతో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. గురువందల పాపమ్మ (50), అంబటి సత్తెమ్మ (55), కురమాల లక్ష్మి (50)లు మృతి చెందచెందారు.

# కెసిఆర్ పథకాలను దేశవ్యాప్తంగా కోరుతున్నారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పథకాలను దేశ వ్యాప్తంగా ప్రజలు కోరుకుంటున్నారని, ప్రతి పథకంలోనూ పేదరిక నిర్మూలన తప్ప, రాజకీయ కోణం లేదని

## భారత్‌కు తెలంగాణ రోల్ మోడల్‌గా మారింది

## ధన్యవాద తీర్మానంపై వెంకటవీరయ్య, వివేకానంద

సభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం బడ్జెట్ సమావేశాలు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. సమావేశం ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగానికి దన్య వాదాలు తెలిపే తీర్మానాన్ని సండ్రవెంకట వీరయ్య ప్రవేశపెట్టగా, మరో సభ్యులు కె.వి.వివేకానంద బలపరిచారు. అనంతరం సండ్రవెంకట వీరయ్య మాట్లాడుతూ తెలంగాణ ఒకప్పుడు కరువుకు నిలయంగా ఉందని, ఇప్పుడుఅన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు. సిఎం నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభి వృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచా యన్నారు. కెసిఆర్ నిరంతర కృషితోనే సాధ్యమైందన్నారు. దేశానికి తెలం గాణ రోల్ మోడల్‌గా మారిందన్నారు. కంటి వెలుగు లాంటి కార్యక్రమాలు పం జాబ్, ఢిల్లీలో చేపడతామని ఆప్ అధినేత కేజ్రీవాల్ ప్రకటించారన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిఅండగా నిలుస్తున్నామన్నారు. దేశానికి అన్నంపెట్టే అన్న దాతగా మారిందన్నారు. దళితబంధుద్వారా ఎంతో వృద్ధిచెందుతుందన్నారు.

**కెసిఆర్ వంటి నేత ఎపికి కావాలంటున్నారు: కెపి వివేకానందా**

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి ఎక్కడా జరగడం లేదని సభ్యులు కెపి వివేకానంద అన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాతతో పోలిస్తే ఇప్పుడు విద్యుత్ సమస్యలు లేవన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి లాంటి ఏపికి ఉంటే పోలవరం పూర్తయ్యేది అన్నారు. కెటిఆర్ లాంటి మంత్రి ఉంటే తమకు సైతం ఎన్నో కంపెనీలు వచ్చేవని అక్కడ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఏపిలో ఎన్నో నగరాలు ఉన్నాయన్నారు. తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, విశాఖపట్టణం లాంటి ఉన్నాని కానీ అభివృద్ధి లేదన్నారు. తెలంగాణలో ఎంతో పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. బిజెపిలు 1984 రెండు స్థానాలతో మొదలు పెట్టారు. మళ్లీ అక్కడికే పోతారన్నారు. అభివృద్ధి జరుగుతున్న హైదరాబాద్‌పై ఐటి దాడులు ఎందుకు చేస్తున్నారన్నారు. హిడన్‌బర్గ్ స్టేట్ మెంట్ రాకముందే తాము ఎత్తిచూపామని, నవంబరు 24, 2021 ప్రధానమంత్రి శ్రీలంక ప్రధానితో ఫైట్ చేసి, ఆదాని గ్రూప్‌కు ఇవ్వాలి అంటున్నారన్నారు. వ్యాపారస్తులు, వ్యాపారంచేస్తున్న దాడులుచేస్తున్నామన్నారు. న్యాయంగా వచ్చే మొత్తాలను ఇవ్వడం లేదన్నారు. గవర్నర్ ప్రసంగం దేశం మొత్తం అర్థమవుతుందని, కానీ తెలంగాణలో ఉన్న ప్రతిపక్షాలకు అర్థం కావడంలేదన్నారు. దేశవ్యాప్తంగా కెసిఆర్ లాంటి నాయకులు కావాలని కోరుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఐటి దాడులు ఉద్దేశ్యపూర్వకమైనవే అన్నారు. దేశంలో హైదరాబాద్ మినహా ఏ నగరంలో అభివృద్ధి జరగడం లేదని, రాష్ట్ర అభివృద్ధి, హైదరాబాద్ ప్రగతిని అడ్డుకునేందుకు ఐటి దాడులు అన్నారు. కేంద్రం ఆదాని లాంటి వాళ్లకు లబ్ది చేకూరుస్తుందన్నారు. కాగా ఆదాని సంస్థల వ్యవహారం, రాష్ట్రంలో ఐడి దాడులపై మాట్లాడుతున్న సందర్భంగా బిఆర్‌ఎస్, బిజెపి సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుతంది. ఈ సందర్భంగా స్పీకర్ జోక్యం చేసుకుని గవర్నర్ ప్రసంగంపై దన్యవాదలు తెలిపే అంశంపై మాట్లాడాలన్నారు. అయితే ఇది తెలంగాణ అభివృద్ధికి సంబంధించిదని, కేంద్రం అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. ప్రధానమంత్రి సన్నిహితులకు సంబంధించిన సంస్థలపై ఈడి, ఐటి దాడులు ఉండవన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 4,236 మంది

## 365 మందికి జైలు, 3,680 మందికి జరిమానాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జంట నగరాలలో మద్యం తాగి వాహనాలను నడిపే వారిని కట్టడి చేసేందుకు పోలీసులు ఓవైపు వరుసగా డ్రంకన్ డ్రైవ్ దాడు లు నిర్వహిస్తున్నా మరోవైపు మందు బాబుల ఆగడాలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి. గత జనవరి నెలలో నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రం కన్ డ్రైవ్ దాడుల్లో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ 4236 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వీరందరిని ఎర్రమంజిల్‌లోని కోర్టులో హాజరు పరచగా ఇం దులో 365 మందికి కోర్టు జైలు శిక్ష విధించగా 3680 మందిపై ఛార్జిషీట్ దాఖలు చేశారు.

కాగా ఇందులో నలుగురికి 15 రోజులు, ఒకరికి 12 రోజులు, ఏడుగురికి 10 రోజులు, ఆరుగురికి ఎనిమిది రోజులు, 10 మందికి వారం రోజులు, 28 మందికి ఆరు రోజులు, 72 మం దికి ఐదు రోజులు, 76 మందికి నాలుగు రోజులు, 64 మందికి మూడు రోజులు, 86 మందికి రెండు రోజులు, 11 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించారు. జైలు శిక్ష పడ్డ వారిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఇదే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెళుతూ 537 మంది దొరికిపోగా వీరికి ఆరు లక్షల 14 వేల రూపాయలు, 112 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ ప ట్టుబడగా వీరికి 4500 రూపాయలు, నంబర్ ప్లేట్లను మార్చిన నేరంలో 23 మంది దొరికిపోగా వీరికి 31,400 రూపాయలు, తీవ్రమైన ధ్వని కాలుష్యం వెదజల్లుతున్న ఘటనలో ఒకరు పట్టుబడగా అత నికి 1100 రూపాయలు, పత్రాలు లేకుండా

వాహనాలు నడుతున్న కేసులో దొరికిపోయిన ఇద్దరికి 3400 రూపాయలు, ఇతర కే సుల్లో 44 మంది పట్టుబడగా వారికి 48,200 రూపా యల జరిమా నా విధించారు. మొత్తం మీద మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి కోర్టు 94,16, 560 రూపాయల జరిమానా విధించింది.

# బిసిల ఆత్మగౌరవ భవనాలకు సర్కారు చేయూత

**హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వంజరి కులస్థుల అభ్యున్నతికి ప్రభు త్వం తమ వంతు కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ పేర్కొ న్నారు. ఈ మేరకు ఉప్పల్ భగాయత్‌లో వంజరి కుల ఆత్మగౌరవ భవనం భూమి పూజలో మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్, బిసి కమిషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, బేతి సుభాష్‌రెడ్డి, డిప్యూటి మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి తదితరులతో కలిసి ఆయన భూమి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లా డుతూ ప్రభుత్వం వెనుక బడిన వర్గాలకు భూమి కేటా యించి భవనాలు నిర్మిస్తుం దని, అన్ని వర్గాలకు తమ వంతు చేయూత అందిస్తుం దన్నారు. వంజరి కులస్థులకు ఆత్మ గౌరవ భవనానికి ఉప్పల్ భగాయత్‌లో ఒక ఎకరా స్థలం, రూ.కోటి నగదు మం జూరు చేసినట్లు తెలిపారు. మంత్రి శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో అన్ని కుల సంఘాలకు భవనాలు నిర్మించి వారికి చేయూత అందిస్తు న్నామ న్నారు.

ప్రభుత్వం కేటాయిం చిన స్థలంలో దాతల సహకా రంతో ఇందులోనే కల్యాణ మండపం, హాస్టల్ నిర్మించు కోవాలని సూచిం చారు. పేద విద్యార్థు లకు హాస్టల్ ఎంతో ఉపయోగ పడుతుందని, ప్రభు త్వం నుంచి పూర్తి సహకారం ఉం టుందని తెలిపారు.

ఈ సందర్భంగా వంజరి సంఘం ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ చేశారు. దాతల సహకా రంతో భవనం నిర్మించు కోవాలని చెప్పారు. కల్యాణ మండపం, పేద విద్యార్థులకు హాస్టల్ కూడా ఏర్పాటు చేయాలని సూచిం చారు. త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.

# సింగపూర్‌కు తరలి వెళుతున్న చైనా సంపన్నులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** అలీ బాబా గ్రూప్ అధినేత జాక్‌మా చైనా కుబేరుల్లో ఒకరు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై మాట తూలినందుకు అక్కడి ప్రభుత్వం కక్షగట్టింది. ఆయన వ్యాపారాలపై ఉక్కుపాదం మోపింది. దీంతో భారీగా సంపదను కోల్పోవడమే గాక పరాయి దేశమైన జపాన్‌లో తలదాచుకోవాల్సి వచ్చింది. రేపు ఇదే పరిస్థితి తమకెందుకని చైనా కుబేరులు సందేహిస్తున్నారు. దీంతో సింగపూర్‌కు మకాం మార్చేస్తున్నారు. వ్యాపారాల్లో ఇన్నాళ్లు కూడబెట్టుకున్న సంపదను కాపాడుకునేందుకు సింగపూర్‌కు వెళ్లిపోతున్నారు. ఇటీవల చైనాకు చెందిన సంపన్న వర్గాలు సింగపూర్ తరలిపోతున్న ఉదంతాలు వెలుగుచూస్తున్నాయి. టెక్ బిలియనీర్లు, కుబేరులపై అక్కడి ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండడం, అణచివేతలకు పాల్పడుతుండడం, మూడేళ్ల జీరో కొవిడ్ పాలసీ కారణంగా వారు పన్నుల స్వర్గధామంగా ఉన్న సింగపూర్‌కు పయనమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలువురు సింగపూర్కుఉ టికెట్లు బుక్ చేసుకున్నారని తెలిసింది.

సింగపూర్‌లో గత ఆరు దశాబ్దా లుగా ఒకే ప్రభుత్వం అధికారంలో ఉంది. అక్కడ కార్మిక సమ్మెలు, వీధుల్లో ఆందోళ నలపై నిషేధం ఉంది. పన్నుల శాతం కూడా చాలా తక్కువ. దీనికి తోడు చైనా వాసులే ఎక్కువగా సింగపూర్‌లో నివసిస్తుండడం కలిసొచ్చే అంశం. దీంతో ఎక్కువ మంది సంపన్నులు సింగపూర్‌ను గమ్యస్థానంగా మార్చుకుంటున్నారట. సింగపూర్‌లో ఖరీదైన గృహాల్లో నివసిస్తూ, ఖరీదైన కార్లలో తిరుగుతూ విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేస్తున్నారని సింగపూర్‌లోని కొందరు వ్యాపారులు చెబుతున్నారు. చైనా కమ్యూనిస్టు ప్రభుత్వంపై అక్కడి బిలియనీర్లకు నమ్మకం లేకపోవడమే సింగపూర్ తరలిపోవడానికి ముఖ్య కారణమంటున్నారు. జాక్‌మా వంటి పరిస్థితి తమకొద్దని రాబోయే తరాల వారికి సంపదను అందించిన వారమవుతామని చైనా సంపన్నులు భావిస్తున్నారు. నేను ఇక్కడే ఉంటే నా సొమ్ము నాదే అవుతుంది అని ఓ చైనా సంపన్నుడు వ్యాఖ్యానించడం బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. చైనాకు చెందిన అతిపెద్ద హాట్‌పాట్ చైనా హైదిలావ్ వ్యవస్థాపకుల్లో ఒకరు ఇటీవలే సింగపూర్‌లో కుటుంబ కార్యాలయాన్ని తెరిచారు.

సాధారణంగా కోట్ల రూపాయల వ్యాపారాలు చేసే సంపన్న కుటుంబాలు, తమ కోసం ఏర్పాటు చేసుకునే ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కంపెనీలనే కుటుంబ కార్యాలయాలుగా పేర్కొంటారు. ఆ కుటుంబానికి దేశ, విదేశాల్లో ఉన్న పెట్టుబడులను ఈ కార్యాలయం పర్యవేక్షిస్తుంది. కుటుంబ సంపదను మరింత పెంచి తర్వాతి తరాలకు అందించటం వీటి ఆసలు లక్ష్యం. 2020లో సింగపూర్‌లో 400 కుటుంబ కార్యాలయాలు ఉండగా, 2021 నాటికి ఆ సంఖ్య 700కు చేరింది. త్వరలోనే ఈ సంఖ్య 1500కు చేరబోతోందని సింగపూర్‌లోని ఓ ప్రైవేట్ వెల్త్ మెనేజ్‌మెంట్ కో హెడ్ అంచనా వేశారు. కొత్తగా ఏర్పాటయ్యే ప్రతి రెండు కుటుంబ కార్యాలయాల్లో ఒకటి చైనాకు చెందిన సంపన్నులే ఏర్పాటు చేసినా తాను ఆశ్చర్యపోనని పేర్కొన్నారు. మరోవైపు చైనా, వాషింగ్టన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు సైతం చైనా కుబేరులను కలవరపెడుతున్నాయని పలువురు ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.

# బాల్యవివాహాలపై అసోం ఉక్కుపాదం

## 2259 మంది అరెస్టు, నాలుగువేలకు పైగా కేసులు నమోదు




**గువాహాతి, ఫిబ్రవరి 4:** బాల్యవివాహాలపై అస్సోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపి భారీ ఎత్తున అరెస్టుచేస్తుండటంతో ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయింది. ఇప్పటివరక 2250 మందిని పోలీసులు అరెస్టులుచేసారు. ధుబ్రిజిల్లాలోమరింత ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. మహిళలే పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలుచేపట్టారు. వెంటనే అరెస్టుచేసిన తమ భర్తలు, కుమారులను విడుదలచేయాలనివారు పట్టుబట్టారు. తమర్హపోలీస్‌స్టేషన్ ఎదుట తీవ్రనిరసన వ్యక్తంచేసారు. ఇప్పటికిప్పుడు ఒక్కశనివారంరోజునే అస్సోం పోలీసులు 139 మందిని అరెస్టులుచేసారు. వెంటనే తమకుటుంబసభ్యులను విడుదలచేయాలనికోరారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ముందురోజే బాల్యవివాహాలపై ఉక్కుపాదంమోపుతామని, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మరో ఆరురోజులపాటు ఈ కఠిన కార్యాచరణ అమలవుతుందన ఇకూడాప్రకటించారు. ఇప్పటివరకూ 2257 మందిని పోలీసులు అరెస్టుచేసారు. కేవలం పురుషులనే ఎందుకు అరెస్టులుచేస్తున్నారని, దీనివల్ల మాకు రోజువారి భృతి కొరవడుతోందని మహిళలు నిరసన తెలుపుతున్నారు. బార్పేటనుంచి వచ్చిన మహిళ నిరసనలో పాల్గొంటూ తన కొడుకు ఒక మైనర్ బాలికను లేపుకుని పోయాడని, ఆతడు తప్పుచేసాడని,

అయితే నా భర్తను ఎందుకు అరెస్టుచేయాలని ప్రశ్నించింది. మాకోడలికి పెళ్లినాటికి 17 ఏళ్ల వయసుందని, ఇపుడు ఆమెకు 19 ఏళ్ల ఐదునెలలవయసుందని, ఇపుడు గర్భవతి అని భర్తను అరెస్టుచేస్తే ఇపుడు ఆమెను ఎవరుచూస్తారని ప్రశ్నించారు. మొత్తం 2257 మందిని అరెస్టుచేసిన అస్సోం పోలీసులు 4004 కేసులునమోదుచేసారు. ఈ జాబితాలో ఎనిమిదివేలమందికిపైగా నిందితులున్నారని, ఈ స్పెషల్‌డ్రైవ్ కొనసాగుతుందని ప్రకటించారు. అలాగేపోలీసులు 51 మంది పురోహితులు, ఖాజీలను కూడా అరెస్టుచేసినట్లు తెలిపారు. వీరంతా మతపరంగా ఈ శుభకార్యాలునిర్వహించారన్నారు. బిశ్వనాథ్‌జిల్లాలోనే 137 మంది అరెస్టుకాగా ధుబ్రిలో 126, బక్సాలో 120, బార్పేటలో 114, కోక్రజార్‌లో 96 మందిని అరెస్టులుచేసినట్లు తెలిపారు. 14 ఏళ్లలోపు మైనర్లను వివాహంచేసుకుంటే వారిని పోక్సో చట్టంకింద చర్యలు తీసుకోవాలని కేబినెట్ నిర్ణయించింది. 2006 బాల్యవివాహాల రద్దుచట్టం కింద 14నుంచి 18 ఏళ్లలోపు వారిని పెళ్లిచేసుకుంటే కఠిన చర్యలు తీసుకోవాలనినిర్ణయించారు. మహిళలకు జరుగుతున్న ఈ అన్యాయంపై సిఎం హిమంత బిశ్వశర్మ కఠిన కార్యాచరణ అమలుచేస్తున్నారు. శిశుమరణాలు అస్సోంలోనే ఎక్కువ సంభవిస్తున్నాయి. బాల్యవివాహాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రాష్ట్రంలో రిజిష్టరు అవుతున్న వివాహాల్లో 31శాతం బాల్యవివాహాలేనని తేలింది.

# ప్రపంచదేశాల్లో 67.61కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 67.70 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 4:** ప్రపంచదేశాల్లోకరోనా తన జూలు విదిలిస్తూనే ఉంది. చిన్న చిన్న దేశాల్లో అయితే వాక్సిన్ సక్రమంగా పంపిణీ కాకపోవడంతో ఈ వైరస్ భయాలు మరింతపెరిగాయి. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.61 కోట్లమందికికరోనాసోకి 67.70 లక్షలమంది చనిపోయారు. మరో 41,705 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 64.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.09 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.49 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.07లక్షలమందిచనిపోయారు. మరో 6501 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8520 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.95 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 15.30 లక్షలవరకూ మరణాలు సంభవించాయి. మరో 15,832 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 19.75 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా కేసులునమోదుకాగా మరో 13.48 లక్షలమందిచనిపోయారు. మరో 10,227 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.58కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,29,925 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికి వైరస్ సంక్రమించి 2,58,523 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,56,673 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్ల మందికిపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాక మరో 1.36 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు.

# భారత్‌తో సవాల్ వద్దు

## అదానీ పతనంపై పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా



**ముంబయి, ఫిబ్రవరి 4:** ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటారు. వర్తమాన అంశాలు, హాస్యం పండించే దృశ్యాలు, స్ఫూర్తి నింపే వాక్యాలు నెట్టింట్లో షేర్ చేస్తుంటారు. తాజాగా అదానీ గ్రూప్ షేర్ల పతనంపై స్పందించారు. పరోక్షంగా ఆ సంస్థకు మద్దతుగా మాట్లాడారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలని భావిస్తున్న ఆశయాలను ప్రస్తుతం వ్యాపార రంగంలో ఎదురవుతున్న సవాళ్లు దెబ్బతీస్తాయా? అని అంతర్జాతీయ మీడియా ఊహాగానాలు చేస్తోంది. నేను నా జీవిత కాలంలో భూకంపాలు, కరవుకాటకాలు, యుద్ధాలు, ఉగ్రదాడులు, మాంద్యం పరిస్థితులను చాలినన్ని చూశాను. వాటిని చూసిన అనుభవంతో నేను చెప్తున్నాను. ఎప్పుడూ భారత్‌కు సవాళ్లు విసరకండి అని మహీంద్రా ట్వీట్ చేశారు. వేల సంవత్సరాల నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్న భారతదేశం ఏనాడు చెక్కుచెదరకుండా ముందుకు దూసుకుపోతున్న విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికతో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపేందుకు గౌతమ్ ఆదానీ పలు చర్యలకు ఉపక్రమించినట్లు బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. ఈ మేరకు రుణదాతలతో చర్చలు ప్రారంభించినట్లు సమాచారం. రుణ చెల్లింపులను ముందుగానే చేసేసి తనఖా పెట్టిన షేర్లను విడిపించుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

# అమెరికాలో రెండో నిఘా బెలూన్

## గుబులు పుట్టిస్తున్న చైనా గూఢచర్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 4:** చైనాకు చెందిన నిఘా బెలూన్లు అగ్రరాజ్యం అమెరికాకు గుబులు పుట్టిస్తున్నాయి. మోంటానా రాష్ట్ర గగనతలంలో ఓ భారీ బెలూన్ కనిపించగా తాజాగా లాటిన్ అమెరికాలో మరో దాన్ని గుర్తించినట్లు పెంటగాన్ వెల్లడించింది. లాటిన్ అమెరికా గగతలం మీదుగా ఓ బెలూన్ ప్రయాణిస్తున్నట్లు సమాచారం అందింది. అది చైనాకు చెందిన మరో గూఢచర్య బెలూన్ అని మేం అంచనా వేస్తున్నాం. ప్రస్తుతానికి ఇంతకంటే సమాచారం లేదు అని పెంటగాన్ మీడియా కార్యదర్శి బ్రిగేడియర్ జనరల్ ప్యాట్ రైడర్ వెల్లడించారు. బెలూన్ మూడు బస్సుల పరిమాణంలో ఉన్నట్లు పెంటగాన్ తెలిపింది. ఇది మరికొన్ని రోజుల అమెరికా గగనతలంలోనే ప్రయాణించే అవకాశాలున్నట్లు వెల్లడించింది. బెలూన్ ప్రయాణాన్ని ట్రాక్ చేస్తున్నాం. ఇందులో నిఘా సామర్థ్యమున్న పేలోడ్‌లు ఉండవచ్చని అంచనా వేస్తున్నాం. ప్రస్తుతం ఇది తూర్పు వైపుగా పయనిస్తోంది అని రైడర్ వెల్లడించారు. ఈ బెలూన్‌ను కూల్చేయాలా లేదా అన్నదానిపై చర్చలు జరుగుతున్నట్లు పెంటగాన్ వెల్లడించింది. ఈ బెలూన్ ఉత్తర అమెరికా రాష్ట్రాల్లోని భద్రతాపరంగా సున్నితమైన స్థావరాల మీదుగా ప్రయాణిస్తుండటం కలవరపెడుతోంది. బెలూన్ ఘటనపై అధ్యక్షుడు జో బైడెన్‌కు పెంటగాన్ సమాచారమిచ్చింది.



పరిస్థితులను ఆయన ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. అయితే ఈ వివాదంపై స్పందించిన చైనా అది ఒక పౌర గగననౌక అని తెలిపింది. వాతావరణ పరిశోధనల కోసం దానిని తామే ప్రయోగించామని, గాలుల ప్రభావంతో దశ తప్పి అమెరికా గగనతలంలోకి వచ్చిందని వివరించింది. దీనిపై శ్వేతసౌధం మీడియా కార్యదర్శి కెరీన్ జీన్ పెర్రీ స్పందిస్తూ చైనా పొరబాటును అంగీకరించొచ్చు. కానీ మా గగనతలంలోకి ఈ బెలూన్ రావడం మా సార్వభౌమ త్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే. దీన్ని మేం ఎన్నటికీ అంగీకరించబోం అని వెల్లడించారు. అమె రికా, చైనా మధ్య ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ ఈ నిఘా బెలూన్ ఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. అణు క్షిపణుల ప్రయోగ కేంద్రం ఉన్న మోంటానాలో ఈ బెలూన్ కనిపించడంతో అమెరికా దీన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ తన చైనా పర్యటనను అర్థాంతరంగా వాయిదా వేసుకోవడం గమనార్హం. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు మరింత తీవ్రంగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు - 21 మందితో కాంగ్రెస్ జాబితా

**కోహిమా, ఫిబ్రవరి 4:** నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ప్రధాన రాజకీయపార్టీ కాంగ్రెస్ 21 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. దిమాపూర్‌వన్‌నుంచి రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్‌కె.థేరిని పోటీకి దించుతోంది. కేంద్రఎన్నికల కమిటీ సమావేశం అనంతరం పార్టీ చీఫ్ మల్లి ఖార్జున్‌ఖర్గే ఈ జాబితాను రాష్ట్ర కమిటీకి విడుదలచేసారు. కేంద్ర ఎన్నికల కమిటీ ఆధ్వర్యంలోనే రాష్ట్రంలో ఎన్నికలకు జాబితాను రూపొందిస్తున్నట్లు వెల్లడయింది. పిసిసి చీఫ్‌తోపాటే ఇతర అభ్యర్థులు ఎస్ అమెంతో చిస్టిని దిమా పూర్‌రెండో నియోజకవరనం లాసుష్‌ను దిమా పూర్ మూడో నియోజ కవర్గం, అకవి జిమ్మోమిని ఘాస్పాని ఒకటో నియోజకవర్గం, రోజీ థామ స్‌ను ఎస్‌టి నియోజకవర్గం టెన్నీ నుంచి పోటీకి దించుతున్నట్లు ప్రకటించింది.



# ఉచిత చీరెలపంపిణీలో తొక్కిసలాట నలుగురు మృతి పలువురికి గాయాలు

**చెన్నై, ఫిబ్రవరి 4:** తమిళనాడులో విషాదం చోటుచేసుకుంది. ఉచిత చీరెలకోసం వెళ్లిన నలుగురు మహిళలు మృత్యువాతపడ్డారు. తిరువత్తూరులో జిల్లా వాణియంబాడిలోని జిన్నాపాలెం వద్ద మురుగన్ తైపుసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓప్రైవేటుసంస్థ మహిళలకు ఉచిత చీరెల పంపిణీచేపట్టింది. చీరలకోసం ఉచిత టోకెన్లుపొందేందుకు చుట్టుపక్కల గ్రామాలనుంచి సుమారు రెండువేలమంది మహిళలు తరలివచ్చారు. అయితే టోకెన్లకోసం మహిళలు ఒక్కసారిగా ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఊపిరాడక 16మంది మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. వీరిని వెంటనే వాణియంబాడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో నలుగురు మహి ళలు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. తీవ్ర గాయాలపాలయిన మరో 12 మంది మహిళలు ఆసుపత్రిలోచికిత్స పొందుతున్నారు.

# చిలీ అటవీప్రాంతంలో కార్చిచ్చు - 13 మంది సజీవదహనం

**శాంటియాగో, ఫిబ్రవరి 4:** దక్షిణ అమెరికా దేశం చిలీ అటవీప్రాంతాల్లో కార్చిచ్చు చెలరేగింది. భారీగా మంటలు ఎగిసిపడుతుండటంతోప్రాణాలు కోల్పోతున్నారు. వేసవి వేడిగాలులు కారణంగా దక్షిణమధ్య చిలీ అటవీప్రాంతంలో చెలరేగిన మంటల్లో 13 మంది కాలిబూడిద అయ్యారు. రాజధాని శాంటియాగోకు దక్షిణంగా సుమారు 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న బయోబియోలోని శాంటా జువానా పట్టణంపరిసరప్రాంతాల్లో మంటలను అదుపుచేసేక్రమంలో అగ్నిమాపక సిబ్బందితో సహా 11 మంది చనిపోయినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. లా అరౌకానియా దక్షిణప్రాంతంలో మంటలను అదుపుచేసే క్రమంలో అత్యవసర సర్వీసెస్ హెలికాప్టర్ కూలిపోయింది. ఈఘటనలో పైలట్ మెకానిక్ ఇద్దరుమరణించారు. అడవుల్లో కార్చిచ్చు కారణంగా 13 మందిమరణించినట్లు చిలీ ప్రభుత్వంప్రకటించింది. ఇప్పటివరకూ 14 వేల హెక్టార్ల విస్తీర్ణంలో అడవికి మంటలు వ్యాపించినట్లు పేర్కొంది. బయోబియో పొరుగున్న ఉన్న నబుల్‌రాష్ట్రాల్లోని వ్యవసాయం, అటవీప్రాంతాలకు విప త్తు పొంచి ఉందని ప్రకటించిన ప్రభుత్వం సైనికులు, అదనపు వనరులను మొహరిస్తోంది. వేసవి తీవ్రత ఎక్కువగ ఆఉండటంవల్ల దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో మంటలు చెలరేగాయని, వందలాది గృహాలు దెబ్బతిన్నాయని చిలీ ప్రభుత్వంప్రకటించింది. రాబోయే రోజుల్లోపరిస్థితులు మరింతప్రమాదకరంగా మారేసూచనలున్నాయని అధికారులు ఆందోళన చెందుతున్నారు. దేశంలోని 151 ప్రనాంతాల్లో మంటలు చెలరేగగా 65 చోట్ల అదుపులోకి వచ్చాయి. 39 ప్రాంతాల్లో భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపుచేసేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషిచేస్తున్నారు. చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ కార్చిచ్చు వ్యాపించిన న్యూబుల్, బయోబియోల్‌ప్రాంతాల్లో పర్యటించారు. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు ఈకుట్రలుచేసినట్లు ఆయన అనుమానాలు వ్యక్తంచేసారు. మంటలను అదుపుచేసేందుకు బ్రెజిల్, అర్జెంటీనా సహకారంతో 63 విమానాలను సిద్ధంచేసారు. ముప్పు పొంచి ఉన్న ప్రాంతాలప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలి స్తుండగా పునరావాసకేంద్రాల్లో ఉండేందుకు కొందరు నిరాకరిస్తున్నారు.



# మూడో దశ ఇ - కోర్టు ప్రాజెక్టుకు ఏడువేల కోట్లు

## చీఫ్ జస్టిస్ డా.డి వై చంద్రచూడ్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** దేశవ్యాప్తంగా ఈకోర్టులప్రాజెక్టుకోసం కొత్త బడ్జెట్‌లో ఏడువేల కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపినట్లు చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ తెలిపారు. న్యాయస్థానాలు దేశంలోని ప్రతి పౌరునికి చేరువ అవుతున్నాయన్న భావనతో న్యాయవ్యవస్థలోని సంస్థలను మరింత సమర్థవంతంగానిర్వహించేందుకు ఈకోర్టులప్రాజెక్టు ఎంతో మేలుచేస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు 73వ వార్షికోత్సవం సందర్భంగా సిజె మాట్లాడుతూ కొవిడ్ 19 మహమ్మారికాలంలో సర్వోన్నత న్యాయస్థానం విడియోకాన్ఫరెన్సింగ్ విదానంలోకేసులు విచారించిందని, దీనివల్ల న్యాయవ్యవస్థ సత్వరమే ప్రజలకు చేరువయినట్లు ఆయన తెలిపారు. ఇటీవలి బడ్జెట్‌లోనే కేంద్ర ప్రభుత్వం ఏడు వే లకోట్లు కేటాయించింది. మూడోదశ ఈకోర్టులప్రాజెక్టుకు ఈ నిధులు వినియోగిస్తారన్నారు. 2020 మార్చి 23నుంచి అక్టోబరు 2022 వరకూ సర్వోన్నత న్యాయస్థానం 3.37 లక్షలకేసులు విడియోకాన్ఫరెన్సింగ్‌ద్వారా విచారణచేసినట్లు చెప్పారు. విడియోకాన్ఫరెన్సింగ్ విచారణ వ్యవస్థను మరింతగా ఆధునీకరించామని సాంకేతిక మౌలికవనరులను వినియోగించి హైబ్రిడ్ విధానంలోకేసులు విచారణచేస్తున్నట్లు తెలిపారు. సింగపూర్ చీఫ్‌ఝస్టిస్ సుందరేశ్ మీనన్ ఈ వార్షికోత్సవంలో ప్రనత్యేక అతిధిగాపాల్గొన్నారు. మారుతున్న ప్రపంచంలో న్యాయవ్యవస్థ పాత్ర అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. సింగపూర్‌సుప్రీంకోర్టు కూడా 1950 జనవరి 28వ తేదీనే భారత్ సుప్రీంతోపాటే ఆవిర్భవించింది. దేశానికిజనవరి 26వ తేదీ గణతంత్ర వ్యవస్థ ఏర్పడిన రెండురోజులకే భారత్ సుప్రీంకోర్టు ఏర్పాటుజరిగింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 124

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,250

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 124 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,250కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,713 మంది కోలుకోగా 1792 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,181కి చేరగా,79,88,684 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,810కి చేరింది.అందులో 67,57,036మంది కోలుకున్నారు. 71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.005 చేరింది.అందులో 40,32,554మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,671కి చేరింది.అందులో 35,56,593 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.




# సన్నీలియోన్ ఫ్యాషన్ షో వేదిక వద్ద బాంబుపేలుడు

**ఇంఫాల్, ఫిబ్రవరి 4:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో శక్తిమంతమైన బాంబు పేలుడుసంభవించింది. రాజధాని ఇంఫాల్‌లో ఓ ఫ్యాషన్ షో జరుగుతున్న వేదికకు సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇదే ఫ్యాషన్ షోలో బాలీవుడ్ నటి సన్ని లియోన్ పాల్గొనాల్సి ఉంది. వేదికకు కేవలం 100 మీటర్ల దూరంలోనే బాంబు పేలుడు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి హానీ జరగలేదని తెలిపారు. పేలింది ఐఇడినా లేదా గ్రనేడా అన్నది ఇంకా స్పష్టం కాలేదని చెప్పారు. కాగా ఈ పేలుడుకు బాధ్యత వహిస్తూ ఇంతవరకు ఏ తీవ్రవాద సంస్థ ప్రకటనలు చేయలేదని అధికారులు వెల్లడించారు. మణిపూర్, ఖాదీ, చేనేత వస్త్రాలతో పాటు రాష్ట్ర పర్యాటకాన్ని ప్రచారం చేసే ఉద్దేశంతో ఈ ఫ్యాషన్ షో ఏర్పాటు చేసింది. ఇందులో సన్నీ లియోనీ పాల్గొనన్నారు. అయితే ఈ ఫ్యాషన్ షోను కొన్ని అతివాద సంఘాలు నిషేధించాయి. అవే ఈ బాంబు పేలుడుకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ప్రస్తుతం దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తల్లిదండ్రులు అవుతున్న తొలి ట్రాన్స్‌జెండర్ జంట

**తిరువనంతపురం, ఫిబ్రవరి 4:** కేరళకు చెందిన ఓ ట్రాన్స్ జెండర్ జంట తాము తల్లిదండ్రులం కాబోతున్నామంటూ సోషల్ మీడియాలో ఘనంగా ప్రకటించుకుంది. దేశంలో ఓ ట్రాన్స్ జెండర్ పురుషుడు గర్భం దాల్చడం ఇదే తొలిసారని వారు పేర్కొన్నారు. జియా, జహాద్‌లు గత మూడేళ్లుగా సహజీవనం చేస్తున్నారు. వైద్య ప్రక్రియల ద్వారా జియా మహిళగా మారారు. ఇక ఆమె సహచరుడు జహాద్ పిల్లలు కనడం కోసం లింగమార్పిడి శస్త్ర చికిత్సను వాయిదా వేసుకున్నారు. తల్లిదండ్రులు అవుదామని వారు నిర్ణయించుకున్నాక వైద్యులను సంప్రదించారు. అప్పటికి జహాద్ వక్షోజాలను వైద్యులు శస్త్రచికిత్స చేసి తొలగించారు. కానీ గర్భసంచి ఇంకా తొలగించకపోవడంతో జహాద్ గర్భం దాల్చొచ్చని డాక్టర్లు చెప్పారు. దీంతో జహాద్ లింగమార్పిడి ఆపరేషన్‌ను వాయిదా వేసుకున్నారు. జహాద్ గర్భంతో ఉన్న ఫొటోలు ఆ జంట సోషల్ మీడియాలో పంచుకుంది. మార్చిలో ప్రసవం ఉంటుందని వైద్యులు డేట్స్ ఇచ్చారు. ఇక బిడ్డకు మిల్క్ బ్యాంక్ నుంచి సేకరించిన ఆపలను పడతామని ఆ జంట పేర్కొంది. జియా, జహాద్‌లు తమ జీవితాలకు సంబంధించిన పలు విషయాలను పంచుకున్నారు. తాను పుట్టుకతో పురుషుడినైనా తల్లి కావాలనే స్త్రీ సహజవాంఛ చిన్నప్పటి నుంచే ఉండేదని జియా పేర్కొన్నారు. ఇక జహాద్ తండ్రి కావాలని కోరుకునే వాడని చెప్పుకొచ్చారు. తొలుత తాము ఓ బిడ్డను దత్తత తీసుకుందామని ప్రయత్నించినా చట్టపరమైన సమస్యలు ఎదురుకావడంతో తామే గర్భం దాల్చేందుకు నిర్ణయించుకున్నామని జహాద్ పేర్కొన్నారు. ఇంతకాలం తమకు మద్దతుగా నిలిచిన స్నేహితులు, శ్రేయోభిలాషులకు వారు సోషల్ మీడియా వేదికగా ధన్యవాదాలు తెలిపారు.



# ఆర్‌విఎంల ప్రతిపాదన ఏదీలేదు

## లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి కిరన్ రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** రానున్న ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ఏదీ కూడా పరిశీలనలో లేదని కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరెన్‌రిజిజు పేర్కొన్నారు. అలాగే ఈ మెషిన్లను ప్రవాసభారతీయులకోసం అమలుచేయాలన్న ప్రతిపాదన కూడా చర్చించలేదని మంత్రి లోక్‌సభలో ప్రశ్నోత్తరాలమధ్య జవాబిచ్చారు. ఎన్నికల సంఘం అందచేసిన వివరాలప్రకారం ఇప్పటివరకూ ఎలాంటి రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌యంత్రాలను వినియోగించాలన్న ప్రతిపాదన ప్రభుత్వానికి రాలేదని, ఈ ఏడాది కొన్ని అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగనున్నాయని, 2024లో లోక్‌సభ ఎన్నికలు కూడా జరగనున్నాయని, అయితే ఆర్‌ఆవిఎం ప్రతిపాదనలు మాత్రం ఇప్పటివరకూ ఏమీ లేవని ఆయన వివరించారు. ఎన్‌ఆర్‌ఐ ఓటర్లకోసం ఆర్‌విఎం ప్రతిపాదనలు ఎన్నికలసంఘం పంపించలేదని కూడా స్పష్టంచేసిందని రిజిజు చెప్పారు.



ప్రభుత్వరంగంలోని ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఎన్నికలసంఘం మార్గదర్శకాలను, సాంకేతికనిపుణుల కమిటీ సూచనల ప్రకారమే ప్రోటోటైప్ బహుళ నియోజకవర్గాల రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌మెషిన్‌ను అభివృద్ధిచేస్తోందని చెప్పారు. ఇందుకు సంబంధించి అన్ని రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలకు కూడా నోట్ సర్క్యులేట్‌చేసిందన్నారు. వలస ఓటర్లు, ప్రాదేశికప్రాంతంలో లేని ఓటర్లు ఈ ఆర్‌విఎంలద్వారా ఓటుహక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆర్‌విఎంలను అమలుచేయడంవల్ల బోగస్ ఓట్లు రానేరావని చెప్పారు. ప్రోటోటైప్ ఆర్‌విఎం ఇసిఐఎల్ వృద్ధిచేసిందని, ప్రస్తుత ఇవిఎంల స్థానంలో ఎంతో పటిష్టమైన ఇవిఎంలన్నారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1950 ప్రకారం వివిధ నిబంధనలను అనుసరించి వీటిని రూపొందించినట్లు అన్ని తనిఖీలు, ప్రామాణిక పరీక్షలను కూడా పూర్తిచేసినట్లు రిజిజు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆరవిఎంల ప్రతిపాదన పరిశీలనలో ఉందని, అయితే మరికొంత సమయం పడుతుందని చెప్పారు. రిమోట్ ఓటింగ్‌పరంగా ఇటీవల నిర్వహించిన అన్నిపార్టీల సమావేశంలో అభిప్రనాయాలు వచ్చాయన్నారు. రోజుమొత్తం చర్చల్లో పాల్గొన్నారన్నారు. మొత్తం 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లపైనే చర్చలునడిచాయన్నారు. కుమార్‌మాట్లాడుతూ యువత, దేశీయ వలస ప్రజలు ఈ 30 కోట్ల ఓటర్లలో ఉన్నట్లు తెలిపారు.

# డోపింగ్‌టెస్టులో పట్టుబడిన దీపాకర్మాకర్

## 21నెలలపాటు నిషేధం, వచ్చే జులైతో ముగింపు

**న్యూఢిల్లీ:** భారత స్టార్ జిమ్నాస్ట్ దీపా కర్మాకర్‌పై 21నెలలపాటు నిషేధాన్ని విధించారు. డోపింగ్‌పరీక్షల్లో ఆమె పాజిటివ్‌గా తేలింది. నిషేధిత ఉత్ప్రేరకం హిగనమైన్‌ను ఆమె వాడినట్లు పరీక్షల్లోనిర్ధారణ అయింది. ఆమె డోపింగ్‌కు పాల్పడినట్లు రుజువయిందని ఇంటర్నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటించింది. 2021 అక్టోబరు 11వ తేదీన ఆమెనుంచి శాంపిల్‌ను సేకరించారు. అప్పటినుంచి ఆమె పాల్గొన్నఅన్ని టోర్నీల్లోని ఫలితాలను డిస్క్వాలిఫైచేసారు. ఈ ఏడాదిజులై 10వ తేదీవరకూ ఆమెపై నిషేధం అమలులో ఉంటుంది. నిషేధం కారణంగా ఆమె అపారటస్ వరల్డ్‌కప్‌తోపాటు కనీసం మూడు వరల్డ్‌కప్ సిరీస్‌లకు దూరం కానుంది. సెప్టెంబరు 23నుంచి ఆంట్‌వెర్ప్‌లోజరుగుతున్న ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లోఆమె పాల్గొనే అవకాశాలున్నాయి. నిషేధంపై దీపా ట్వీట్‌చేస్తూ ఈరోజు నాకోసం నా కెరీర్‌కోసం నేనుచేసిన సుదీర్ఘపోరాటానికిముగింపు లభించిందని, 2021 అక్టోబరులో నానుంచి శాంపిల్స్ తీసుకుని పరీక్షించడానికి పంపించారని, తాను నిషేధిత పదార్థాన్ని తీసుకున్నట్లు అందులో తేలిందన్నారు. అది ఎలా నాశరీరంలోకి చేరిందో గుర్తించలేకపోయానని, నాపై రెండేళ్ల సస్పెన్షన్ విధించినట్లు వార్తలొచ్చాని, అవన్నీ తప్పుడు కథనాలని, నాశిక్షా కాలాన్ని మూడునెలలు తగ్గించారని, దీనితో 2023 జులైలో తిరిగి నాకిష్టమైన ఆటను మళ్లీ మొదలుపెడతానని దీపా కర్మాకర్ తెలిపింది.



# మేనల్లుడితో ఆఫ్రిది కుమార్తె వివాహం

**కరాచి:** పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్‌ఆఫ్రిది కుమార్తె అన్షాను ప్రస్తుత పేసర్ షాహీన్ ఆఫ్రిదికి ఇచ్చి వివాహంచేసాడు. పెళ్లికి సంబంధించిన ఫోటోలు తన ఇన్‌స్టాలో షేర్‌చేసాడు. కుమార్తెగురించి భావోద్వేగంగా వ్యాఖ్యలుచేసాడు. అన్షా షాహీన్‌షా ఆఫ్రిది నిఖా సాయంత్రం కరాచీలో జరిగింది. కెప్టెన్ బాబర్ ఆజం, మాజీ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్, ఫకర్‌జమాన్,షాదాబ్‌ఖాన్,



నసీమ్‌షాపలువురుప్రముఖులు వేడుకకు హాజరయ్యారు. సాంప్రదాయబద్ధంగాపూర్తయిందని పలువురు క్రికెటర్లు ట్వీట్‌చేసారు. కూతురు అనేది మీ తోటలో వికసించిన అందమైన పుష్పం. వాళ్ల గొప్ప ఆశీర్వాదంతో వికసిస్తారు. మీ నవ్వులో మీరుకనే కలల్లో మీరుచూపేప్రేమలో ఎప్పుడూ హృదయపూర్వకంగా తోడుంటే వ్యక్తికుమార్తె. ఒక తండ్రిగానేను నా కుమార్తెను షాహీన్‌ఆఫ్రిదికి ఇచ్చి నిఖా జరిపించాను ఇద్దరికీ అభినందనలు అని షాహిద్ పోస్టుచేసాడు. కాగా వరుడు షాహీన్‌షా స్వయానా షాహిద్ ఆఫ్రిది మేనల్లుడే కావడం గమనార్హం.పెళ్లి తర్వాత కొత్తజంట ఆన్‌షాహీన్‌ట్యాగ్‌తో వైరల్ అయింది. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్‌తరపున ప్రధాన పేసర్‌గా షాహీన్ ఆఫ్రిది బరిలోకి దిగాడు. టోర్నీలోప్రభావంచూపించినా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక్క వికెట్‌కూడా తీయలేకపోయాడు. ఆమ్యాచ్‌లో టీమిండియా స్టార్ బ్యాట్స్‌మాన్ విరాట్‌కోహ్లి 53 బంతుల్లో 82పరుగులుచేసి ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన సంగతి తెలిసిందే.



# ఉమ్రాన్‌లాంటిపేసర్లు పాక్‌లో గల్లీకొకరున్నారు..

## భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన పాక్‌క్రికెటర్ సోహైల్‌ఖాన్

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ మాజీ ఆటగాడు సోహైల్‌ఖాన్ భారత్‌పై మరోసారి తన అక్కసు వెళ్లగక్కాడు. కోహ్లిపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన సోహైల్‌ఖాన్ టీమిండియా యువపేస్‌సంచలనం ఉమ్రాన్‌మాలిక్‌ను హేళనచేసాడు. పాక్‌లో ఉమ్రాన్‌లాంటివారు గల్లీకొకరు ఉన్నారని తెలిపాడు. పాక్ దేశవాళీ క్రికెట్‌లో సుమారు 12నుంచి 15 మందివరకూ ఉమ్రాన్ వేసిన స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరని గొప్పలు పలికాడు. ఉమ్రాన్ మంచి పేసర్ బైలర్. నేను ఇప్పటికే ఒకటిరెండు మ్యాచ్‌ల్లో ఆతడి ఆటను చూసాను. ఆతడు రనప్‌కూడా అద్భుతంగా ఉంటుంది. అయితేకేవలం పేస్ ఆధారంగానే ఆతడు అద్భుత బౌలర్ అని చెప్పలేం. అలా అయితేపాకిస్థాన్ దేశవాళీలో 150నుంచి 155కంటే ఎక్కువ వేగంతో వేసే బౌలర్లుఉన్నారు. తనకు తెలిసి ప్రస్తుతం 15 మందివరకూ ఇదే స్పీడ్‌తో బౌలింగ్‌చేయగలరు. లాహెర్ క్వాలండర్స్ నిర్వహించే ట్రయల్స్‌చూస్తే ఇలాంటిపేసర్లు చాలామంది ఉంటారు. మాజాతీయ జట్టుకూడా ఉమ్రాన్‌వంటి పేసర్లతో నిండి ఉంది. షోయబ్ అక్తర్ అత్యంత వేగమైన డెలివరీ రికార్డు 161.3 వేగం రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని, ఆరోజుల్లో షోయబ్ చాలా కష్టపడ్డాడని, ఒక్కరోజులో 32రౌండ్ల రన్నింగ్‌పూర్తిచేసేవాడని, ఏ బౌలర్‌కూడా అంతసాధనచేయలేదన్నాడు. అందువల్లనే ఆతడి రికార్డు ఎవ్వరూ బ్రేక్‌చేయలేరని సోహైల్ అన్నాడు.

# పాక్‌జట్టును కాపీకొడుతున్న టీమిండియా

## పిసిబి మాజీ ఛైర్మన్ రమీజ్‌రజా



**కరాచి:** టీమిండియా బౌలింగ్ విభాగంపై పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రమీజ్‌రజా తన నోరుపారేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలింగ్ ప్రణాళికలను టీమిండియా కాపీ కొట్టిందన్నాడు. అయినా పాకిస్థాన్ బౌలింగ్‌కంటే భారత్ బౌలింగ్ చాలా బలహీనంగా ఉందన్నాడు. కొత్త ఏడాది భారత్ వరుస విజయాలతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. సొంతగడ్డపై న్యూజిలాండ్, శ్రీలంకలపై భారత్‌వన్డే, టి20 సిరీస్‌లను సొంతంచేసుకుంది. ఈ సిరీస్ విజయాలపై స్పందించిన రమీజ్‌రజా భారత్ విజయంపై తన అక్కసును వెళ్లగక్కాడు. పాక్ బౌలింగ్‌ను టీమిండియా అనుసరిస్తోందన్నాడు. రెండుజట్ల పేస్‌బౌలింగ్ ఒకేలా ఉందన్నాడు.

పాక్ బౌలింగ్ అటాక్‌ను పరిశీలించి టీమిండియా తమ బౌలింగ్ అటాక్‌సిద్ధం చేసుకుందని, హారిస్ రౌవుఫ్ మాదిరిగానే ఉమ్రాన్‌మాలిక్, షాహీన్‌షాఆఫ్రిదిలా అర్షదీప్‌సింగ్‌లు మిడిల్ ఓవర్లలో వసీమ్‌జూనియర్ మాదిరిగా హార్ధిక్‌పాండ్యాలు బౌలర్లుగా తయారువుతున్నారన్నాడు. శివమ్‌మావి సపోర్టింగ్ బౌలర్‌గా సిద్ధం చేసుకుందని, అయితేబారత్‌పేస్‌దళం పాక్‌కంటే తక్కువే కాని స్పిన్‌విభాగంఎంతోపటిష్టమైనదన్నాడు.


# తొలిమ్యాచ్ పాకిస్థాన్‌తోనే ఢీ

## ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు రెడీ



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికా దేవికగా జరిగే ఐసిసి మహిళల టి20 ప్రపంచకప్‌కు సర్వంసిద్ధం అయింది. ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 10నుంచి ప్రారంభం అవుతోంది. తొలిమ్యాచ్ కేప్‌టౌన్ వేదికగా ఆతిథ్య దక్షిణాఫ్రికాతో శ్రీలంక తలపడుతోంది. ఈమెగా ఈవెంట్‌లో మొత్తం పదిజట్లు పోటీపడుతున్నాయి. వీటిని రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్‌ఎలో ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఉంటే గ్రూప్బఇలో ఇంగ్లండ్, భారత్, పాకిస్థాన్ వెస్టిండీస్, ఐర్లాండ్‌జట్లున్నాయి. తొలిమ్యా చ్‌లోనే భారత్ పాకిస్థాన్‌తో ఢీకొడుతోంది. ఈ హైవోల్టేజి మ్యాచ్‌ఫిబ్రవరి 12న కేప్‌టౌన్‌లోజరుగుతుంది. భారత్‌జట్టు ఫిబ్రవరి 12న పాకిస్థాన్‌తోను, 15న వెస్టిండీస్‌తోను, 18న ఇంగ్లండ్, 20న ఐర్లాండ్‌జట్లతో తలపడుతున్నది. జట్టులో హర్మన్‌ప్రీత్‌కౌర్, స్మృతి మంధాన, షెఫాలివర్మ, యాస్తికభాటియా, రిచాఘోష్, జెమీమారోడ్రిగ్స్, హార్లీన్ డియోల్, దీప్తిశర్మ, దేవికా వైద్య, రాధ యాదవ్, రేణుక ఠాకూర్, అంజలి శర్వాణి, పూజావస్త్రాకర్, రాజేశ్వరి గైక్వాడ్, శిఖాపాండేలున్నారు. రిజర్వుల్లో సబ్బినేని మేఘన, స్నేహ్‌రాణా, మేఘనసింగ్‌లుంటారు. మ్యాచ్‌లన్నీ కూడా మొత్తంమూడు కేంద్రాల్లోనే జరుగుతున్నాయి. కేప్‌టౌన్, గ్కెబెర్హా, పార్ల్ వేదికలుగా ఈ మ్యాచ్‌లు జరుగుతాయి.

# ఆసీస్ పేసర్ ఆండ్రూ టై ప్రపంచరికార్డు



**పెర్త్:** టి20 క్రికెట్‌లో ఆస్ట్రేలియా పేసర్ ఆండ్రూ టైప్రపంచ రికార్డుసాధించాడు. టి20ల్లో అత్యంత వేగంగా 300 వికెట్లు తీసిన బౌలర్‌గా టై రికార్డులకెక్కాడు. బిగ్‌బాష్ లీగ్‌లో పెర్త్ స్కార్చెర్స్‌కు ఆడుతున్న టై ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై జేమ్స్ బేజ్లే ఔట్‌చేసి ఈ ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు. ఇక అరుదైన రికార్డును ఆతడు కేవం 211 మ్యాచ్‌ల్లోనే సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆఫ్ఘనిస్తాన్ స్టార్‌పేసర్ రషీద్‌ఖాన్‌పేరిట ఉండేది. రషీద్ తన టి20 కెరీర్‌లో 213 మ్యాచ్‌ల్లో 300వికెట్లు తీసాడు.తాజా మ్యాచ్‌తో రషీద్ రికార్డును బ్రేక్‌చేసాడు.ఇక ఈఘనత సాధించిన జాబితాలో మూడో స్థానంలో శ్రీలంక దిగ్గజం లసిత్‌మలింగ ఉన్నాడు. మలిం గ 222 మ్యాచ్‌ల్లో 300 వికెట్లుసాధించాడు. బిగ్‌బాష్ లీగ్ 2023 ఛాంపియన్స్‌గా పెర్త్‌స్కార్చెర్స్ నిలిచింది.పెర్త్ వేదికగా జరిగిన ఫైనల్‌లోబ్రిస్బేన్ హీట్‌పై ఐదువికెట్ల తేడాతో విజయంసాధించిన స్కార్చర్స్ ఐదోసారి టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. 176 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెర్త్ స్కార్చర్స్ ఐదు వికెట్లు కోల్పోయి ఛేదించింది. పెర్త్ టైటిల్‌సాధించడంలో ఆజట్టు కెప్టెన్ ఆష్టన్ టర్నర్ కీలకపాత్రపోషించాడు. 32బంతులు ఎదుర్కొన్న టర్నర్‌ఐదుఫోర్లు రెండు సిక్స్‌లతో 53పరుగులుచేసాడు. అదేవిధంగా చివరిలో నిక్ హాబ్సన్ ఏడు బంతుల్లో 18 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కూపర్ కన్నోలి 11 బంతుల్లో 25 నాటౌట్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు.

# వాణిజ్యం

# వొడాఫోన్ ఐడియాలో 33% వాటాకు కేంద్రం రెడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారీ అప్పుల భారంతో కనాకష్టంగా నెట్టుకొస్తున్న ప్రైవేట్ టెలికం సేవల కంపెనీ వొడాఫోన్ ఐడియాకు కేంద్రం ఉపశమనం కల్పించింది. వొడాఫోన్ ఐడియా కేంద్ర ప్రభుత్వానికి స్పెక్ట్రమ్ బకాయిలు, వీటిపై వడ్డీలు చెల్లించాల్సి ఉంది. కానీ వొడాఫోన్ వద్ద ఆర్థిక బలం లేదు. ఇప్పటికీ వార్షికంగా రూ.28 వేల కోట్ల నష్టాలను వొడాఫోన్ ఐడియా నమోదు చేస్తోంది. బకాయిలు చెల్లించలేని పరిస్థితుల్లో కంపెనీలో వాటా తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. వాటా తీసుకునేందుకు కేంద్రం లోగడే ఒకే చెప్పినప్పటికీ, ఈ విషయంలో చాలా కాలంగా ముందడుగు పడడం లేదు. దీనికి కారణంగా తనకు రావాల్సిన బకాయిల్లో కొంత భాగానికి వాటా కింద తీసుకునే ముందు వొడాఫోన్ ఐడియా ప్రమోటర్లు తమవైపు నుంచి కంపెనీలోకి తాజా పెట్టుబడులు తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వం కోరుతోంది. దీనిపై వొడాఫోన్ ఐడియా ఛైర్మన్ కుమార మంగళం బిర్లా కేంద్ర ప్రభుత్వంతో పలు మార్లు చర్చలు కూడా నిర్వహించారు. తమవైపు నుంచి రూ.20వేల కోట్ల నిధుల సమీకరణ చేపడతామని, వెంటనే 5జి సేవలు మొదలు పెడతామని ఆదిత్య బిర్లా గ్రూప్, వొడాఫోన్ పిఎల్‌సి కేంద్ర ప్రభుత్వంకు హామీ ఇచ్చాయి.




దీంతో వొడాఫోన్ ఐడియాలో 33శాతం ఈక్విటీ వాటాను కేంద్ర ప్రభుత్వం తీసుకునేందుకు అంగీకారం తెలిపింది. షేర్ల కేటాయింపు తర్వాత ప్రస్తుత ప్రమోటర్లతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా అవతరిస్తుంది. ప్రస్తుతం స్టాక్‌మార్కెట్లో వొడాఫోన్ ఐడియా షేరు ధర రూ.7.00దగ్గర ఉన్నప్పటికీ, ఒక్కో షేరును ముఖ విలువ అయిన రూ.10 చొప్పున కంపెనీల చట్టంలోని నిబంధనల కింద కేంద్ర ప్రభుత్వం తీసుకోనుంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అన్ని రకాల అనుమతులు ఇచ్చినట్లు ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. ఇప్పుడు వొడాఫోన్ ఐడియా బోర్డులోనిర్ణయం తీసుకుని, వాటాదారుల ఆమోదం తర్వాత కేంద్ర ప్రభుత్వంకు ఈక్విటీ కేటాయించాల్సి ఉంటుంది. గత డిసెంబర్ నాటికి వొడాఫోన్ ఐడియాలో ప్రమోటర్లు అయిన వొడాఫోన్ పిఎల్‌సికి 48శాతం వాటా ఉంటే, ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు 27 శాతం వాటా ఉంది.

# కొత్త పన్ను విధానంలోనూ మినహాయింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** 2023-24 బడ్జెట్లో కేంద్ర ఆర్థికమంత్రి నూతన పన్ను విధానంలో కొన్ని ఆకర్షణీయమైన ప్రతిపాదనలు చేశారు. ప్రధానంగా పన్ను రేట్ల తగ్గింపు ఇందులో ఒకటి. రూ.7 లక్షల వరకు ఆదాయం ఉంటే కొత్త పన్ను విధానంలో పన్ను చెల్లించే అవసరం లేకుండా రిబేట్ కల్పించారు. కాక పోతే పాత పన్ను విధానం, 80సిసిడి(1బి), సెక్షన్ 24, స్టాండర్డ్ డిడక్షన్ వంటి ప్రయోజనాలెన్నో ఉన్నాయి. నూతన విధానంలో వీటిల్లో చాలా వరకు ఉండవు. అందుకనే ఆర్థిక మంత్రి కొత్త పన్ను విధానంలో రూ.7 లక్షల వరకు పన్ను రిబేట్ ఇచ్చారు. సరళంగా ఉండే కొత్త పన్ను విధానంలోకి ఎక్కువ మందిని తీసుకువచ్చే లక్ష్యంతో పన్నురేట్లను తగ్గించారు. అయితే కొత్త పన్ను రేటుకు మారే వారు అందులోనూ రెండు రకాల డిడక్షన్ ప్రయోజనాలను వినియోగించుకోవచ్చు. వేతన జీవులు, పెన్షనర్లు రూ.50వేల స్టాండర్డ్ డిడక్షన్ ప్రయోజనానికి నూతన పన్ను విధానంలోనూ అర్హులు. అంటే బేసిన్ రూ.7 లక్షలకు ఇది కూడా కలుపుకుంటే రూ.7.5 లక్షల ఆదాయంపై పన్ను లేదు. స్టాండర్డ్ డిడక్షన్‌కు ఎలాంటి డాక్యుమెంట్ సమర్పించాల్సిన అవసరం లేదు. నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) అన్నది కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో నడిచే పెన్షన్ స్కీమ్. పాత పన్ను విధానంలో అయితే ఇందులో రూ.50వేలు ఇన్వెస్ట్ చేసుకుని, సెక్షన్ 80సికి అదనంగా ఈమొత్తంపై పన్ను మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే ఉద్యోగి తరపున సంస్థ చేసే జమపైనా పన్ను మినహాయింపు ఉంది. నూతన పన్ను విధానంలో కేవలం ఉద్యోగి తరపున సంస్థ అతడి ఎన్‌పిఎస్ ఖాతాకు జమ చేస్తే అప్పుడు సెక్షన్ 80సిసిడి(2) కింద పన్ను ప్రయోజనం ప్రకటించారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు దీన్ని క్లెయిమ్ చేసుకో వచ్చు. ప్రైవేట్ ఉద్యోగులు అయితే వారి మూల వేతనం, డిఎలో 10శాతం జమపై పన్ను లేకుండా చూసుకోవచ్చు. ప్రభుత్వ ఉద్యోగులు అయితే వేతనంలో 14శాతం ప్రభుత్వ జమపై పన్ను పడదు.




కొత్త పన్ను విధానం మధ్య ఉన్న వ్యత్యాసాలు పన్ను మినహాయింపులు, పన్ను తగ్గింపుల ప్రయోజనాలే. పాత పన్ను విధానంలో సెక్షన్ 80సి, 80డి, 80సిసిడి (1), 80 సిసిడి(2),

# 10కోట్లకు పెరిగిన చాట్‌జిపిటి యూజర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సాంకేతిక యుగంలో సరికొత్త సంచలనమైన చాట్‌జిపిటి అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. కృత్రిమమేధ ఆధారంగా పనిచేసే ఈ యాప్ ప్రపంచంలోనే వేగంగా విస్తరిస్తున్న యాప్‌గా అవతరించింది. ఈ చాట్‌బోట్ కేవలం 2 నెలల్లోనే 100 మిలియన్ యూజర్లను సొంతం చేసుకుంది. చాట్‌బోట్ జనవరిలో రోజుకు 13 మిలియన్ల మంది వినియోగదారులను సంపాదించుకుంది. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ సహా ఇతర సోషల్ మీడియా యాప్‌లను అధిగమించి తక్కువ సమయంలోనే 100 మిలియన్ యూజర్లను దక్కించుకున్న యాప్గఆ ఘనత సాధించింది. ఇతర యాప్‌లు ఈ మైలురాయిని చేరడానికి దాదాపుగా రెండున్నర సంవత్సరాలకు పైగా పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గతేడాది డిసెంబర్‌లోనే చాట్‌జిపిటిని తీసుకొచ్చారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు ఎలాన్ మస్క్ కూడా పెట్టుబడులు పెట్టారు. కృత్రిమమేధ సాయంతో పనిచేసే ఈ చాట్‌బోట్ యూజర్‌కు అవసరమైన సమాచారాన్ని కచ్చితత్వంతో చూపిస్తుంది. అందుకే అందుబాటులోకి వచ్చిన కొద్ది కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయింది. గత 20యేళ్లగా ఇంత వేగంగా వినియోగదారులకు చేరువైన యాప్‌లేదని యుబిఎస్ రీసెర్చ్ వెల్లడించింది. గత వారం రోజులుగా రోజుకు 25 మిలియన్ వీక్షకులు ఈ చాట్‌డాట్‌ఒపిఇఎన్‌ఎపిడాట్‌కామ్ వెబ్‌సైట్‌ను ఉపయోగిస్తున్నట్లు సమాచారం. జనవరి 31న చాట్‌జిపిటిని రికార్డుస్థాయిలో వినియోగించారు. సాధారణ రోజుల్లో 15.7 మిలియన్ల మంది ఈ యాప్‌ను ఉపయోగిస్తే, జనవరి 31న ఆ సంఖ్య 28 మిలియన్లుగా ఉందని సిమిలర్‌వెబ్ గణాంకాలు వెల్లడించాయి. చాట్‌జిపిటి వినియోగం పెరిగిపోతే గూగుల్‌తో పాటు ఇతర ఇంటర్నెట్ దిగ్గజాల వృద్ధిరేటు ఆందోళనకరంగా మారనుందన్న వార్తలు ఈ మధ్యకాలంలో ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో దీనిపై గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే గూగుల్ సెర్చ్ ఇంజిన్‌లో చాట్‌జిపిటి తరహా సేవలను పరిచయం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. చైనాకు చెందిన బైడూ కూడా సొంతంగా చాట్‌జిపిటిని అభివృద్ధి చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది.



# అదానీ పోర్ట్స్ రేటింగ్ మార్చిన ఎస్‌అండ్‌పి

**ముంబై, ఫిబ్రవరి 4:** గ్లోబల్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్‌అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్ అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై లిమిటెడ్, అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ రేటింగ్ ఔట్‌లుక్‌ను సవరించినట్లు తెలిపింది. "గవర్నెన్స్ రిస్కులు, పెద్ద అదానీగ్రూప్‌కు నిధుల సవాళ్ల కారణంగా అదానీపోర్ట్స్, అదానీ ఎలక్ట్రిసిటీ ముంబై క్రెడిట్ ప్రొఫైల్ క్షీణించే ప్రమాదముందని" అది పేర్కొంది. అదానీ గ్రూప్‌కు ముఖ్యమైన పాలనాపరమైన సమస్యలు ఉన్నాయని షార్ట్ సెల్లర్ నివేదిక పేర్కొంది. వీటిలో చాలా వరకు వాటాదారుల స్థాయిలో బహిర్గతంచేయడం అదానీగ్రూప్ ఎంటిటీల ఈక్విటీ, బాండ్ ధరలలో భారీ పతనానికి కారణమయ్యాయని రేటింగ్ ఏజెన్సీ వివరించింది. అదానీ పోర్ట్‌లు, అదానీ ఎలక్ట్రిసిటీకి నిధుల ప్రాప్యతను తగ్గించే ప్రమాదముందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ తెలిపింది. వ్యాపార రంగంలో ప్రస్తుత సవాళ్ల ప్రపంచ ఆర్థిక శక్తిగా ఉండాలనే భారతదేశ ఆశయాలను దెబ్బ తీస్తాయా అని గ్లోబల్ మీడియా ఊహిస్తోంది. మేము భూకంపాలు, కరువులు, మాంద్యం, యుద్ధాలు, తీవ్రవాద దాడులను ఎదుర్కొనేంత కాలం జీవించాను. నేనుచెప్పేది ఒక్కటే, భారత్‌కు వ్యతిరేకంగా ఎప్పుడూ, 'ఎప్పుడూ పందెం కావద్దు' అని ట్వీట్‌లో తెలిపారు.

# వన్నె తగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 4:** బంగారం, వెండి ధరలు కొద్ది రోజులుగా భారీగా పెరుగుతున్న విషయం విదితమే. శనివారం ఆల్‌టైమ్ హై నుంచి బంగారం ధరలు మళ్లీ పడిపోయాయి. దీంతో ఇక ధరలు తగ్గుతాయేమో అని పసిడి ప్రియులు సంబరపడుతు న్నారు.ఎంసిఎక్స్ మార్కెట్లో బులియన్ ఫ్యూచర్స్ 1.97 శాతం పడిపోయి ప్రస్తుతం 10 గ్రాములకు రూ.57,695 వద్దకు చేరింది. సిల్వర ఫ్యూచర్స్ కూడా మళ్లీ పడిపోయాయి. ప్రస్తుతం కేజీకి రూ.70,204కు చేరింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.500 తగ్గి రూ.53,100 మార్కుకు చేరింది. ఇక 24 క్యారెట్ల బంగారం ధర రూ.540 తగ్గి రూ.57,930 మార్కుకు చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల బంగారంపై రూ.500 తగ్గి రూ.53,250కి చేరింది. అలాగే 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం తులం రేటు రూ.530 తగ్గి రూ.58,080కి చేరింది. మరోవైపు చెన్నైలో బంగారం ధర 22 క్యారెట్లు రూ.900 తగ్గి రూ.54,150కి చేరింది. 24 క్యారెట్ల ధర రూ.980 తగ్గి రూ.59,070కు చేరింది. ఇక వెండి విషయానికి వస్తే హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1800 తగ్గి ప్రస్తుతం 76 వేలకు దిగొచ్చింది. ఇక ఢిల్లీలో కిలో వెండి 900 రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.73,800గా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర 1800 రూపాయలు తగ్గి ప్రస్తుతం రూ.76వేలగా ఉంది. అంతర్జా తీయంగా గోల్డ్, సిల్వర్ రేట్లు స్వల్పంగా పడిపోయాయి. స్పాట్ గోల్డ్ రేటు ఔన్స్‌కు 1865 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇక స్పాట్ సిల్వర్ 22.36 డాలర్ల మార్కు వద్ద ఉంది. ఇక ఇదే సమయంలో డాలర్ పుంజు కుంటున్న నేపథ్యంలో రూపాయి విలువ మరోసారి పతనం అవుతోంది. ప్రస్తుతం డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 82.488 రూపాయలకి పడిపోయింది.



# ఎలాన్ మస్క్‌కు భారీ ఊరట..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 4:** దాదాపు నాలుగేళ్ల క్రితం టెస్లా విషయంలో ఆ కంపెనీ సిఇఒ ఎలాన్ మస్క్ చేసిన ఆ ఒక్క ట్వీట్ ఆ కంపెనీ పెట్టుబడిదారులను బెంబేలెత్తించింది. నిర్లక్ష్యంగా ఆయన చేసిన ఆ ట్వీట్ కంపెనీ షేర్లను ఘోరంగా పతనం చేసింది. సొంత కంపెనీ, సొంత ఇన్వెస్టర్లు, సొంత సిఇఒపైనే కోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. అదీ బిలియన్ డాలర్ల పరిహారం కోరుతూ, కానీ ఎలాన్ మస్క్ దూకుడుకు కళ్లెం వేసేందుకు కోర్టు కూడా ఆసక్తి చూపలేదు. ఆయన భారీఊరటే ఇచ్చింది. శుక్రవారం శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టు ఎలాన్ మస్క్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. తన ట్వీట్ ద్వారా ఎలాన్ మస్క్ ఎలాంటి మోసానికి పాల్పడలేదని స్పష్టం చేసింది. తద్వారా వాటాదారులకు ఎలాంటి పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. 2018లో టెస్లా ప్రైవేట్ ఫండింగ్‌కు వెళ్తోందంటూ ఓ ట్వీట్ చేశాడు ఎలాన్ మస్క్. అయితే కంపెనీకి వ్యతిరేకంగా పందెం వేసిన పెట్టుబడిదారులను అణచివేసే ప్రయత్నమే అయినా, సదరు వ్యాపారవేత్త నిర్లక్ష్యంగా వ్యవహరించారని, తద్వారా టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయని టెస్లా ఇన్వెస్టర్లు మస్క్‌పై శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో దావా వేశారు. కానీ, మస్క్ చేసిన ఫండింగ్ సెక్యూర్డ్ ట్వీట్ సాంకేతికంగా సరికాదని మాత్రమే కోర్టు చెప్పింది తప్ప, ఎలాన్ మస్క్ ఎలాంటి నేరానికి పాల్పడలేదని, తద్వారా ఇన్వెస్టర్లఉక పరిహారం చెల్లించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఇదిలా ఉండగా, ఎలాన్ మస్క్ తన ట్వీట్లతో నెటిజన్స్‌లో హీరోగా పేరు సంపాదించు కుంటున్నప్పటికీ, టెస్లాను మాత్రం నిండా ముంచుతూ పోతున్నాడు.టెస్లాలో తన పేరిట ఉన్న అధిక వాటాలను ఇది వరకే మస్క్ అమ్మేసుకున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే తాజా తీర్పుతో ఎలాన్ మస్క్ ఇంకా చెలరేగిపోయే ఆస్కారముందని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికేపలుదావాల్లోనూ మస్క్‌కి అనుకూలంగానే తీర్పులు వెలువడుతున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.